ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

15-12-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 315, పేజీలు : 10+4 వెల : 6.50



ద.మ రైల్వేకు ఆరు ఇంధన పరిరక్షణ అవార్డులు 6లో

అడవులు పర్యాటక క్షేత్రాలుగా అభివృద్ధి


# రాష్ట్రంలో 3 ఐటి సిటీలు

## • యువతకు మరింతగా ఉద్యోగావకాశాల కోసం కొత్త ఐటి పాలసీ • వ్యవసాయ రంగంలో మార్కెటింగ్‌కు ఐటి టెక్నాలజీ వినియోగం • గ్రామాల్లో ప్రతి ఇంటికి ఇంటర్నెట్: సిఎం జగన్



**విజయవాడ.డిసెంబరు14ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నూతన ఐటిపాలసీ అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో దృష్టిపెట్టింది. ఐటి రంగంలో విశేషంగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటుగా యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వృద్ధి చేసేందుకు కార్యచరణ చేపట్టింది. ఐటి రంగంలో అంతర్జాతీయంగా గుర్తింపుకు ప్రభుత్వం చర్యలను చేపట్టింది. ఈరంగంపట్ల ఆసక్తిని చూపే విద్యార్థుల కోసం పలు సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వచ్చారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం రాష్ట్రంలో సిఎం జగన్మోహనరెడ్డి చొరవతో మూడు ఐటి సిటీలను ఏర్పాటు చేస్తుంది. ఇందులో భాగంగా విశాఖ, తిరుపతిలతో పాటుగా ఏపీ పరిధిలో బెంగళూరుకు సమీపంలో ఐటి సిటీలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తోంది. అవసరమైన భూసేకరణ, ఆయా ప్రముఖసంస్థలతో ఒప్పందాలు చేస్తున్నారు. ఈ విషయంలో సిఎం జగన్ తరచు సంబంధిత అధికారులతో ఇంట్రాక్ట్ అవుతున్నారు. వారికి ఐటి రంగ విస్తరణపై పలుమార్గదర్శకాలు జారీ చేసారు. ఇందుకు సంబంధించి సమాచారశాఖ, రాష్ట్ర సాంకేతికాభివృద్ధిశాఖల అధికారయంత్రాంగం నుంచి అందిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో నిర్దిష్ట కాలవ్యవధిలో ఐటి కాన్సెప్ట్ సిటీలు అందుబాటులోకి తీసుకుని రావాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలను జారీ చేసారు.

రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటర్నెట్ విస్తృతిచెందాలన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి గ్రామంలో ఇంటర్నెట్ సదుపాయం అందుబాటులోకి రావాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ లైబ్రరీ, కొత్తగా వస్తున్న ఐటీ, ఇతర టెక్నాలజీ అంశాల్లో నైపుణ్యాన్ని మెరుగుపర్చుకునే విధంగా దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ యువత ఐటిరంగంలో నిపుణతను సాధించే దిశలో ఏర్పాట్లు జరగాలన్నారు. ఐటీ పాలసీపైన స్పష్టమైన కార్యచరణలో కూడిన ప్రణాళికను అమలు చేయాలన్నారు. గ్రామంలోని సచివాలయాలు, ఆర్బీకెలు అన్ని కుడా ఇంటర్నెట్‌తో అనుసంధానం కావాలన్నారు. దీంతో పాటు అవసరమైన గృహాలకు ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ఇంటర్నెట్ వ్యవస్థను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకుని వస్తామని చెప్పాము కాబటి పెట్టామనే దిశలో ఉండకూడదన్నారు. అత్యంత ఉపయుక్తంగా గ్రామాల్లో ఇంటర్నెట్ నెట్‌వర్కు ఉండాలన్నారు. హెచ్‌టి లైన్ నుంచి సబ్‌స్టేషన్ ≫2



## కన్నాతో నాదెండ్ల భేటీ

### వైఎస్సార్సీ ప్రభుత్వంపై పోరాటానికి చర్చలు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ రాజకీయ భవిత్యంపై మరో కొత్త ఆలోచన తలెత్తింది. ఆయన జనసేన పార్టీ వైపుకు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం విస్తృతం జరుగుతుంది. ఈ నేపథ్యంలో జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జీ నాదెండ్ల మనోహర్ బుధవారం సాయంత్రం గుంటూరులో ఆయన ఇంటి వెళ్లి స్వయంగా కలిసారు. ఇది రాజకీయంశాలకు సంబంధించిన కలయిక కాదని, ఆయన తమ మిత్ర పక్షమైన భారతీయ జనతాపార్టీ నేత కావడమే కాకుండా వ్యక్తిగత తనకు మంచిమిత్రుడైనందున ఆయన కలిసినట్లు నాదెండ్ల మనోహర్‌ను కలిసిన అనంతరం మీడియాతో వ్యాఖ్యానించారు. కన్నా లక్ష్మీనారాయణ గతంలో బిజెపి అధ్యక్షుడుగా పనిచేసారు. పార్టీ అధిష్టానం ఆయనను అప్పట్లో అర్ధాంతరంగా ఆ పదవిలో నుంచి తొలగించి సోము వీర్రాజుకు బాధ్యత అప్పగించింది. కన్నా పార్టీ ప్రయోజనాలకన్నా టిడిపి మార్గదర్శనంలో నడుస్తూ ఆ పార్టీ నుంచి వచ్చిన ఎంపీలతో సన్నిహితంగా ఉంటున్నారనే విమర్శలను ఆయన ఇంటబయట ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన పదవిని కోల్పోయి, ఆయనకన్నా ముందుగా బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవిని పొందుతున్నారనుకున్న సోము వీర్రాజు తప్పని సరి పరిస్థితుల్లో ≫2

# రూ. 6వేల కోట్లతో టిడ్కో ఇళ్లు

## మున్సిపల్ శాఖ స్పెషల్ సిఎస్ శ్రీలక్ష్మి



డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న శ్రీలక్ష్మి

**మంగళగిరి, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** గతంలోలేని విధంగా 6వేల కోట్లతో టిడ్కో గృహాల అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ శ్రీలక్ష్మి పేర్కొన్నారు. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మంగళగిరి శ్రీలక్ష్మీనరసింహాస్వామి కాలనీలో రూ. కోటి 38లక్షలతో నూతనంగా నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌ను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శ్రీలక్ష్మి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో గృహాల నిర్మాణాలు మౌలిక సదుపాయాల ఏర్పాటు వంటి అంశాలు మీడియాకు వివరించారు. రాష్ట్రంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేవలం ఇళ్ళు ఇళ్ళు మాత్రమే నిర్మించారని కేంద్రం చేసిన వ్యాఖ్యలను పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మి తోసిపుచ్చారు. గత మూడేళ్ళలో లక్షన్నర ఇళ్ళు నిర్మించామని శ్రీలక్ష్మి చెప్పారు. టిడ్కో ఇళ్లల్లో మౌలిక వసతులు పూర్తిచేసిన తర్వాతే లబ్ధిదారులకు వాటిని అందజేస్తామన్నారు. రాష్ట్రంలో అక్కడక్కడ టిడ్కో ఇళ్ళల్లో సమస్యలున్నా...వాటిని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 566 ఆరోగ్య కేంద్రాలకు గాను ఇంకా 22మాత్రమే నిర్మించాల్సి ఉందని శ్రీలక్ష్మి తెలిపారు. రాష్ట్రంలో 95శాతం అర్బన్ హెల్త్ సెంటర్స్ నిర్మాణం పూర్తయిందని ఈ అర్బన్ హెల్త్ సెంటర్స్, టిడ్కో ఇళ్ళ నిర్మాణం కోసం జిల్లా కలెక్టర్స్, మున్సిపల్ అధికారులతో పాటు పాలకులు ఎంతో కృషిచేస్తున్నారని ఆమె అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 566 అర్బన్ హెల్త్ సెంటర్స్ రికార్డు స్థాయిలో పూర్తిచేయడం జరిగిందని ఇవి కాకుండా 189హెల్త్ సెంటర్స్ మరమ్మత్తులు కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ హెల్త్ సెంటర్స్‌లో చిన్నచిన్న వ్యాధులతో పాటు ప్రధానమైన వ్యాధులకు వైద్యులు అందుబాటులో ఉండడంతోపాటు ల్యాబ్స్, ఫార్మసీ, ఆపరేషన్ విధానం, లేబర్ రూమ్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయని శ్రీ లక్ష్మి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2లక్షల 62వేల టిడ్కో గృహాలు నిర్మాణం చేయడం జరిగిందని, లబ్ధిదారుల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, బ్యాంక్‌ల నుండి రుణాలు ఇప్పించి చాలా వరకు లక్షా 50వేల గృహాలు లబ్ధిదారులకు స్వాధీనం చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఇక గతంతో పోల్చుకుంటే గడిచిన ఏడాదిన్నర కాలంలో ముఖ్యమంత్రి 6వేల కోట్లతో టిడ్కో గృహాలను ఓ ప్రత్యేక విధానంలో మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె అన్నారు. ఈ గృహాలలో మౌలిక వసతులులేవని భావించే లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం ≫2

# ఓటమి భయంతో జగన్

## 'ముందస్తు'పై సిఎం ఆలోచనలు

### ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితిలో ప్రభుత్వం : చంద్రబాబు



**మంగళగిరి, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైఎస్సార్సీ చిత్తుగాఓడిపోవడం వందకు వెయ్యి శాతం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ మొదలు పెట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని అభిప్రాయపడ్డారు. ఆ వర్గం ఈ వర్గం అని కాకుండా అన్ని వర్గాల ప్రజలు ఇదేం ఖర్మ అంటూ ≫2



బుధవారం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్‌లో జోడో యాత్ర సందర్భంగా రాహుల్‌తో కలిసి నడుస్తున్న ఆర్‌బిఐ మాజీ గవర్నర్ రఘురాం రాజన్

## 66 మంది తహసీల్దార్లకు డి. కలెక్టర్లుగా పదోన్నతి

**విజయవాడ, డిసెంబరు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 66 మంది తహసీల్దార్, సెక్షన్ అధికారులు, సూపరింటెండెంట్ క్యాడర్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం డిప్యూటీ కలక్టర్లుగా పదోన్నతులు ఇచ్చింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ జీవోఎంఎస్ నంబరు 747 జారీ చేసారు. వివిధ శాఖల్లో డిప్యూటీ కలెక్టరు క్యాడర్ అధికారుల అవసరం పెరగడం, కొత్తగా 24 రెవెన్యూ డివిజన్ కేంద్రాల ఏర్పాటు, జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ఇటీవల ప్రభుత్వం రెవెన్యూ శాఖలో 66 కొత్త డిప్యూటీ కలెక్టర్ పోస్టులను మంజూరుచేసింది. ప్రస్తుతం జిల్లాల్లో పనిచేస్తున్న తహసీల్దార్లు, రాష్ట్ర సచివాలయం, రాష్ట్ర హెచ్‌వోడి కార్యాలయాల్లో పనిచేస్తున్న సెక్షన్ అధికారులు. సూపరింటెండ్‌లకు పదోన్నతులు ఇచ్చి ఈ పోస్టుల్ని భర్తీ చేసింది. పదోన్నతుల కోసం ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున అధికారుల పేర్లను ఎంపిక చేసి 198 మందితో 2022-23 ఆర్థిక సంవత్సరం అడ్‌హాక్ ప్యానల్ తయారు చేసింది. ఈ నెల 8న తేదిన జరిగిన డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) సమావేశంలో జాబితా నుంచి 66 మందిని డిప్యూటీ కలెక్టర్లుగా ఎంపిక చేసారు. ఆ జాబితాను ప్రభుత్వం ఆమోదించింది. పదోన్న తులు తాత్కాలికమని జీవీలో పేర్కొన్నారు. పదోన్నతులు ≫2

## పిఎసి సభ్యుడిగా విజయసాయి



**విశాఖపట్నం, డిసెంబరు 14, ప్రభాతవార్త :** పబ్లిక్ అకౌంట్ కమిటీ(పిఎసి) సభ్యుడుగా వైఎస్సార్సీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, ప్రహ్లాద్ జోషిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నా బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నెరవేర్చడంతో పాటు నా వంతు సహకారం అందిస్తానని ట్వీట్టర్ వేదికగా ఆయన తెలియజేశారు.

## ఇప్పటం గ్రామస్థులకు హైకోర్టులో చుక్కెదురు

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:** గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామస్తులకు ఆక్రమణల తొలిగింపు వ్యవహారంలో మరో సారి హైకోర్టులో చుక్కెదురైంది. గతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధించి అధికారులు షోకాజ్ నోటీసును ఇచ్చినప్పటికి, విషయాన్ని గోప్యంగా ఉంచి మధ్యంతర ఉత్తర్వులు పొందడంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో 14 మంది ఇప్పటం గ్రామస్తులకు రూ. లక్ష చొప్పున జరిమానా విధిస్తూ సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆ గ్రామస్తులు హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసారు. తాజాగా విచారించిన హైకోర్టు ధర్మాసనం గ్రామస్తుల పిటిషన్ డిస్మిస్ చేసింది. సింగిల్ బెంచి తీర్మానాన్ని అమలు చేయాలని ఆదేశించింది.

ఇప్పటంలో రహదారి విస్తరణ పేరుతో అధికారులు తమ ఇళ్ల, ప్రహరీ గోడలను కూల్చివేస్తున్నారని, ఈ ప్రయత్నాలను నిలుపుదల చేయించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన బెల్లంకొండ వెంకట నారాయణతో పాటు 13మంది గత నెల 4న హైకోర్టులో అత్యవసర ఫిర్యాదును దాఖలు చేసారు. దాంతో హైకోర్టు తొందరపాటు చర్యలు వద్దని అధికారులను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులను ఇచ్చింది. ఇటీవల ఈ వ్యాజ్యం విచారణకు వచ్చింది. ఈ సందర్భంలో ఫిర్యాదు దారులందరికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు ప్రభుత్వ ≫2






బుధవారం న్యూఢిల్లీలో జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులు బహూకరిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఓటమి భయంతో జగన్

>> బయటకు వచ్చి తమ సమస్యలపై చర్చిస్తున్నారని అన్నారు. రివర్స్ పాలనపై నేడు యావత్తు రాష్ట్రమే ఇదేం ఖర్మ అని ఆవేదన చెందుతోందని,..అందుకే పార్టీ తలపెట్టిన కార్యక్రమానికి ప్రజల నుంచి ఈ స్థాయి స్పందన వస్తుందని పేర్కొన్నారు.రోజురోజుకు ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెరుగుతున్న విషయం జగన్‌రెడ్డికి అర్థం అయిందని అందుకే ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు కూడా ఆలోచన చేస్తున్నారని అన్నారు.మేలో ఎన్నికలకు వెళ్లాలా, అక్టోబర్‌లో వెళ్లాలా...లేక 2024వరకు ఆగాల అనే అంశంలో జగన్ ఆలోచనలో పడ్డారని చెప్పారు.రాష్ట్రం ఆర్థికంగా దివాలా తీయడంతో అర్హులకు పెన్షన్లు,ఇతర పథకాలు నిలిపేస్తూ కోతలు పెడుతున్నారన్నారు.నష్టపోయిన వారందరికీ టిడిపి అధికారంలోనికి రాగానే న్యాయం చేస్తామని హామి ఇచ్చారు.జగన్ విధానాలతో అటు రాష్ట్రం,ఇటు ప్రజలు వ్యక్తిగతంగా అప్పుల పాలయ్యారని అన్నారు.13వ తేది వచ్చినా నేటికి ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి గతంలో ఎన్నడూ తలెత్తలేదని గుర్తుచేశారు.నాటి టిడిపి ప్రభుత్వం 12లక్షల ఇళ్లు నిర్మిస్తే...వైఎస్సార్సీ ప్రభుత్వం మూడున్నరేళ్లలో పేదలకు కేవలం 5 లక్షలఇళ్లు మాత్రమే కట్టిన విషయాన్ని ఇదేం ఖర్మ కార్యక్రమంలో ప్రజలతో చర్చించాలని సూచించారు. దక్షిణ భారతదేశంలో తలసరి ఆదాయంలో అన్ని రాష్ట్రాలకంటే ఏపి వెనుకబడిపోవడానికి కారణం జగన్‌రెడ్డి విధానాలే అని చంద్రబాబు అన్నారు.జగన్‌రెడ్డి వైఫల్యాలు,దోపిడిల కారణంగా వర్గం ఎలా నష్టపోయిందనే విషయాన్ని ఇదేంఖర్మ కార్యక్రమంలో చర్చచేయాలని చంద్రబాబు నాయుడు నేతలకు సూచించారు.

# నాందెండ్ల భేటీ

>> అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు.ఈ పరిణామాల నడుమ కన్నా పార్టీ కార్యకలపాల్లో నామ మాత్రంగా పాల్గొంటున్నారు. సోముతో అంటి ముట్టని వైఖరిలో ఉన్నారు.ఈ నేపథ్యంలో ఆయన బిజెపి అధ్యక్షునిపై అసంతృప్తికి సంబంధించి రోడ్డెక్కారు.అయితే ఆయన అంతరంగిక జనసేనతో మంతనలు జరుపుతున్నారనే ప్రచారం జరిగింది.ఈ పరిణామాల నడుమ నాదెండ్ల మనోహర్ ఆయనను కలుసుకున్నారు.బిజెపి తమ మిత్రపక్షమైనందున ఇక ఉద్యమాల్లో తమకు అండగా ఉండాలని కన్నాను మర్యాదపూర్వకంగా కలుసుకుని చెప్పానని నాదెండ్ల మీడియాకు తెలిపారు.కన్నా కుడా తాను బిజెపిలోనే ఉన్నానని నాదెండ్ల తనకు మిత్రుడని అందుకు కలిసారానన్నారు.బిజెపితో సఖ్యంగానే ఉంటునే సీనియర్‌నేతలు తమ పార్టీలోకి చేర్చుకునే సంప్రదయానికి తెర తీయాలని ఇటీవల జనసేన భావిస్తోంది.అందులో భాగంగానే కన్నా జనసేనపై ఆసక్తి చూపిస్తున్నట్లు కొందరు ఆయన అనుచరుల సమాచారాన్ని అనుసరించి మనోహర్ నాదెండ్లను కలిసినట్లు చెబుతున్నారు.జనసేన తాజా ఆలోచన విధానానికి సంబంధించి రాజకీయాల్లో తాజా సంఘటన సంచలనం సృష్టించింది.

# 3 ఐటి సిటీలు

>> వరకు సబ్‌స్టేషన్ నుంచి పంచాయతీల వరకు అండర్ గ్రౌండ్ కెబుల్ తీసుకుని వెళ్ళే విధంగా ఆలోచన చేసి.ముందుకు సాగాలన్నారు.గ్రామ పంచాయతీవరకు ఆన్‌లిమిటెడ్ నెట్‌వర్క్‌ను తీసుకుని వెళ్లాలన్నారు.వినియోగదారుడు ఏ సామర్ధ్యం కనెక్షన్ ఇవ్వాలని అడిగినా అందివ్వాలన్నారు. పంచాయతీ నుంచి గ్రామంలోని ప్రతి ఇంటికి ఇంటర్నెట్ కనెక్షన్ ఇవ్వడానికి ఒక సరైన వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు,దీనిపై నిర్దిష్టమైన కార్యచరణను సిద్ధం చేయాలన్నారు.గ్రామాల్లో నెట్‌వర్క్ పాయింట్ వద్ద ఇంటర్నెట్ లైబ్రరీ ఏర్పాటు చేసే ఆలోచనను చేయాలన్నారు.దీని వల్ల సొంత గ్రామాల్లోనే ఉంటూ వర్క్ ఫ్రం హోమ్ చేయాటానికి అవకాశం ఉంటుందన్నారు.మానవ జీవన విధానాల్లో ఇప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అత్యంత అవశ్యకంశమైనందున ఆ దిశలోనే గ్రామాల్లోను సంబంధింత వ్యవస్థ ఉండాలన్నారు.గ్రామీణ ప్రాంతాలు ఆధునీక సాంకేతికంశాలకు అనుగుణంగా అభివృద్ధి చెందడం వలన వ్యవసాయరంగానికి అత్యంత ప్రయోజనం లభిస్తోందన్నారు.మనం ఇంటర్నెట్ వ్యవస్థను రైతు భరోసా కేంద్రాలతో అనుసంధానం చేస్తున్నామన్నారు. గ్రామాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అందుబాటులోకి రావడం ద్వారా రైతులకు వ్యవసాయ ఉత్పత్తులపై మార్కెటింగ్ పై అవగాహన పెరుగుతుందన్నారు. రైతు ఏ పంట సాగు ఉత్పత్తి మార్కెటింగ్ అవసరాల రీత్యా అవసరమో గుర్తించి,సాగు ప్రాధాన్యతను ఇస్తారన్నారు.అంతేకాకుండా వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెట్లో ఎంత ధర లభిస్తోందో అవగాహన కలుగుతుందన్నారు.కీలకంగా గ్రామాల్లో ఇంటర్నెట్ సదుపాయాలు పెరగడం వలన ఆక్వా ఉత్పత్తులకు ఎగుమతులకు విశాఖపట్టణంలో ఇంటిగ్రెటెడ్ టెక్నాలజీ పార్క్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇందులో హైఎండ్ స్కిల్స్ యూనివర్శిటీ ఇన్‌క్యుబేషన్ సెంటర్, ల్యాబ్స్, సీవోఈఎస్,ఐటీ,ఈసీ డిపార్ట్‌మెంట్ ఆఫీసు,స్టేట్ డేటా సెంటర్,ఐటీ టవర్స్ ఇవన్ని కుడా ఇంటిగ్రెటెడ్ టెక్నాలాజీ పార్కులోనే ఉంటాయన్నారు.

విశాఖలో ఏర్పాటు చేసే ఎమర్జింగ్ టెక్నాలజీస్ యూనివర్శిటీలో రోబోటిక్,ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్. క్లౌడ్ కంప్యూటింగ్,బ్లాక్ చైన్ టెక్నాలాజీస్,డేటా అనలిటిక్స్ సైన్సెస్.విద్య, ఆరోగ్యం, వ్యవసాయం,నీటి వనరులు తదితర రంగాల్లో ఐటీ అప్లికేషన్లపై బోధన, పరిశోధన ఈ విశ్వవిద్యాలయం లక్ష్యమన్నారు.దేశంలోని ప్రఖ్యాత ఐఐటీ సహా వివిధ సాంకేతిక సంస్థలోని నిపుణులు దీనిపై త్వరలోనే నివేదిక సమర్పించనున్నాయని అధికారులు ఈ సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు.సీఎం జగన్ మాట్లాడుతూ ఐటీ కాన్సెప్ట్ సిటీల్లో మౌలిక సదుపాయాలు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలన్నారు.నిర్మాణంలో ఆర్కిటెక్చర్ యూనిక్‌గా ఉండాలన్నారు, ప్రతి కాన్సెప్ట్ సిటీకి సంబందించి ప్రత్యేకమైన మాస్టర్ ప్లాన్ ఉండాలన్నారు.పాలసీలో ప్రతి అంశం పారదర్శకంగా ఉండాలన్నారు.ఐటీ పాలసీ ప్రగతికి దోహదపడాలన్నారు,రాష్ట్రాభివృద్ధికి సహాయపడాలన్నారు.అన్ని అంశాలపై ఆలోచనలు చేసిమంచి పాలసీని మనం తీసుకుని రావాలన్నారు. కోవిడ్‌లాంటి మహ్మమారి బాగా విస్తృతిలోకి వచ్చిందనుకున్న తరుణంలో వర్క్ ఫ్రం హోమ్ పెరిగిందన్నారు. దీనిని కుడా పరిగణలోకి తీసుకుని ఏ రకంగా ఐటీ రంగానికి ప్రభుత్వం వైపు నుంచి సహకారం అందించాలో పరిశీలన చేసి,సదరు అంశాలను ఏ విధంగా పాలసీలో ప్రవేశ పెట్టాలో నిర్ణయిస్తామన్నారు. వీలైనన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకుని వచ్చే దిశలో ప్రణాళికయుతమైన కృషి అవసరమన్నారుఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శకాలు జారీ చేస్తూ ఐటీ కాన్సెప్‌సిటీలు ఏర్పాటు చేస్తున్న చోట్ల స్ధలసేకరణ జరగాలనా న్నరు. విశాఖలో ఎమర్జింగ్ టెక్నాలజీ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామన్నారు.వీటి నిర్మాణం యూనిక్‌గా ఉండాలన్నారు.

రాష్ట్రంలోని యువతీయువకులందరికి మంచి ఉద్యోగాలను కల్పించే దిశలోనే నూతన ఐటీ -ఎలక్ట్రానిక్ పాలసీని అమలు చేసు_న్నామన్నారు.విశాఖ పట్టణాన్ని దేశంలోనే అతి పెద్ద ఐటీ కేంద్రాల్లో ఒకటిగా తీర్చిదిశలో చర్యలు చేపట్టామన్నారు.వైజాగ్ నగరంలోనే హైఎండ్ ఐటీ స్కిల్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తామనా న్నరు.డిజిటల్ లైబ్రరీలను గ్రామీణ ప్రాంతాలకు అందుబాటులోకి తీసుకుని వస్తూ,వర్క్‌ఫ్రం హోమ్ అంశాన్ని బలోపేతం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఐటీ,ఎల క్ట్రానిక్స్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల పైన,ఐటీ- ఎలక్ట్రానిక్ పాలసీపై సీఎం జగన్మోహనరెడ్డి అధికారులను ఆదేశించారు.రాష్ట్రంలో ఐటి రంగం లోను,ఎలక్ట్రానిక్స్ రంగంలోను అంతర్జాతీయ స్ధాయిలో అభివృద్ధి చెందాలన్నారు.పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచే పిల్లలకు హైఎండ్ స్కిల్స్ నేర్పించాల్సి వుందన్నారు.హైఎండ్ స్కిల్స్ నేర్పించే కంపెనీలకు,సంస్ధలకు పాలసీలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దీని వల్ల పిల్లల్లో అంతర్జాతీయ స్థాయిలో పని అనుభవం, నైపుణ్యాలు పెరుగు తాయన్నారు.

మనం అమలు చేస్తున్న ఐటీ -ఎలక్ట్రానిక్ పాలసీలో భాగంగా ఏపీలో ఏర్పాటు అయ్యే కంపెనీలకు ప్రతి ఏడాది కుడా ఇన్సెంటివ్ చెల్లిస్తామన్నారు. మొదటి ఏడాది పూర్తవ్వగానే ఆ కంపెనీకి ఇన్సెంటీవులు చెల్లింపులు ప్రారంభమగుతాయన్నారు,మరో మూడేళ్లల్లో రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు ఇంటర్నెట్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.



బుధవారం ఢిల్లీలో బిఆర్ఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తెలంగాణ సిఎం కెసిఆర్

# పదోన్నతి

>> పొందిన అధికారులంతా వెంటనే వెలగపూడి సచివాలయంలోని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్‌లో రిపోర్టు చేయాలని జీవోలో స్పష్టం చేసారు.ఒకోసారి ఇంతమంది తహసీల్దార్ క్యాడర్ అధికారులకు పదోన్నతులురావడం రెవెన్యూ శాఖలో చర్చనీయాంశంగా మారింది.గత ఏడాది డిప్యూటీ తహశీల్దార్ల నుంచి తహశీల్దార్లుగా ప్రభుత్వం పెద్ద ఎత్తున పదోన్నతులు ఇచ్చింది.వీటి కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న వారికి సీఎం జగన్ ప్రభుత్వం కలనెరవేర్చినట్లుగా ప్రమోషన్లు అందజేసింది.

# చుక్కెదురు

>> న్యాయవాది కోర్టుకు వివరించారు.వారు ఈ విషయాన్ని అఫిడవిట్‌లో పేర్కొనలేదని న్యాయమూర్తి దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఈ క్రమంలో న్యాయమూర్తి ఈ విషయం ఎందుకు అఫిడవిట్‌లో వివరించలేదని ఫిర్యాదుల తరపు న్యాయవాదిని ప్రశ్నించారు.అధికారులు ఫిర్యాదుదారులకు షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయం వాస్తవమేనని వారి తరపు న్యాయవాది టీ సాయి సూర్య హైకోర్టులో అంగీకరించారు.ఈ క్రమంలో ఫిర్యాదుదారులు హైకోర్టును తప్పుద్రోవ పట్టించారనే అభియోగంపై వారొక్కరికి రూ.లక్షను న్యాయమూర్తి జరిమానా విధించారు.సింగిల్ జడ్జి ఇచ్చిన ఈ తీర్పుపై ఇప్పటం గ్రామస్తులు డివిజన్ బెంచ్‌కు వెళ్ళారు.వారి రిట్ పిటిషన్ డివిజన్ బెంచి కొట్టివేసింది.

# ఇద్దరు మహిళలు దారుణహత్య

**కర్నులు,( ఓర్వకల్ ) డిసెంబరు 14,ప్రభాతవార్త :** ఓర్వకల్ మండల పరిధిలోని నన్నురు గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు బుదవారం దారుణ హత్యకు గురయ్యారు. బందువులు,పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ గోగన్న కుమారుడు పెద్ద రామగోవిందు, చిన్న రామగోవిందులు వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. పోలంపనులో భాగంగా ఈ అన్నదమ్ముల భార్యలు రేణుక, రామేశ్వరమ్మలు పశువుల గడ్డికోసం ఉదయం పోలానికి వెళ్లారు. అయితే సాయంత్రానికి కూడా ఇంటికి రాక పోవడంతో అన్నదమ్ములు వెతుకుంటూ పోల్లానికివెళ్లారు కందిపోలంలో ఇద్దరి భార్యలు మృతదేహాలు పడి వుండడంచూసి బోరున విలపించారు. ఒక మహిళను గోంతు కోసి చంపగా మరోమహిళను తలపై రాళ్లతో కోట్టిచంపారు. మహిళలను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారా లేదా ఎమైనా కుంటుంబ కలహాలు ఉన్నాయా అనేకోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**15-12-2022 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి జ్యేష్ఠ

సప్తమి రా.08-53; పుబ్బ తె.03-51

వర్జ్యం ఉ.10-34 ల 12-17

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 485721
2nd Prize Rs.7000/- 12700
3rd Prize Rs.3500/-
06358 09751 10258 17390 24950
79103 79993 84850 87514 99633
4th Prize Rs.200/-
0107 0227 0709 2602 6608 7747 7785
8016 8227 8435
5th Prize Rs.100/-
3271 4632 4899 5665 6409 7611 7937
7997 8368 8777
6th Prize Rs.50/-
0178 2446 4106 5688 6999 7841 8815
0242 2617 4196 5786 7015 7940 8844
0399 2626 4220 5904 7064 8032 8858
0467 2749 4259 6031 7132 8128 8895
0528 2775 4594 6062 7145 8148 9025
0609 2851 4712 6109 7259 8155 9221
1016 2895 4842 6148 7270 8219 9383
1176 2962 4846 6199 7282 8352 9493
1329 3549 4886 6200 7307 8413 9553
1340 3779 4949 6276 7474 8541 9671
1645 3867 5071 6423 7478 8624
1684 3894 5224 6549 7613 8636
1690 3916 5228 6625 7650 8690
2066 3942 5231 6788 7759 8693
2400 4045 5446 6996 7804 8703

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 846463
2nd Prize Rs.7000/- 32283
3rd Prize Rs.3500/-
04204 09883 15975 17081 25372
38956 41082 90665 99560 99582
4th Prize Rs.200/-
1137 1705 3235 3378 4196 6058 6468
9093 9565 9881
5th Prize Rs.100/-
0260 1847 2749 3442 3707 5223 5390
5770 5971 8057
6th Prize Rs.50/-
0163 1626 3388 5007 6761 7525 8622
0207 1651 3466 5082 6764 7565 8709
0313 1864 3512 5514 6893 7622 8714
0480 2048 3845 5625 6926 7699 8800
0509 2108 3993 5756 6977 7733 8847
0541 2112 4013 5763 7065 7856 9041
0609 2254 4016 6031 7138 7892 9192
0864 2350 4043 6231 7208 7938 9229
0947 2531 4339 6292 7352 8013 9414
0973 3033 4549 6474 7391 8121 9877
1284 3066 4584 6557 7403 8218
1319 3071 4614 6639 7406 8291
1386 3224 4653 6674 7427 8427
1479 3265 4709 6702 7436 8496
1537 3343 4899 6758 7448 8558

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 527846
2nd Prize Rs.7000/- 03705
3rd Prize Rs.3500/-
03216 23965 25799 29255 41662
45923 54981 55868 77863 99690
4th Prize Rs.200/-
0657 1290 2276 3459 4895 5344 5906
7575 7895 7927
5th Prize Rs.100/-
0854 1668 1918 2669 4512 5100 6689
7235 8506 9589
6th Prize Rs.50/-
0007 1497 3110 4481 5441 7298 8851
0029 1572 3514 4497 5468 7309 8877
0093 1657 3516 4582 5540 7358 9028
0181 1725 3601 4625 5639 7596 9039
0271 1943 3790 4632 5679 7649 9114
0313 2071 3795 4643 5843 7790 9200
0455 2123 3919 4697 6212 7891 9304
0499 2192 3952 4715 6385 7966 9343
0637 2253 3954 4745 6422 8301 9512
0893 2486 3958 4833 6488 8358 9981
0925 2553 4105 4921 6595 8390
1028 2657 4322 5097 6639 8426
1363 2791 4442 5120 6722 8442
1407 3020 4455 5253 7132 8593
1480 3105 4468 5264 7277 8671

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 838529
2nd Prize Rs.7000/- 43069
3rd Prize Rs.3500/-
06135 06584 12312 30283 52851
56617 62719 91319 92503 94873
4th Prize Rs.200/-
1442 3470 4390 4833 6001 6025 7185
7569 8042 9197
5th Prize Rs.100/-
0286 1736 2040 5370 5978 6565 7151
7389 7626 8020
6th Prize Rs.50/-
0171 1423 3127 4859 6474 7545 9074
0181 1434 3157 4990 6773 7571 9082
0219 1485 3194 5143 6870 7605 9372
0333 1809 3293 5268 6896 7646 9417
0355 1876 3594 5389 6908 7836 9506
0387 1943 3598 5465 6984 7840 9520
0447 2069 3618 5538 7105 7956 9596
0493 2158 3713 5539 7210 7962 9645
0581 2173 3748 5562 7223 7987 9701
0696 2279 3774 5696 7399 8075 9801
0860 2297 3896 5931 7402 8526
0881 2347 4133 6065 7421 8551
1040 2585 4155 6236 7468 8737
1226 2945 4803 6330 7512 8738
1363 3030 4820 6469 7533 8885

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 911760
2nd Prize Rs.7000/- 17653
3rd Prize Rs.3500/-
11990 20815 25924 31528 50350
54236 72026 74280 76897 88244
4th Prize Rs.200/-
0207 1255 1271 1536 1607 4382 5716
7342 7646 8931
5th Prize Rs.100/-
1017 1063 1267 2046 3865 4084 6158
7807 8067 8922
6th Prize Rs.50/-
0277 1615 3059 4891 5935 7541 9097
0375 1658 3232 4907 6094 7560 9383
0659 1876 3291 5032 6101 7587 9427
0771 1924 3366 5096 6279 7624 9537
0817 1926 3409 5177 6285 7817 9748
0959 2079 3662 5184 6411 7910 9752
1004 2102 3759 5258 6616 7980 9793
1043 2246 3887 5272 6689 8145 9860
1047 2418 3931 5484 6783 8203 9880
1084 2583 4021 5535 7288 8417 9973
1110 2648 4023 5596 7379 8449
1264 2696 4177 5606 7386 8484
1280 3001 4341 5631 7436 8573
1297 3005 4358 5661 7439 8646
1610 3035 4551 5819 7443 9064

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 369534
2nd Prize Rs.7000/- 22895
3rd Prize Rs.3500/-
08574 09578 11752 15904 33312
41936 63470 89436 92695 96564
4th Prize Rs.200/-
0042 2063 2081 2485 6004 6166 7671
8501 8723 8944
5th Prize Rs.100/-
0089 1105 1236 2329 2427 2571 6934
7006 7015 8200
6th Prize Rs.50/-
0010 0975 2486 3681 5843 7033 8624
0148 1099 2578 4015 5872 7035 8842
0207 1261 2667 4086 5922 7129 8910
0438 1275 2810 4092 5984 7150 8956
0470 1290 2881 4422 6214 7161 9319
0561 1374 2898 4624 6224 7516 9361
0564 1525 3018 4669 6226 7849 9542
0618 1709 3061 4779 6266 7902 9661
0620 1844 3193 4986 6423 8003 9681
0697 1848 3204 5145 6492 8146 9959
0754 2140 3209 5221 6535 8159
0839 2157 3275 5338 6583 8224
0864 2319 3484 5500 6640 8293
0925 2404 3549 5744 6786 8317
0965 2476 3561 5791 6956 8338

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 318206
2nd Prize Rs.7000/- 18314
3rd Prize Rs.3500/-
08298 15307 21932 47420 64714
68973 71258 78382 90254 90700
4th Prize Rs.200/-
0275 0588 0782 3261 3936 5166 5816
7548 7914 8593
5th Prize Rs.100/-
0748 0926 0932 3340 3462 6864 7115
8059 8207 9585
6th Prize Rs.50/-
0095 1433 3427 4599 6450 7295 8931
0261 1463 3446 4723 6473 7361 9001
0311 1502 3491 4767 6474 7530 9160
0370 1661 3516 4828 6505 7729 9267
0390 1737 3593 4836 6551 7829 9354
0467 1979 3685 4891 6630 7921 9422
0548 2026 3791 4952 6670 7934 9435
0618 2079 4004 4959 6842 7977 9517
0709 2660 4025 5108 6881 8044 9596
0752 2784 4107 5158 6995 8240 9973
0753 2825 4189 5199 7016 8438
0866 2846 4311 5331 7059 8673
1130 2882 4508 5705 7167 8689
1222 2996 4552 5988 7268 8776
1388 3288 4566 6009 7292 8839

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 356593
2nd Prize Rs.7000/- 82611
3rd Prize Rs.3500/-
07359 09442 09615 14126 24103
31127 31878 51177 69543 72773
4th Prize Rs.200/-
1367 1977 4172 4576 5062 7024 7640
7860 9344 9844
5th Prize Rs.100/-
1923 2171 3466 3516 4299 5365 6499
6879 8031 8455
6th Prize Rs.50/-
0036 1469 3061 4913 6218 7371 8719
0172 1482 3342 5015 6255 7397 8865
0225 1502 3491 5073 6305 7505 8900
0574 1943 3725 5150 6376 7650 9104
0690 1963 3796 5320 6385 7665 9125
1012 1966 4008 5358 6472 7744 9175
1077 2072 4091 5432 6555 7806 9274
1117 2361 4138 5433 6903 7961 9466
1139 2380 4363 5445 6998 8037 9470
1221 2383 4586 5464 7153 8061 9654
1243 2437 4611 5530 7211 8182
1256 2642 4697 5531 7245 8348
1294 2716 4767 5620 7275 8398
1359 2976 4882 5823 7324 8575
1452 3054 4886 5971 7328 8583

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 657842
2nd Prize Rs.7000/- 45345
3rd Prize Rs.3500/-
01242 05809 09632 12120 17847
27341 30286 36577 60112 96925
4th Prize Rs.200/-
0468 1789 2218 3121 3650 4683 4976
7478 8968 9473
5th Prize Rs.100/-
0443 1290 1393 3668 4446 6674 6696
9534 9775 9912
6th Prize Rs.50/-
0179 1236 2869 4264 6083 7947 9061
0217 1328 2938 4783 6122 8074 9114
0340 1351 2992 4848 6275 8082 9129
0441 1665 3123 4917 6278 8095 9193
0478 1866 3157 4967 6461 8097 9219
0594 1941 3274 5007 6548 8262 9242
0667 1965 3307 5045 6692 8718 9343
0739 2087 3588 5047 6901 8744 9689
0890 2190 3844 5376 7005 8752 9712
0898 2241 3922 5435 7092 8906 9783
0977 2499 4134 5441 7389 8928
0990 2535 4170 5457 7424 8932
1123 2740 4175 5844 7687 8943
1184 2753 4185 5983 7712 9021
1193 2852 4200 6005 7945 9036

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 132153
2nd Prize Rs.7000/- 85517
3rd Prize Rs.3500/-
06296 06847 10767 13974 27548
29886 38096 39236 62263 98395
4th Prize Rs.200/-
0389 1800 1981 5676 6233 6652 6814
6999 9458 9868
5th Prize Rs.100/-
1032 3553 4320 5763 6170 6363 7512
7641 8510 9275
6th Prize Rs.50/-
0023 1492 3373 4638 5905 7249 9008
0051 1504 3385 4825 6009 7434 9075
0109 1535 3389 4860 6293 7508 9268
0468 1563 3503 5028 6299 7622 9338
0476 1676 3652 5119 6359 7736 9407
0518 1730 3668 5145 6386 7788 9493
0519 1757 3863 5230 6456 7937 9645
0729 1991 3932 5362 6495 8024 9765
1006 2334 4005 5367 6557 8189 9801
1027 2425 4279 5450 6600 8250 9955
1130 2795 4322 5464 6637 8359
1174 2885 4340 5508 7019 8474
1231 2904 4446 5605 7127 8571
1325 2973 4472 5657 7164 8744
1462 3305 4575 5878 7172 8754

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 742801
2nd Prize Rs.7000/- 84240
3rd Prize Rs.3500/-
18340 29441 29706 31241 42403
54541 64697 75803 86817 97927
4th Prize Rs.200/-
0255 0916 1048 1478 1785 1815 5630
7687 8622 9077
5th Prize Rs.100/-
0314 1361 3344 4022 4045 6323 6801
7214 9321 9646
6th Prize Rs.50/-
0271 1447 3819 4978 6347 7479 9383
0427 1611 3841 5198 6405 7514 9427
0551 1865 3881 5205 6472 7544 9555
0845 1962 3944 5233 6538 7659 9604
0933 2054 4324 5262 6588 7702 9648
0962 2064 4337 5431 6589 7975 9705
0971 2101 4379 5516 6723 8296 9787
0987 2360 4484 5533 6737 8409 9812
0992 2512 4608 5617 6827 8428 9900
0999 2646 4636 5844 6851 8477 9976
1121 3217 4838 5861 6915 8644
1134 3412 4841 5863 7135 8772
1185 3515 4883 6086 7206 8847
1232 3676 4945 6155 7241 9239
1438 3748 4952 6180 7399 9248

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 952638
2nd Prize Rs.7000/- 85931
3rd Prize Rs.3500/-
17415 28379 39153 39971 41317
52804 63647 74494 85544 96335
4th Prize Rs.200/-
1406 4609 4669 4836 5084 5921 6792
7969 9329 9624
5th Prize Rs.100/-
0127 1765 3207 4356 5588 5761 7400
8041 8432 9972
6th Prize Rs.50/-
0062 2515 4169 5638 6863 8189 9339
0098 2712 4260 5765 6915 8257 9361
0374 2792 4290 5853 6918 8267 9498
0377 3005 4302 5857 7034 8315 9550
0525 3152 4323 6052 7050 8368 9674
1122 3296 4663 6077 7105 8477 9747
1229 3373 4738 6123 7199 8594 9754
1345 3442 4864 6204 7202 8664 9789
1391 3455 5008 6230 7548 8713 9924
1436 3518 5041 6297 7829 8748 9946
1515 3672 5105 6313 7913 8936
2168 3687 5314 6361 7920 9065
2232 3695 5340 6561 7988 9081
2387 3868 5482 6746 8027 9103
2444 4001 5564 6749 8089 9321

# రాహుల్ జోడో యాత్రలో రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో కొనసాగుతున్న భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ నేతలు, శ్రేణులతో పాటు పలు రంగాలకు చెందిన ప్రముఖులూ పాల్గొంటున్నారు. తాజాగా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ కూడా జోడో యాత్రలో పాల్గొని రాహుల్‌తో కలిసి నడిచారు. బుధవారం ఉదయం రాజస్థాన్‌లోని సవాయ్ మాధోపూర్ నుంచి రాహుల్ జోడో యాత్ర ప్రారంభమైంది. ఈ యాత్రలో పాల్గొన్న రాజన్ నడుస్తూనే రాహుల్‌తో పలు అంశాలను చర్చించారు. గతంలో నోట్ల రద్దును వ్యతిరేకించడంలో కాంగ్రెస్‌కు రఘురామ్ రాజన్ మద్దతిచ్చిన విషయం విదితమే. రాజన్ కూడా పలుమార్లు ఈ నోట్ల రద్దుపై బహిరంగంగానే విమర్శలు చేశారు. ఇలాంటి నిర్ణయాల వల్ల దీర్ఘకాల ప్రయోజనాలకు ఆటంకం కలుగుతుందని తాను రాసిన ఓ పుస్తకంలో పేర్కొన్నారు. ఇక భారత ఆర్థిక వృద్ధి, ద్రవ్యలోటుపైనా ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ యేడాది కాంగ్రెస్‌కు చెందిన ఓ సదస్సు లోనూ పాల్గొన్న ఆయన, రాజకీయ నాయకులు మైనారిటీలను లక్ష్యంగా చేసుకొని ఉద్యోగ సంక్షోభాన్ని కప్పిపుచ్చుకోవాలనుకుంటే శ్రీలంక తరహా పరిస్థితులు తలెత్తుతాయని వ్యాఖ్యానించారు. ఇక సెప్టెంబరు 7న కన్యాకుమారిలో మొదలైన భారత్ జోడో యాత్ర ప్రస్తుతం రాజస్థాన్‌లో కొనసాగుతోంది. వచ్చే యేడాది జనవరి చివరి నాటికి కశ్మీర్ చేసుకోనుంది. పలు రాష్ట్రాలను దాటుకుంటూ కొనసాగుతోన్న ఈ యాత్రలో పలువురు సినిమా సెలబ్రిటీలు, ప్రభుత్వ మాజీఅధికారులు, సామాజికహక్కుల కార్యకర్తలు పాల్గొంటున్నారు.

# టిడ్కో ఇళ్లు

>> లేదని ఈ గృహాలు మున్సిపాలిటి పరిధిలో ఉంటే ఆయా మున్సిపాలిటీ చూసుకుంటుందని చెప్పారు.ప్రతి టిడ్కో గృహాన్ని ప్రత్యేక విధానంలో నిర్మాణాలను ఓ సవాల్‌గా తీసుకొని ఎన్‌జిటి ప్రమాణాలతో ముందుకు వెళుతున్నామని తెలిపారు.

గుడివాడలో 9,500గృహాలు 80శాతం పూర్తి కాబడినవని తెలిపారు.సీఆర్డీఏ పరిధిలో రాష్ట్ర సచివాలయానికి వెళ్లే మార్గంలో కూడా ఈ గృహాల నిర్మాణం జరిగింది.అయితే ఇక్కడ గృహాల విషయానికి వస్తే అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు అయ్యాకనే లబ్దిదారులకు ఇళ్ళు స్వాధీనం చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంత రావు, జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి, మునగాల మల్లేశ్వరరావు, పలువురు వైఎస్సార్సీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు 14:** భారత దేశ రాజకీయ యవనికపై సరికొత్త అధ్యాయానికి తొలి అడుగు పడింది. దేశ రాజకీయాల్లో గుణాత్మక మార్పే లక్ష్యంగా ఢిల్లీ నడిబొడ్డున బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయం ఆవిర్భవించింది. దేశ రాజధానికి చేరిన తెలంగాణ అస్తిత్వ రాజకీయం నుంచి భవిష్యత్తు జాతీయ పాలనకు ముందడుగు పడింది. బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో భారత్ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) జాతీయ కార్యాలయం ప్రారంభమైంది. సర్దార్ పటేల్ మార్గ్‌లోని రోడ్డు నెంబర్ 5లో బిఆర్ఎస్ పార్టీ జాతీయ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రారంభించారు. తొలుత అక్కడ రాజశ్యామల, నవ చండీయాగాలు నిర్వహించారు. ఈ యాగాల్లో కెసిఆర్, ఆయన సతీమణి శోభరాణి, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు ఆ పార్టీకి చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు,ఇతర నేతలు పాల్గొన్నారు. మధ్యాహ్నా 12 గంటలకు అక్కడికి చేరుకున్న సిఎం కెసిఆర్ దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. యాగంలో కర్ణాటక మాజీ సిఎం కుమారస్వామి, యుపీ మాజీ సిఎం అఖిలేష్ యాదవ్, తమిళనాడు వీసికె పార్టీ అధ్యక్షుడు,ఎంపీ తిరుమావళవన్,జాతీయ కిసాన్ నేత గుర్నామ్ సింగ్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు. యాగ పూర్ణాహుతి అనంతరం సరిగ్గా మధ్యాహ్నాం 12 గంటల 37 నిమిషాలకు పార్టీ గులాబీ జెండాను అధినేత కెసిఆర్ ఆవిష్కరించారు. ఆ తర్వాత అతిథులు, పార్టీ ప్రముఖులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కెసిఆర్ బిఆర్ఎస్ పార్టీ జాతీయ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.అనంతరం కార్యాలయం మొదటి అంతస్తులో తనకు కేటాయించిన ఛాంబర్‌లో సిఎం కెసిఆర్ జాతీయ అధ్యక్షుని హోదాలో కుర్చీలో ఆసీనులయ్యారు. బిఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘంగా భారత్ రాష్ట్ర కిసాన్ సమితి(బిఆర్ఎస్ కిసాన్ సెల్) ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా,హర్యానా కురుక్షేత్రకు చెందిన జాతీయ రైతు సంఘం నేత,గుర్నామ్ సింఘ్ చడూని నియామకం చేశారు. కార్యాలయ కార్యదర్శిగా రవి కొహార్ నియామకం చేశారు. జాతీయ అధ్యక్షుని హోదాలో తొలి నియామక పత్రాలను సిఎం కెసిఆర్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా కెసిఆర్‌కు పలువురు జాతీయ,రాష్ట్ర నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

**భావోద్వేగాలతో దద్దరల్లిన ఢిల్లీ కార్యాయం**

అనంతరం ఎంపీ నామా నాగేశ్వరరావు తన నివాసంలో ఏర్పాటు చేసిన మధ్యాహ్నా భోజనానికి సిఎం కెసిఆర్‌తోపాటు ముఖ్య అతిథులు. ఇతర ప్రముఖులు,రాష్ట్ర మంత్రులు,ఎంపీలు,ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల చైర్మన్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఇతర ప్రజాప్రతినిధులంతా హాజరయ్యారు. ఆహ్వానితులు పార్టీ నేతలు శ్రేణుల భావోద్వేగాలతో ఢిల్లీ పార్టీ కార్యాలయ పరిసరాలు నిండిపోయింది. సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు వెల్లువ కొనసాగింది. జై భారత్, జై బిఆర్ఎస్ నినాదాలతో కార్యాలయ ప్రాంగణం హోరెత్తింది. బిఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభోత్సవం దేశ రాజకీయ చరిత్రలో మహోజ్వల ఘట్టంగా నిలిచింది. బిఆర్ఎస్ పార్టీ నూతన జాతీయ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఢిల్లీలోని సర్దార్‌పటేల్ రోడ్డు జై కెసిఆర్, జై భారత్, జై బిఆర్ఎస్ నినాదాలతో హోరెత్తింది. బిఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలు,కటౌట్లతో గులాబి మయమైంది. పలు రాష్ట్రాల నుంచి వచ్చిన అతిథులు,పలు పార్టీలకు చెందిన నాయకులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఉత్సాహవంతమైన వాతావరణం నెలకొంది.

## వార్తాఫలం

**మేషం:** సామాన్యంగా ఉంటుంది. వృధా ఖర్చులను నియంత్రిస్తారు.

**వృషభం:** పెట్టుబడులను వాయిదా వేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**మిథునం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. ప్రముఖులతో పరిచయం.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది. వాహన యోగం.

**సింహం:** అన్ని వ్యవహారాల్లో ఆచి తూచి వ్యవహరించడం మంచిది. చర్చలు వాయిదా.

**కన్య:** కుటుంబ ఖర్చులు అధికం. శుభ కార్యాలకు హాజరవుతారు. గృహ యోగం.

**తుల:** ఊహించని వార్తలు వింటారు. శత్రువులు మిత్రులవుతారు.

**వృశ్చికం:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. బ్యాంకు రుణాలు మంజూరు.

**ధనుస్సు:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**మకరం:** ఎదురు చూస్తున్న ముఖ్య సమాచారం అందుకుంటారు. వాహన యోగం.

**కుంభం:** ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. దేవాలయాలు సందర్శిస్తారు.

**మీనం:** సొంతింటి కల నెరవేరుతుంది. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.51 కోట్లు

మరణాలు-66.62 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 152

మరణాలు - 0

**తెలంగాణలో**

తాజా కేసులు- 6

మృతులు -0

# రూ.140కే పద్మావతి విశ్రాంతి భవనంలో రుచికర భోజనం!



## త్వరలో కార్యాచరణతో అందుబాటులోకి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవం ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థంవిచ్చేసే ప్రముఖులతోబాటు అనుచరులు, సహాయకులకు మరింత రుచికరమైన భోజనం అందించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం కార్యా చరణ రూపొందిస్తోంది. ఇందుకు సరసమైన ధరతో మధ్యాహ్నం,రాత్రి భోజనం 140 రూపాయలకే నాణ్యతతో, రుచికరమైన ఆహారపదార్థాలు వడ్డించనుంది. గతంలో తిరుమల పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్)లో టిటిడి ఉద్యోగులు, కొండపై విధులు నిర్వహించే పలు విభాగాల ఉద్యోగులు, సిబ్బందితోబాటు అశ్వనీ ఆస్పత్రిలో సేవలందించే వైద్య సిబ్బందికి, నాదనీరాజనం వేదికపై కార్యక్రమాలు చేసే కళాకారులకు ఉచితంగా భోజనం అందించేవారు. ఎవరైనా ప్రముఖులు, వారి అనుచరులు వచ్చినరోజుల్లో ముందుగా ఆర్డర్ చేసిన సమయంలో ఆహారపదార్థాలు తయారుచేసి అందరికీ ఒకేరకమైన భోజనం వడ్డించేవారు. లేకుంటే ప్రముఖులు తిరుమలలోని ప్రైవేటు హోటళ్ల భోజనం స్వీకరిస్తున్నారు.

ఇదీ అనాదిగా జరిగేతంతు. ఇక కొందరు ప్రముఖులతో బాటు ప్రతిరోజూ 60 వేల మంది వరకు సామాన్యభక్తులు ఏడుకొండలస్వామి దర్శనానంతరం పవిత్రంగా భావించే మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో నాణ్యతతో తయారుచేసే ఉచిత అన్నప్రసాదాలను స్వీకరిస్తున్నారు. భక్తులు,యాత్రికులు ఒకరోజు తిరుమలలో బసచేసినా ఒకపూట మాత్రమే ఉచిత అన్నప్రసాదాన్ని స్వీకరించేందుకు ఇష్టపడుతుంటారు. మిగిలిన వేళల్లో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ భోజనంపై ఆసక్తి చూపుతున్నారు. ఇదే విషయం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలను టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో వెల్లడించారు. దీనిపై సమగ్రంగా చర్చించి ఆలోచనచేయడంతో టిటిడి సముచిత నిర్ణయం తీసుకుంది. పద్మావతి విశ్రాంతి భవనం (మెయిన్)లో సాధారణంగా రాజ్యాంగ హోదాలోని ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులు బసచేస్తుంటారు. అదేగాక పద్మావతిఏరియాలో పలు అతిథి గృహాలు ,విశ్రాంతి భవనాలు ఉన్నాయి. వీటిల్లో ఎక్కడా భోజన సౌకర్యంలేదు. సమీపంలోని అనుబంధంగా ఉన్న ప్రైవేటు హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లపై ఆధారపడవలసి వస్తోంది. ఈ నేపథ్యంలో పద్మావతి విశ్రాంతి భవనంలోనే మంచి నాణ్యతతో, రుచికరంగా సరసమైన ధరకు ముందుగా ఆర్డర్‌పై భోజనం తయారుచేసి వడ్డించేందుకు సిద్ధమవుతోంది.

**రూ.140కే రుచికరమైన భోజనం:**
దేవదేవుడు తిరుమలేశుని దర్శనార్థం రోజువారీగా 90వేలమంది వరకు భక్తులు వస్తున్నారు. వీరిలో రోజూ 10వేలమంది నుంచి 15వేలమంది వరకు ప్రముఖులు ఉంటున్నారు. వీరంతా పద్మావతి విచారణ కార్యాలయం పరిధిలోని అతిథిగృహాలు, విశ్రాంతి భవనాల్లో గదులు తీసుకుని ఒకరోజు బసచేస్తుంటారు. ఇలా వచ్చిన వాళ్లకు పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్‌లో)లోనే రుచికరమైన ఆహారం అందించేలా చూస్తున్నారు. దీనిపై టిటిడి కూడా అన్నప్రసాద విభాగంతో చర్చించి ఉదయం వేళ భక్తులు ముందుగా సమాచారం ఇచ్చేవారికి అల్పాహారంగా ఇడ్లీ, వడ, పూరి, పొంగల్‌ను, మధ్యాహ్నం, రాత్రి వేళల్లో భోజనంగా వైట్‌రైస్‌తో బాటు సాంబారు, పప్పు, నెయ్యి, స్వీట్, రెండు రకాల కర్రీస్, నెయ్యి కూడా కొంత వడ్డించేలా మెనూను రూపొందిస్తున్నారనేది సమాచారం. ఈ ధర కూడా భక్తులకు, ప్రముఖులకు అందుబాటులో ఉండేలా 140 రూపాయలుగా నిర్ణయించారు. ఇదీకొంతవరకు మంచి నిర్ణయమేనని పలువురు ప్రముఖులు సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. మరీ త్వరలోనే పద్మావతి విశ్రాంతి భవనం(మెయిన్)లో ఈ భోజనం సదుపాయం అందుబాటులోకి రానున్నట్లు సమాచారం. ఇప్పటికే ఇక్కడ అమలవుతున్న మధ్యాహ్నం వేళ భోజన సదుపాయాన్ని సమీపంలోని ఆంప్రో విశ్రాంతి భవనం వద్దకు మార్పుచేసి, పద్మావతి (మెయిన్)లో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఆ పదిరోజులు మహాలఘునే!

## జనవరి 2న వైకుంఠ ఏకాదశి, 3న ద్వాదశి

### వైకుంఠద్వార దర్శనం ఏర్పాట్లపై టిటిడి ప్రణాళికలు

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవైష్ణవాలయాలలో అత్యంత పవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న వైకుంఠద్వారదర్శనానికి సంబంధించి కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పది రోజులు పాటు తెరచి భక్తులకు దర్శనాలు కల్పించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. గోవిందుడు కొలువై ఉన్న ఆనందనిలయానికి ఆనుకునే ఉన్న వైకుంఠద్వారం మోక్షమార్గం 2023 జనవరి 1వతేదీ అర్థరాత్రి దాటిన తరువాత ఆగమోక్తంగా తెరవనున్నారు. 2023 జనవరి 2వ తేదీ నుంచి 11 వరకు పదిరోజులు వైకుంఠ ద్వారాలు తెరచి రోజుకు 80వేలమంది భక్తులకు దర్శనం చేయించాలని నిర్ణయించారు. ఇందులో సమయనిర్దేశిత సర్వదర్శనం 50వేలు టిక్కెట్లు,300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 25వేలు, వెనుకబడిన ప్రాంతాలభక్తులు, విఐపిలకు కలిపి మరో 5వేల టిక్కెట్లు జారీచేయనున్నారు. అన్ని రకాల ఆర్జితసేవలు ఏకాంతంగా నిర్వహిస్తారు. తిరుమలలో భక్తులకు కల్పించే అన్ని రకాల దర్శనాలను రద్దుచేస్తారు. ఆ పదిరోజులు ఆన్‌లైన్‌లో రోజుకు 2వేలు శ్రీవాణి టిక్కెట్లు విడుదల చేస్తారు. శ్రీవాణి దాతలతో సహా అందరికీ ఆ పదిరోజులు మహాలఘుదర్శనంలోనే స్వామివారిని వీక్షించేలా చూడనున్నారు. ఉదయం 5గంటలనుంచే వైకుంఠద్వార దర్శనం కల్పిస్తారు. 2023 జనవరినెల ఆన్‌లైన్ 300 రూపాయలు కోటాలోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు. తిరుమల స్థానికుల కోసం ప్రత్యేకంగా కేటాయించిన కౌంటర్‌తోబాటు తిరుపతిలోని తొమ్మిదికేంద్రాల్లో రోజుకు 50వేల ఎస్‌ఎస్‌డి టోకెన్లు జారీ చేస్తారు. ఆధార్‌కార్డు తప్పనిసరిగా చూపి ఈ టోకెన్లు పొందాల్సి ఉంది. వైకుంఠ ఏకాదశిరోజు ప్రోటోకాల్ విఐపిలు స్వయంగా వస్తేను దర్శన టిక్కెట్లు టిటిడి కేటాయించనుంది. సిఫార్సులేఖలు స్వీకరించరు.

## గోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులు వేగవంతం

**తిరుమల, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతి శ్రీగోవిందరాజస్వామి ఆలయ విమానగోపురం బంగారుతాపడం చేసే పనులు వేగవంతంగా చేపట్టేందుకు టిటిడి అధికారులు దృష్టి సారించారు. ఆలయ విమానగోపురం బంగారుతాపడం పనులకు సంబంధించి 50మంది స్వర్ణకారులు తాపడం పనుల్లో నిమగ్నమయ్యారు. వివిధదశల్లో జరుగుతున్న తాపడం పనులను బుధవారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఇ నాగేశ్వర రావు, ఈఈ వేణుగోపాల్‌తో కలసి జ్యువలరీ విభాగాన్ని సందర్శించారు. బంగారు తాపడం పనులను భక్తిశ్రద్ధలతో జరిగేలా చూస్తున్నారు.

## గంజాయి, డ్రగ్స్ జోలికెళ్లొద్దు

### తెలుగుయువత తిరుపతిలో భారీ ర్యాలీ

**తిరుపతి, డిసెంబరు 14ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి యువతకు ఉద్యోగఅవకాశాలు కల్పించేలా జాబ్ క్యాలండర్‌కు బదులు, యువతను మత్తుపదార్థాలకు బానిసలుగా తయారుచేసిందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు విమర్శించారు.

యువతకు ఉద్యోగ ఉపాధి కల్పిం చక పోవడంతో గంజాయికి బానిసలుగామారారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా మారే వరకు తెలుగుయువత పోరాటాలు చేస్తుందని రవి నాయుడు తెలిపారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్‌ను అరికట్టాలంటూ బుధవారం తిరుపతి నగరంలో తెలుగుయువత, టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎంఆర్‌పల్లికూడలి నుంచి అన్నమయ్య కూడలి మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీ సాగింది.

ఈ సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.రవినాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ళలో ఉద్యోగాలు ఇవ్వకపోగా, యువ తను మోసం చేసి మత్తుకు బానిసలుగా మార్చేలా చేశారని ఆరోపించారు. విద్యార్థులు, యువత మత్తుకు బానిసలు కాకుండా మన భవిష్యత్తును, తల్లిదండ్రులను చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.

## ప్రణాళికల రూపకల్పన అమలుతో పంచాయితీరాజ్ వ్యవస్థ బలోపేతం

### ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, డిసెంబరు 14, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రణాళికల రూపకల్పనఅమలుతో పంచాయితీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ చేపట్టిందని, గ్రామాల అభివృద్ధి ప్రక్రియలో విశేషమైన కృషి జరుగుతుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఎ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం జరిగిన పంచాయితీ రాజ్ ప్రణాళికల రూపకల్పన శిక్షణ సదస్సులో ఆయన పాల్గొని పలు అంశాలపై సిబ్బందికి సూచనలిచ్చారు. జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం, పోచంపల్లి, గండ్రాయి, జయంతిపురం, ధర్మవరప్పాడుతండ గ్రామాల సర్పంచులు, సచివాలయ సిబ్బందితో ఆయా గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రాదేశిక లక్ష్యాలు, ప్రభుత్వ పనితీరు, పంచాయితీరాజ్ వ్యవస్థలో ప్రణాళికల రూపకల్పనపై పూర్తి శిక్షణ సమాచారం అందించాలనే ఉద్దేశ్యంతో సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఈప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా గ్రామాల అభివృద్ధిలో ముఖ్యమైన గృహనిర్మాణం, పారిశుద్ధ్యం,రోడ్ల నిర్మాణాలు తదితర పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్న ఉదయభాను ఏవైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాగా కార్యక్రమంలో జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ ముత్తినేని విజయశేఖర్, జయంతిపురం గ్రామ సర్పంచ్ లాహోరి నరసింహారావు, మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజనేతరులను గిరిజనుల జాబితాలో చేరిస్తే సహించం

## ధర్నాచౌక్‌లో నిరసనలో పాల్గొన్న ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల గిరిజన నేతలు



**విజయవాడ, డిసెంబరు 14, ప్రభాతవార్త :** గాంధీనగర్ ధర్నా చౌక్‌లో ఆంధ్ర, తెలంగాణ (ఎన్‌టిఎఫ్) నేషనల్ ట్రైబల్ ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం నిరసన దీక్ష చేపట్టారు. ఆ క్రమంలో ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మానుపాటి నవీన్ కుమార్ మాట్లాడుతూ విశ్రాంత ఐఏఎస్ అధికారి శ్యామల ఆనందకుమార్‌తో ఏకసభ్య కమీషన్ ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ జీవో నెం.52 ద్వారా బోయ, బెంతో ఒరియా కులాలను గిరిజన జాబితాలో చేర్చాలని నియమించిన ఏకసభ్య కమీషన్‌ను వెంటనే రద్దు పరచాలన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదానే ఈప్రభుత్వం కూడా కొనసాగించడం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించగల సత్తా ఉందని మీరు గ్రహించాలన్నారు. రెండు జిల్లాల్లో 16 నియోజకవర్గాలకు మాత్రమే బోయలు పరిమితమయ్యారన్నారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుడమల రామచంద్రయ్య మాట్లాడుతూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందిన 40 లక్షల మంది ఉన్న బోయలను గిరిజనుల జాబితాలో చేర్చితే గిరిజనుల మీద మూలిగే నక్క మీద తాటికాయ పడినట్లు ఉందని, జీవో 52 రద్దు చేసి గిరిజనులకు న్యాయం చేయకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని హెచ్చరించారు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ అధ్యక్షులు వాలువాయి ఉషాకిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలముందు ఒకలాగా, ఎన్నికల తర్వాత మరొకలాగా గిరిజనుల మీద సవతి ప్రేమ చూపిస్తున్నదని, గిరిజనులకు అన్యాయం చేస్తున్నారని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో గిరిజనులకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో తోకలచిన విరోజి, జగన్నాధం చంటి, కుంభా గోపి, మద్దెల రామకృష్ణ, పివి రమణ, బిఎల్ శేఖర్, ఆర్ రాముడు, సూర్యనాయక్, గందం బంగారు బాబు, గుజ్జల లక్ష్మణ్, గుజ్జల లక్ష్మణ, బొజ్జ రాకేష్ బాబు, నక్కల పరశురామ్ పాల్గొన్నారు.

# భవానీ దీక్షా విరమణల సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**విజయవాడ క్రైం,డిసెంబరు 14, ప్రభాతవార్త:** నేటి నుండి ఈ నెల 20 వరకు విజయవాడ,కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో భవానీ దీక్షా విరమణలు నిర్వహించనున్న సందర్భంగా ట్రాఫిక్‌ను మళ్లించనున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు.14వ తేదీ రాత్రి నుండి 20వ తేదీ రాత్రి వరకు ఈ ట్రాఫిక్ మళ్లింపులు అమల్లో ఉంటాయని ఆయన తెలిపారు.

**విజయవాడ నుండి హైదరాబాద్,జగ్గయ్యపేట,తిరువూరు వెళ్లే ఆర్టీసి బస్సుల రాకపోకలు:**
పండిట్ నెహ్రూ బస్టాండ్, పియన్‌బియస్ అవుట్‌గేట్, వారధి జంక్షన్, స్క్రూ బ్రిడ్జి, బెంజి సర్కిల్ కొత్త ఫ్లై ఓవర్,మహానాడు జంక్షన్,వైవి రావు ఎస్టేట్ సర్కిల్, సివిఆర్ ఫ్లైఓవర్,కబేళా సెంటర్ వద్ద కుడివైపుకు తిరిగి, ఊర్మిళానగర్, ఎట్కిన్‌సన్ కాన్వెంట్ రోడ్డు,గొల్లపూడి బైపాస్,గొల్లపూడి వై జంక్షన్ మీదుగా మళ్ళించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుండి విజయవాడ వైపుకు వచ్చే ఆర్టీసి బస్సులు యథావిధిగా గొల్లపూడి వైజంక్షన్,స్వాతి జంక్షన్,కనకదుర్గా ఫ్లై ఓవర్, రాజీవ్‌గాంధీ పార్క్, పియన్‌బియస్ ఇన్‌గేట్ ద్వారా పియన్‌బియస్ లోపలికి వెళ్లాలని తెలిపారు.

**విజయవాడ సిటీ బస్టాప్ నుండి ఇబ్రహీంపట్నం, భవానీపురం, పాలప్రాజెక్ట్, వైఎస్ఆర్ కాలనీ వైపు వెళ్లే ఆర్టీసి బస్సుల మళ్ళింపులు:**
పండిట్ నెహ్రూ బస్టాండ్, పిసిఆర్ జంక్షన్,ఆర్టీసి వై జంక్షన్,హోటల్ స్వర్ణా ప్యాలెస్ జంక్షన్,హనుమాన్‌పేట,ఏలూరు లాకులు,జియస్‌రాజు రోడ్డు, సీతన్నపేట గేటు,ప్రభాస్ కళాశాల,బుడమేరు బ్రిడ్జి,దాబాకొట్లు,ఆంధ్రప్రభ కాలని, నందమూరి నగర్ రోడ్డు,ఇన్నర్ రింగ్ రోడ్డు,వైవిరావు ఎస్టేట్ సర్కిల్,సివిఆర్ ఫ్లై ఓవర్ మీదుగా పాల ప్రాజెక్ట్,కబేళా సెంటర్,విద్యాధరపురం,ఇబ్రహీంపట్నం వెళ్లాలని తెలిపారు.

**ఇబ్రహీంపట్నం,భవానీపురం,పాలప్రాజెక్ట్,వైఎస్ఆర్ కాలని వైపు నుండి పియన్‌బియస్ వైపుకు వెళ్లే ఆర్టిసి సిటీ బస్సుల మళ్ళింపులు:**
ఇబ్రహీంపట్నం వైపు నుండి వచ్చే సిటీ బస్సులు గొల్లపూడి వై జంక్షన్,స్వాతి జంక్షన్,కనకదుర్గా ఫ్లైఓవర్,రాజీవ్ గాంధీ పార్క్,పియన్‌బియస్ ఇన్ గేటు ద్వారా పియన్‌బియస్‌లోకి వెళ్లాలని తెలిపారు.కబేళా, పాలప్రాజెక్ట్ నుండి వచ్చే సిటీ బస్సులు పాలప్రాజెక్ట్, చిట్టినగర్, సొరంగం,సితార జంక్షన్,జోజినగర్ చర్చి జంక్షన్,క్రాంబేరోడ్డు,స్వాతిజంక్షన్,కనకదుర్గా ఫ్లైఓవర్,రాజీవ్‌గాంధీపార్క్, పియన్‌బియస్ ఇన్‌గేటు ద్వారా పియన్‌బియస్ సిటీ పోర్టు లోకి వెళ్ళాలని పేర్కొన్నారు.

**సిటీలో తిరిగే వాహనాల మళ్లింపు:**
సిటీలో తిరిగే వాహనాలు కనకదుర్గా ఫ్లై ఓవర్ మీద నుండి లేదా చిట్టినగర్ టెన్నల్ నుండి గాని భవానీపురం వైపుకు ఇరువైపులా వెళ్ళాలి.
కుమ్మరిపాలెం నుండి ఘాట్ రోడ్,ఘాట్ రోడ్ నుండి కుమ్మరిపాలెం వైపుకు ఏ విధమైన వాహనాలు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.
తాడేపల్లి నుండి విజయవాడ,విజయవాడ నుండి తాడేపల్లి వైపుకు ప్రకాశం బ్యారేజ్ మీదుగా ఏవిధమైన వాహనాలను అనుమతించమని, హైకోర్టు, సెక్రటేరియట్ ఉద్యోగులు కనకదుర్గమ్మ వారధి మీదుగా వెళ్లాలని ఆయన తెలిపారు.

**వాహనాల పార్కింగ్ ప్రదేశాలు:**
హైదరాబాద్,జగ్గయ్యపేట,తిరువూరు నుండి అమ్మవారి దర్శనార్థం విచ్చేసే భక్తులు తమ బస్సులను పున్నమి ఘాట్‌లోను,సుబ్బారాయుడు గారికి చెందిన ఖాళీ స్థలంలోను పార్కింగ్ చేసుకోవాలని,విజయవాడ సిటీ పరిధి లోని వాహనాలు గాంధీజీ మున్సిపల్ హైస్కూలు లోను,విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం,తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి నుండి వచ్చే బస్సులు పాత సోమా కంపెనీ వారి స్థలం,సితార సెంటర్ వద్ద, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డనుండి వచ్చే బస్సులు కార్లు బిఆర్టీఎస్ రోడ్డులోను, గుంటూరు, ప్రకాశం, రాయలసీమ నుండి వచ్చే బస్సులు,మినీ వ్యాన్లు,కార్లు వారధి జంక్షన్ వద్ద ఉడా వారి ఖాళీ స్థలంలోను,గుంటూరు,ప్రకాశం,రాయలసీమ నుండి వచ్చే టాటా మ్యాజిక్ వాహనాలు,కార్లు కృష్ణలంక సర్వీస్ రోడ్డులో ఎం హోటల్ నుండి నల్లగేటు వరకు పార్కింగ్ చేసుకోవాలని తెలిపారు.

**భక్తులతో వచ్చే టూరిస్ట్ బస్సులకు మార్గం:**
హైదరాబాద్ వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు,గొల్లపూడి వై జంక్షన్ నుండి స్వాతి జంక్షన్ వద్దా కుడి వైపుకు తిరిగి పున్నమి ఘాట్,భవానీ ఘాట్‌లో పార్క్ చేసుకోవాలని తెలిపారు.విశాఖపట్నం వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు, రామవరప్పాడు రింగ్‌వద్ద ఇన్నర్‌రింగ్ రోడ్,పైపుల రోడ్,వైవిరావు ఎస్టేట్, సివిఆర్ ఫ్లై ఓవర్,సితార జంక్షన్,ఆర్టీసి వర్క్‌షాపు వద్ద ఉన్న సోమా కంపెనీ మైదానంలో పార్క్ చేసుకోవాలని పేర్కొన్నారు.గుంటూరు వైపు నుండి వచ్చే భక్తుల బస్సులు కనకదుర్గా వారధి,ఆర్టీసి ఇన్ గేట్,కనకదుర్గా ఫ్లై ఓవర్,స్వాతి జంక్షన్,భవానీపురం దర్గా ఎదురుగా ఉన్న సుబ్బారాయుడి స్థలంలో పార్క్ చేయాలని తెలిపారు.భక్తులు తిరి వెళ్లే సమయాన వారు వారి బస్సు పార్కింగ్ చేసిన ప్రదేశంవద్దనే వారిబస్సు ఎక్కాలని స్పష్టం చేశారు.

# నష్టపరిహారం లేకుండా ఇళ్లు ఖాళీ చేయడమా?

## మహిళల ఆవేదన



అల్లూరి జిల్లా వట్టిగడ్డ గ్రామంలో బాధితులతో మాట్లాడుతున్న సర్పంచ్ శుభలక్ష్మి, యంపిటిసి నిర్మలాదేవి

**రాజవొమ్మంగి, డిసెంబరు 14, ప్రభాతవార్త:** రాజమహేంద్రవరం నుండి విజయనగరం వరకూ నిర్మించనున్న 516 ఈ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం తంటికొండ పంచాయతీ వట్టిగడ్డ, సింగంపల్లి గ్రామాల్లో రెండు రోజులుగా జరుగుతున్న పనుల ప్రాంతాల సమీపంలో ఉన్న తమ ఇళ్లను ఖాళీ చేయమంటున్నారని బాధితులు సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, యంపిటిసి ఆవుగడ్డ నిర్మలాదేవిని కలిసి తమ సమస్యను మొరపెట్టుకున్నారు. బాధితులకు ప్రత్యామ్నాయం, నష్టపరిహారం ఇవ్వాలని సర్పంచ్ అన్నారు. ఉన్నతస్థాయి అధికారులు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్లి న్యాయం చేస్తామని ప్రజాప్రతినిధులు మహిళలకు హామీని ఇచ్చారు. ఈవిషయంపై 516 ఈ పనుల పర్యవేక్షణ ఏఇ చక్రవర్తిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ కోరగా పనులు జరుగుతున్న ప్రాంతాల్లో దారి కోసం చేసిఉండవచ్చునని పరిశీలిస్తామన్నారు. భూసేకరణకు కేంద్ర మంత్రి కార్యాలయం నుండి 3డి అనుమతులు రావాలన్నారు. తుది దశలో ఉన్నట్లు తెలిపారు. అనుమతులు వచ్చిన వెంటనే డాక్యుమెంట్ పరిశీలన, నష్టపరిహారం సంబందిత వ్యక్తులకు తెలిపి పనులు ముమ్మరం చేస్తామన్నారు. రంపచోడవరంన మండలం ఐ.పోలవరం నుండి గంగవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో గల 34 గ్రామాల మీదుగా జాతీయ రహదారి వెళ్తుందన్నారు. 71 కి.మీ జాతీయ రహదారి నిర్మాణానికి నష్టపరిహారం, రోడ్డు నిర్మాణం వరకూ రూ.568.12 కోట్లు టెండర్ వ్యయమని అన్నారు. ఐ.పోలవరం నుండి రాజవొమ్మంగి మండల శివారు వరకూ 71 కి.మీ పరిధిలో 164 ఎకరాల ప్రవేటు భూములు, 300 ఎకరాల ప్రభుత్వ భూములు, 2,700 వివిధ రకాల చెట్లు, 7.కి.మీ అటవీప్రాంతం ఉన్నట్లు రెవిన్యూ అధికారులు సర్వేయర్లు సర్వేలో గుర్తించారు. జెడ్డంగి గ్రామశివారున జరిగే రహదారి పనులు బారీ విసాలంగా సుమారు 30 మీటర్లు వెడల్పుతో ప్రస్తుత రహదారిని రాకపోకలకు వదిలారు. బిటి రహదారికి ఇరుప్రక్కల వెడల్పుతో పనులు చేస్తూ గ్రావెల్‌ను వేసి చదును చేస్తున్నారు. ఇదిలా ఉండగా సర్వే చేసి ఇళ్ళ ప్రక్కన వేసి రాళ్ళ ఆధారంగా రహదారి గ్రామాల మధ్యలో ఎంత వెడల్పుతో పనులు జరుగుతాయనే స్పష్టత కోసం అందరిలో ఉత్కంఠ నెలకొంది.

## వంతెన సమీపంలో తవ్వకాలు

# గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధం

### అధికారులు పట్టించుకోకపోతే గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదు చేస్తాం

### ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్



వంతెన వద్ద జరిగిన డ్రెడ్జింగ్ పనులను పరిశీలిస్తున్న చిలకా విజయ్ కుమార్

**సచివాలయం, డిసెంబరు14, ప్రభాతవార్త:** వెంకటపాలెం కృష్ణా నదిపై నిర్మిస్తున్న వంతెన సమీపంలో గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలు జరుగుతున్నాయని.. అధికారులు పట్టించుకోకపోతే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో (ఎన్‌జీటీ) ఫిర్యాదు చేస్తామని ఎపిసిసి ప్రధాన కార్యదర్శి చిలకా విజయ్ కుమార్ అన్నారు. బుధవారం అమరావతి రాజధానిలోని వెంకటపాలెం (కృష్ణా నదిపై) వంతెన నిర్మాణం కోసం జరిగిన డ్రెడ్జింగ్ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా చిలకా విజయ్ కుమార్ మాట్లాడుతూ రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం కృష్ణా నదిపైవంతెన నిర్మాణ పనులు ఎన్‌జీటీ నిబంధనలు విరుద్ధంగా ఉన్నాయన్నారు. నదిలో వంతెన నిర్మాణ పనులు జరిగేటప్పుడు ఇరువైపులా 3కి.మీపరిధిలోపు తవ్వకాలు జరపకూడదు అన్నారు. వంతెన పిల్లర్లు కొట్టుకుపోకుండా పునాదులు బలంగా ఉండాలంటే సమీపంలో ఇసుకను కదలించకూడదని పేర్కొన్నారు. వంతెన సమీపంలోనే 100-200 మీటర్లులోపు నుంచే భారీ పడవల్లో అమర్చిన యంత్రాల ద్వారా నదిలో పైపులు వేసి తవ్వకాలు చేస్తుండడం స్థానికులు చూసి గతంలోనే హెచ్చరించారని తెలిపారు. ఇసుకను తవ్వడానికి ఏ సంస్థకైతే(పడవులకు సంబంధించిన సంస్థ) వర్క్ ఆర్డర్ ఇచ్చారో సదరు కంపెనీకి రిజిస్ట్రేషన్ ఉందా లేదా సంబంధించిన పడవులకు లైసెన్సులు ఉన్నాయా లేదా అనేది కూడా అధికారులు చెప్పాల్సిన ఉందన్నారు. కొంతమంది అక్రమ సంపాదనకు ఆశపడి అక్రమ తవ్వకాల చేస్తుండడం వల్ల వందల సంవత్సరాలు ఉండాల్సిన వంతెన ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నివాసానికి కూతవేటు దూరంలోనే ఈ ఘటన జరుగుతున్నా ఏ అధికారి ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం చూస్తుంటే పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. కాంట్రాక్టర్లు, అధికారపార్టీ నేతలు ఇచ్చే లంచాలకు కక్కుర్తి పడి అధికారులు తప్పులను కప్పిపుచ్చడం సరైన విధానం కాదన్నారు. గతంలో తుళ్లూరు మండల పరిధిలోని కృష్ణా నదిలో ఇటువంటి ఘటనలు జరగడం వలనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ రూ.100 కోట్లు జరిమానా విధించిన విషయాన్ని అధికారులు గుర్తుచేసుకోవాలన్నారు.

# జగనన్న ఆశీస్సులతో కలెక్టర్ అవుతా!

## 'గడప గడపకు మన ప్రభుత్వం'లో ఓ చిన్నారి ఆకాంక్ష



**శ్రీకాళహస్తి రూరల్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** 'మా నాన్న మేకల కాపరి,మా అమ్మ ఇంటిపనులకే పరిమితం. జగనన్న అంకుల్ ప్రోత్సాహంతో నేను బాగా చదువుకొని కలెక్టర్ అవుతాను అంకుల్ అంటూ ఓ చిన్నారి బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి చెప్పింది. దాంతో శాసనసభ్యుని కళ్లు చెమర్చాయి. తప్పకుండా అవుతావులే తల్లి అని ఆశీర్వదించారు. ప్రభుత్వం చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా బుధవారం శ్రీకాళహస్తి మండలం వెల్లంపాడు గ్రామసచివాలయ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏకు గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టి స్వాగతం పలికారు.

**ఓ చిన్నారి స్ఫూర్తి:**
బుధవారం గడపగడపకు కార్యక్రమాల్లో వెల్లంపాడుకు వెళ్లిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆ గ్రామ పాఠశాలకు వెళ్లారు.అక్కడ చిన్నారులతో మాటా మంతి కలిపారు. తల్లిదండ్రులతో నాడు నేడు పథకంలో పాఠశాలల అభివృద్ధి గురించి వాకబు చేసారు.ఈ సందర్భంగా ఓ చిన్నారి 'అంకుల్ మానాన్న మేకల కాపరి,నాధైర్యం జగన్ మామ ఆశీర్వాదంతో ఖచ్చితంగా కలెక్టర్ అవుతానని' చెప్పటం గమనించదగ్గ విషయం.ఈ సందర్భంగా మన బడి జగనన్న పథకాల ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సరాసరి తల్లుల ఖాతాలకు అందిస్తున్న సహాయాన్ని వివరించారు. గ్రామాల్లో పర్యటించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి శ్రీకాళహస్తి అంటే ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందుకే తిరుపతికి చెందిన వారికి కూడా ఇక్కడ ఇంటి నివేశన స్థలాలు కేటాయించారు.అంతేకాక శ్రీకాళహస్తిని పారిశ్రామిక హబ్‌గా మార్చారన్నారు. ఏర్పేడు, వెంకటగిరి మార్గంలో కేంద్ర విద్యాసంస్థలను ఏర్పాటు చేసారన్నారు. ఎస్ఎస్ కెనాల్ పూర్తికి ప్రత్యేక నిధులివ్వటానికి సుముఖత చూపారన్నారు. ఇక జగనన్న పథకాల్లో ప్రతి ఇంటికి కనీసం రూ.5 నుంచి 10లక్షలు లబ్ది చేకూరే విధంగా అందించామన్నారు.గతంలో పరిపాలించిన ఏ పాలకుడు అయినా ఇలా చేసారా?అని ప్రశ్నించారు.ప్రభుత్వ పథకాలకు అర్హత ఉండి లబ్ది పొందని వారు ఎవరైనా ఉంటే తన దృష్టికి తెస్తే అధికారులతో చర్చించి అందజేస్తామన్నారు. ఏ ఒక్కరు కూడా అర్హత ఉండి లబ్ది పొందకుండా ఉండకూడదన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మనబడి నాడునేడు కార్యక్రమాల్ని ప్రారంభోత్సవం చేసారు.విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమాల్లో రఘునాయుడు, మనోహర్‌రెడ్డి, విజయ్‌కుమార్ నాయుడు, నరసింహులురెడ్డి,రంగయ్య,చెంచయ్య, అనంతరాయల్, చెంచయ్యయాదవ్, రాఘవరెడ్డి, రామురెడ్డి, ఎంపిడిఓ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వార్త

డబ్బుతో స్నేహితుల్ని సంపాదించడం సులభమే. కానీ డబ్బులేకుండా వారిని సంపాదించుకోవడమే అసలైన గొప్పతనం.

-క్రిస్టఫర్ బావిస్టర్

# ప్రజారోగ్యాన్ని పట్టించుకోవాలి!

జనారోగ్యమే జాతిమహాభాగ్యం. దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా చేసేందుకు గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్లు ఖర్చుచేశారు, చేస్తూనే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలుకూడా ఆరోగ్యం విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో పొందుపరిచారు. అయినా ఇప్పటికీ కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో పాలకులువిఫలమవుతున్నారనే చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాలదాడుల పరంపర కొనసాగుతూనే ఉంది. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకుతాముగా తెచ్చుకొని సమాజం మీదకు వదులుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నవిగా చెప్పొచ్చు. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యంకావడం లేదు. ప్రపంచ వ్యాప్తంగా కొత్తకొత్త వ్యాధులు వస్తూనే ఉన్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. భారతదేశానికి సంబంధించి చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ, డెంగ్యూతదితర విషజ్వరాలతోపాటు మలేరియా, డయేరియావంటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై నిరంతరం దాడిచేస్తూనే ఉన్నాయి. విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా మరెందరో మంచానికే పరిమితం అవుతున్నారు. ఇక కరోనా సృష్టించిన బీభత్సం నుండి మానవ సమాజం ఇంకా కోలుకోలేదనే చెప్పొచ్చు. ఆర్థికపరంగానో, ఆరోగ్య పరంగానో ఆ రక్కసిచేసిన దాడుల నుంచి ఇంకా బయట పడలేకపోతున్నారు. కరోనా మహమ్మారి ముప్పు ఇంకా పూర్తిగా తొలగిపోలేదని, కొవిడ్-19, ఫ్లూ, ఆర్ఎస్వీ (జలుబుకారక ఎస్పిరేటరీ సిన్సిషియల్ వైరస్) లాంటి రకరకాల వైరస్‌లు, సూక్ష్మజీవులు గాలిలో అత్యధిక స్థాయిలో తిరుగుతున్నాయని, జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్యసంస్థ కొవిడ్-19 సాంకేతిక విభాగఅధిపతి మరియా వాన్‌కేర్ ఖోవ్‌తాజాగా హెచ్చరించారు. మిమ్మల్నిమీరు కాపాడుకునేందుకు అందుబాటులో ఉన్నఅన్నిమార్గాలను ఉపయోగించుకోవాలని ఆమె మంగళవారం పిలుపుఇచ్చారు. టీకాలు వేయించుకోవాలని, మాస్క్‌లు ధరించాలని, భౌతికదూరం పాటించాలని సూచించారు. లక్షణాలు కన్పిస్తే ఇంటివద్దే రాపిడ్ టెస్ట్ చేయించుకోవాలని, ఈవైరస్‌ల వల్ల ప్రమాదాల గురించి తెలుసుకొని ముప్పును తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఒమైక్రాన్ సంబంధిత ఐదు వందలకుపైగా సబ్‌వేరియంట్లు వ్యాప్తిలో ఉన్నాయని, మరొకపక్క డబ్ల్యుహెచ్ఓ హెచ్చరిస్తూనే ఉంది. భారత దేశానికి సంబంధించి వైద్యరంగంపై పాలకులు అంత శ్రద్ధ తీసుకోవడంలేదని విమర్శలు ఏనాటినుంచో ఉన్నాయి. వైద్య ఆరోగ్యరంగాలు ఎన్నో ఏళ్లుగా తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని పార్లమెంటరీ స్థాయి సంఘం గతంలో ఆవేదన వ్యక్తం చేసింది. నిధుల కేటాయింపులో ఆశాఖకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడంలేదని అభిప్రాయం వ్యక్తం చేసింది. కేంద్ర బడ్జెట్‌లో వైద్యరంగానికి దాదాపు ప్రతిసారి నిరాశే ఎదురవుతున్నది. కేటాయింపులు ఎప్పుడూ అరకొరగానే ఉంటున్నాయి. గత ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో తమకు లక్షాఇరవై ఒక్కవేల ఎనిమిదివందల తొంభైకోట్లు కేటాయించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కోరితే ఆర్థిక మంత్రి కేవలం డెబ్బైఒక్క లక్షా రెండువందల అరవైఒక్క కోట్లు మాత్రమే కేటాయించారు. ప్రపంచవ్యాప్తంగా చూసినా వైద్యరంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో సముచిత ప్రాధాన్యతను ఇచ్చే దేశాల జాబితాలో 189దేశాలకుగాను భారత్ 179వస్థానంలోఉన్నట్లు ప్రపంచ బ్యాంకు, ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రకటించాయి. నాలుగేళ్ల క్రితం లెక్కల ప్రకారం స్వీడన్, జపాన్ వంటి దేశాలు తమ స్థూలదేశీయోత్పత్తిలో తొమ్మిది శాతానికిపైగా నిధులు వైద్యఆరోగ్యరంగానికి ఖర్చుచేస్తున్నాయి. మాల్దీవులు, అర్జెంటీనా, కొలంబియా తదితర అభివృద్ధి చెందుతున్న దేశాలు ఐదునుంచి ఏడుశాతంవరకువ్యయం చేస్తుండగా భారత్ 1.4శాతం కూడా కేటాయించలేకపోతున్నది. ఫలితంగా విపత్తులు వచ్చినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎదుర్కొనలేకపోతున్నాం. మొన్న కరోనా కాలంలో కనీస మౌలిక వసతులు లేక వైద్యం సకాలంలో అందక ఎందరో ప్రాణాలు కోల్పోయారు. ప్రాణవాయువు లాంటి కనీస అవసరాలు కూడా తీర్చలేని పరిస్థితుల్లో భారత్ వైద్యరంగపు డొల్లపరిస్థితికిఅద్దంపట్టింది. డాక్టర్లు, సిబ్బంది, మందులు, పరికరాల కొరతలు వైద్యరంగాన్ని పట్టిపీడిస్తున్నాయి. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమైంది. భారత్‌లో ఆరు లక్షలకుపైగా వైద్యులు ఇరవై లక్షల మందికిపైగా నర్సుల కొరత ఉన్నట్లు అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా డాక్టర్ల కొరత వల్ల గత పదేళ్లలో ఒక్క మధ్యప్రదేశ్‌లోనే డెబ్బైవేల మందికిపైగా చిన్నారులు మృత్యువాతపడినట్లు అంచనా. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం ప్రతి వెయ్యి జనాభాకు ఒక వైద్యుడు అందుబాటులో ఉండాలి. భారత్‌లో దాదాపు పదిహేనువందల మందికి ఒక అల్లోపతి వైద్యుడు సేవలు అందిస్తున్నట్లు 15వ ఆర్థిక సంఘం గతంలో వెల్లడించింది. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం మూడువందల మంది రోగులకు ఒక నర్సు అందుబాటులో ఉండాలి. కానీభారత్‌లో ఆరువందలడెబ్బై మందికి ఒక నర్సు సేవలు అందిస్తున్నారు. విపత్తులు ముందే చెప్పిరావు, అవి వచ్చినప్పుడు సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వరంగంలోని వైద్యసంస్థలు సంసిద్ధంగా ఉండాలి. వైద్యరంగానికి అవసరమైన నిధులు కేటాయించి, మౌలిక వసతులను, సిబ్బందిని సమకూర్చుకోవాలి.

చెడు నుంచి మంచికైనా సరే అసౌకర్యం కలిగించకుండా మార్పు సాధ్యం కాదు.



రిచర్డ్ హూకర్

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో కృంగిపోవడం తగదు.



సోక్రటీస్

# ప్రజావాక్కు



## అనుకున్నది ఒకటి, అయింది మరొకటి

ఎన్నికలు జరగడానికి చాలా ముందు నుంచే రాజకీయ పార్టీల వారు ఆశల పల్లకీలో ఊరేగుతుంటారు. ఎన్నికల్లో మేమే గెలుస్తున్నామని, ఏర్పడేప్రభుత్వం మాదేనని, మా గెలుపుని ఎవరూ అడ్డుకోలేరని ప్రచారం చేసుకుంటుంటారు. తమ సభలకు వచ్చే జనాన్ని చూసి వారిస్పందనను చూసి ప్రచారాన్ని మరింత ఎక్కువ చేస్తారు. గుజరాత ఎన్నికలలో తమ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని ఇందులోఎలాంటి అనుమానాలకు తావు లేదని రాసిపెట్టుకోండని అంటూవచ్చారు అరవింద్ కేజ్రీవాల్. 2019ఎన్నికలకుముందు చంద్రబాబునాయుడు కూడా అచ్చం ఇలానే అన్నారు. 2021 పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో గెలుపుపై బిజెపిఎన్నో ఆశలుపెట్టుకుంది. చివరి వరకు తామే గెలుస్తున్నామన్నట్లుగా ప్రచారం చేసుకుంది. అయితే ఎన్నికల తరువాత ఈ రాష్ట్రాలలో ఏమయిందో అందరికి తెలుసు. ఓటరు నాడిని కనిపెట్టడం వీరు ఎవరికి ఓటు వేస్తారో తెలుసుకోవడం అంత తేలికకాదు. అనుభవజ్ఞులైన వారికిది కష్టసాధ్యం. ఎగ్జిట్‌పోల్ సర్వేఫలితాలు కూడా ఒక్కొక్కసారి తారుమారు అవుతాయి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## బాధ్యులను కఠినంగా శిక్షించాలి!

రాష్ట్ర శాసనమండలి పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గాల ఓటర్ల నమోదులో పెద్దఎత్తున బోగస్ ఓటర్లు నమోదు కావడం, ఆపైన ఫిర్యాదులు రావడంతో రాష్ట్ర ఎన్నికల అధికారి పరిశీలించి వేల సంఖ్యలో నమోదు కాబడిన బోగస్ ఓటర్లను తొలగించమని ఆదేశించారు. ఒకే చిరునామాతో లెక్కకు మించి ఓటర్లు నమోదు అయ్యారంటే ఆఓటర్లను నమోదు చేసిన అధికారులు శిక్షార్హులుకాదా? అలా వదిలేస్తే అవే తప్పులు పునరావృతం అవుతాయి కదా? శేషన్ లాంటి కమిషనర్ లేకపోయినా తప్పులు చేసినవారిని ఫిర్యాదులు అందిన తర్వాతకూడా శిక్షించకపోతే మన ప్రజాస్వామ్య వ్యవస్థ కుప్పకూలడం ఖాయం!

-గరిమెళ్లరామకృష్ణ, ఏలూరుజిల్లా

## మధ్యాహ్నభోజన నాణ్యత పెరగాలి

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్నభోజన పథకం అమల్లో పలు అవకతవకలు జరుగుతున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడయింది. భోజనం నాసిరకంగా ఉండటంతో చాలా మంది విద్యార్థులు ఇంటి నుంచి భోజనం తీసుకువస్తున్నట్లు గుర్తించారు. సమస్యకు మరో కోణం ధరలు పెరిగినా ప్రభుత్వం నిర్వాహకులకు ఆ మేరకు పెంచకపోవడం, సకాలంలో బిల్లులు చెల్లించకపోవడమే కారణం.

-ఎన్.రాజేష్, విశాఖపట్నం

## ఆహార పదార్థాల కల్తీ

తెలుగురాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగా హోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌ల్లో ఎక్కువగా కల్తీ పదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచి కోసం రంగులు కలపడం, మసాలాలు అధికంగా వాడటం వల్ల అవి తిన్న వారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చి జీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాత పడుతూ ఉన్నారు. సంబంధిత ఫూడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడంవల్ల వారుఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తూఉన్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు, వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతూ ఉన్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## దురాశ దుఃఖానికి చేటు!

గత ఎన్నికల్లో రెండు చేతులతో ఓట్లు గుద్ది అధికారంలోకి తీసుకువస్తే జీతాల కోసం రోడ్లెక్కే పరిస్థితి తెచ్చారు అని రాష్ట్ర ఉద్యోగసంఘాల నాయకులు వాపోతున్నారు. ఎలాగైనా అధికారంలోకి రావాలని అలవికాని, ఆచరణ సాధ్యం కాని హామీలు ఇస్తే కనీసఇంగితజ్ఞానం మరచితీసుకున్న నిర్ణయానికి మూల్యం చెల్లిస్తున్నారు. అనేక మంది పోస్టల్ బ్యాలెట్లు అమ్ముకున్నారు! ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలుఇచ్చి, ప్రలోభాలకు లొంగి దురాశకుపోయి తీసుకున్న బాధ్యతారాహిత్య నిర్ణయం పర్యవసానమే నేటి దుస్థితి. ఒక్క ఉద్యోగులే కాదు. ప్రత్యక్షంగా, పరోక్షంగా అందరికీ నష్టం జరిగింది. ఈ నష్టం పూడ్చలేనిది! కొందరి తప్పిదానికి అందరికీ శిక్ష పడింది! కిం కర్తవ్యం?

-జి.భారతీదేవి, ఏలూరుజిల్లా

## గణాంకాలు వెల్లడించాలి

విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ సమీక్షలో ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఒక లక్ష మూడువేల కుటుంబాల్లో 80 వేల కుటుంబాలకు ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరినట్లుగణాంకాలు వెల్లడించారు. నిజానికి ఇలా గత ప్రభుత్వంలో కూడా పేద కుటుంబాల వారు లబ్ధిపొందారు. అయితే గతంలో లేని విధంగా ప్రభుత్వ పన్నుల బాదుడు మాత్రం మొత్తం లక్షామూడువేల కుటుంబాలపైన పడింది. ప్రజలకు ఇస్తున్న ఉచితాల కంటే ప్రజల నుంచి వసూలు చేస్తున్న పన్నుల భారం రెట్టింపు పైమాటే. ముఖ్యమంత్రి ఆ గణాంకాలు వెల్లడిస్తే ప్రజలకు వాస్తవాలు తెలిసేవి.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఆక్సిజన్ కోసం అల్లాడుతున్న ఆక్వారైతు

వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించాలి. జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది.

ఆడపా నాగదుర్గారావు

రొయ్య బతకాలంటే ఆక్సిజన్ అవసరం. చెరువుల్లో రొయ్య ప్రాణం కోసం రైతు రేడియేటర్ల ద్వారా ఆక్సిజన్ అందించి కాపాడుకుంటాడు. మరి అదే ఆక్వా రైతు ఇవాళ బతకాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆక్సిజన్ అందించాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. సీడ్ కొనుగోలు నుండి పంట అమ్ముకొనే వరకు దగా పడుతున్న ఆక్వా రైతులను చిత్తశుద్ధితో ఆదుకోవాల్సిన సందర్భం ఇది. వరి, కొబ్బరి తర్వాత ఆక్వా రంగం కోస్తా ప్రాంతంతోపాటు పలుచోట్ల బలంగా విస్తరించింది. 1990 దశకం తర్వాత కుదేలవుతున్న వారి రైతాంగానికి కారు చీకటిలో కాంతిపుంజంలా ఆక్వారంగం దారిచూపించింది. ఒక్క ఎపిలోనే ఉమ్మడి ఏడు జిల్లాల్లో ఆక్వాసాగు కొనసాగుతూసుమారు 8 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జీవనం గడిపేలా చేస్తుంది. దాదాపుగా ఎగుమతులపై ఆధారపడిన ఆక్వారంగం కోట్ల మంది రైతుల జీవితాల్లో వెలుగునింపి విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జింపచేసి దేశ ఆర్థికాభివృద్ధిలో కీలక భూమిక పోషించింది. ఇటువంటి ఆక్వా రంగం కుదేలవడానికి కర్ణుడు చావుకు సవాలక్ష కారణాలన్నట్లు ఈ పరిశ్రమకష్టాలు కూడా అలానే ఉన్నాయి. ప్రధానంగా కొనుగోలుదారు ఆడుతున్న మార్కెటింగ్ గేమ్ ప్లాన్, అంతర్జాతీయ ఆక్వా రంగంలో చోటు చేసుకుంటున్న పరిణామాలు, ప్రభుత్వాల్లో చిత్తశుద్ధి లోపం, కరోనా సమస్య, దళారీ వ్యవస్థ ఆక్వారైతును నిలువెల్లా ముంచుతుంది. ఈ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వాలు నిజాయితీగా దృష్టిసారించి ప్రత్యేక శ్రద్ధ వహించకపోతే ఆక్వారంగం మరింత కుదేలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎగుమతులపై ఆధారపడిన ఈ పరిశ్రమకు అన్ని రంగాలకు తగిలిన షాక్ మాదిరిగానే కరోనా కాటు వేసింది. ఎగుమతుల మార్కెట్‌లో వచ్చిన ఒడిదుడుకులు కారణంగా రొయ్యల ధర పతనమవుతుంది. గతంలో మనదేశం నుండే అత్యధికంగా రొయ్యలు ఎగుమతులు జరిగేవి. కానీ ఇటీవల కాలంలో లాటిన్ అమెరికా దేశమైన ఈక్వెడర్ నుంచి తీవ్రపోటీ నెలకొంది. ఎపి నుండి పెద్దఎత్తున రొయ్యలు దిగుమతి చేసుకొనే చైనా కరోనా కారణంగా 30 శాతానికిపైగా దిగుమతులు తగ్గించింది. ఈక్వెడర్ మనకుంటే తక్కువ ధరకు, నాణ్యమైన ఆక్వా ఉత్పత్తులను ఎలా అందచేస్తుందో పరిశీలించాల్సిన అవసరం ఉంది. రైతుకు అందచేసే సీడ్ దగ్గర నుండి అమ్మకాలు చేసేవరకు అక్కడ జరుగుతున్న ప్రక్రియ మన కంటే మెరుగ్గా కనిపిస్తోంది. ఎపిలో హేచరీ యాజమాన్యాల లాభాపేక్ష కారణంగా ప్రమాణాలకు అనుగుణంగా తయారు కావలసిన రొయ్య పిల్లలు తయారుకాకపోవడంతో రైతు నష్టపోవడానికి ప్రధాన కారణమవుతుంది. ఈక్వెడర్‌లో అవలభించే బకెట్ స్కానర్ సిస్టంలో ప్రోటీన్ మేతల ద్వారా ఖర్చు తగ్గించుకుంటున్న విధానం, కొనుగోలుదారులు, దళారీ వ్యవస్థపై ప్రభుత్వానికున్న నిఘా అక్కడి ఆక్వాపరిశ్రమ మనల్ని దాటి దూసుకుపోవడానికి కారణమవుతుంది. తక్కువ ధరలో నాణ్యమైన సరుకు దొరుకుతున్నందున కొన్ని దేశాలు అటువైపు మొగ్గుచూపుతున్నాయి. గత దశాబ్దకాలం నుండి ఆంధ్రలో ఆక్వా పరిశ్రమ బాగా ఒడిదుడుకులకు లోనవుతుంది. పెరిగిన ఉత్పత్తి వ్యయం, పెరిగిన లీజు ధరలు, మేతల విషయంలో అడ్డగోలుగా పెరుగుతున్న ధరలు, విద్యుత్ వ్యయం, కూలీ ఖర్చులు, ప్రకృతి వైపరీత్యాలు, వైరస్‌ల కాటు మార్కెటింగ్ సిండికేట్‌గా ఆక్వారంగాన్ని మింగేస్తుంది. వీటన్నింటిలో ప్రధానంగా కొనుగోలుదారుల సిండికేట్‌ను, మేత ఉత్పత్తి చేసే కంపెనీలమార్కెటింగ్ మాయాజాలానికి



అడ్డుకట్టవేస్తే కుదేలవుతున్న ఆక్వా పరిశ్రమ సగం దారికొస్తుంది. వీటిపైనే ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. 1993 సమయంలో రొయ్య మేత ధర రూ. 500 ఉంటే అదే ధర ఈరోజు రూ.2,700లకు చేరుకుంటే, అప్పట్లో 100 కౌంట్ ధర ఏ రేటు ఉందో అదే ధర ఇప్పుడు ఉంటే ఆక్వా రైతాంగం ఇక ఏవిధంగా గట్టెక్కుతుందో ప్రభుత్వాలు ఆలోచించాలి. ఆక్వారంగ ఇబ్బందులపై ఇప్పుడు గగ్గోలు పెడుతున్న అప్పటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో మాత్రమేకాకుండా సరైన సమయంలో సకాలంలో నిర్ణయం తీసుకొంటే ఈ పరిస్థితి వచ్చేదికాదు. యూనిట్ విద్యుత్ రెండు రూపాయలకు ఇస్తామని ప్రకటించి చివరికి చేతులెత్తేసారు. నామమాత్రంగానే కార్యక్రమం అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్వాజోన్-నాన్ ఆక్వా జోన్‌గా విభజించి యూనిట్ విద్యుత్ రూ.1.50కు నిర్దేశించింది. రూ. 2,377.57కోట్ల సబ్సిడీని అందచేసింది. ఇది మంచి పరిణామమే. ఆక్వాజోన్- నాన్ ఆక్వాజోన్ విషయంలో రైతులకున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనంలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం ఇటీవల మంత్రులతో వేసిన సాధికారత కమిటీలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కంపెనీలు కొనడం లేదనే ఆరోపణలున్నాయి. చెరువుల పరిస్థితులకు అనుగుణంగా రేట్ల విషయంలో వ్యాపారులు మోసం చేయడంతో తీవ్రంగా నష్టపోతున్నామనే ఆవేదన ఆక్వారైతులలో ఉంది. ప్రధానంగా నాణ్యమైన ప్రమాణాలకు అనుగుణంగా ఉండే సీడ్‌ను ఉత్పత్తి చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేదా ఆర్బికేల ద్వారా మెరుగైన సేవలు ఇతర రైతాంగానికి అందచేస్తున్న మేలు మాదిరిగానేసీడ్‌ను ఆక్వారైతులకు అందచేసే చర్యలుచేపట్టాలి. ఆక్వాపరిశ్రమ అత్యధికంగా ఉన్న ప్రాంతాల్లో గిడ్డంగులను భారీ స్థాయిలో ఏర్పాటు చేయాలి. శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి రైతులు ముందుకొస్తే నిర్దిష్టమైన నిబంధనలతో వారికి భూమి కేటాయించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. హైప్రోటీన్ వాడకం అవసరం లేకపోయినా రైతుల బలహీనతలతో ఆడుకుంటున్న వ్యాపార కంపెనీలపై చర్యలు తీసుకోవడంతోపాటు ప్రోటీన్ మేతల ధరలను నియంత్రించాలి. యూనిఫెస్ట్ లాంటి విదేశీ దిగుమతి మేత కస్టమ్స్ సుంకాలను, మిగిలిన ఖర్చులను తట్టుకొని సరఫరా చేస్తున్న ధరకు, స్థానికంగా దాణ తయారు చేస్తున్న కంపెనీలు ఎందుకు తక్కువ ధరకు మేతను అందచేయడం లేదు. దీనివెనుక జరుగుతున్న మతలబులపై నిగ్గు తేల్చాలి. ఎగుమతులే కాకుండా డొమెస్టిక్ మార్కెట్ అవకాశాల పరిధిని పెంచాల్సి ఉంది. వరల్డ్‌హెల్త్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు బలవర్ధకమైన నాణ్యమైన రొయ్యలను విద్యార్థుల భోజన పథకానికి అందచేస్తున్న కోడి గుడ్డు మాదిరిగానే ఒక రోజు రొయ్యలను కూడా మెనులో చేర్చాలనే డిమాండ్ రైతులు చేస్తున్నారు. దీనిపై సాధ్యసాధ్యాలను పరిశీలించాలి. జైళ్లలో ఖైదీలకు కానీ, ప్రభుత్వం ద్వారా అమలుచేస్తున్న వివిధ భోజన పథకాల్లో రొయ్యలను చేర్చాలనే డిమాండ్ ఆక్వా రైతులు చేస్తున్నారు. ముంబై, కొచ్చిన్ లాంటి నగరాలతోపాటు వివిధరాష్ట్రాలకు ఎగుమతి చేసేక్రమంలో ఎగుమతిదారుకు, రైతుకు మధ్యదళారీ రూపంలో ట్రేడర్‌లు దోపిడీ చేస్తున్న పరిస్థితులకు అడ్డుకట్ట వేయాలి. రొయ్యలు దిగుమతి చేసుకొనే దేశాలతో స్వేచ్ఛాయుత వాణిజ్య ఒప్పందాలు జరగాలి. ఆక్వాఫీడ్ ఇన్ ఫుట్‌పై దిగుమతి సుంకాలను తగ్గించాల్సిన అవసరం ఉంది. రైతుల నుండి కొనుగోలుదారుల వరకు అందరిని సమన్వయం చేసే ప్రభుత్వ యంత్రాంగం పటిష్టంగా ఉంటే ఆక్వారంగం గట్టెక్కడానికి దోహదం కలుగుతుంది. ఎపి ప్రభుత్వం ఆక్వా హబ్‌గా రాష్ట్రాన్ని మార్చేక్రమంలో ఆక్వా యూనివర్సిటీ, షిపింగ్ హార్బర్ల నిర్మాణం వంటి మౌలికసౌకర్యాలను పెంపునకు చర్యలు తీసుకోవడం హర్షణీయం. అటు పార్టీలు, రాజకీయ కోణంగా కాకుండా, వ్యాపారులు రైతులను పీడించే కాబులీవాలలగా కాకుండా చిత్తశుద్ధితో ఆక్వారంగంపై సరైన రీతిలో కృషి చేస్తే మెరుగైన ఫలితాలను సాధించడం గగనమేమీకాదు. తద్వారా రైతులతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి ఈ క్రమంలో వ్యాపారులకు, కంపెనీలకు మేలు జరుగుతుంది. లేకుంటే బంగారు బాతు గుడ్డు కథలా తయారవుతుంది. ●

# పడకేసిన పారిశ్రామిక ప్రగతి

డాక్టర్ కోలావాలం రామ్‌కిశోర్

మనదేశంలో గత ఎనిమిదేళ్లుగా పారిశ్రామిక ఉత్పత్తి క్రమంగా క్షీణిస్తుంది. ఈ సంవత్సరం అక్టోబరు నాటికి నాలుగుశాతం పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) పడిపోయింది. గత రెండు సంవత్సరాలలో ఇది మరింత తక్కువ స్థాయిలో పతనమైంది. ప్రధానంగా గనులు, తయారీ రంగం, విద్యుత్ ఉత్పత్తి మొదలైన అన్ని ప్రధాన రంగాలలో ఉత్పత్తులు క్షీణించిందని మొన్న సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన (ఐఐపీ) అధికారిక గణాంకాలను పరిశీలిస్తే విషయం తేటతెల్లమవుతుంది. ముఖ్యంగా తయారీ రంగంలో ఈ సంవత్సరం అక్టోబరు నాటికి మైనస్ 5.6 శాతానికి పతనమయింది. గత సంవత్సరం ఇదేనెలలో కొద్దిగా మెరుగైన 3.3 శాతం అభివృద్ధిలో పెరుగుదల కనిపించిందని జాతీయ గణాంకాల శాఖ వెల్లడించింది. ఈ వివరాలను లోతుగా పరిశీలిస్తే, విద్యుత్ ఉత్పత్తిలో 1.2శాతం గనుల రంగఉత్పత్తిలో వృద్ధిరేటు కేవలం 2.5 శాతం మాత్రమే కనపడుతుంది. ఇక ప్రైమరీ గూడ్స్, మౌలిక నిర్మాణ రంగంలో ఉత్పత్తి కనిష్టంగా 1 శాతానికే పరిమితమైనట్లు కనిపిస్తుంది. అలాగే క్యాపిటల్ గూడ్స్ ఉత్పత్తి రంగంలో కూడా 2.3 శాతంతో మరింత క్షీణించింది. అదే విధంగా కన్జూమర్ డ్యూరబుల్స్‌లో 15.3 శాతానికి దిగజారింది. నాన్ కన్జూమర్స్ రంగంలో కూడా మైనస్ 13.4 శాతానికి పతనమైంది. ఇక అంతకంటే ఘోరంగా ఇంటర్మీడియేట్ గూడ్స్ ఉత్పాదక రేటు కూడా 2.8 శాతానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తుంది. ఈ సంవత్సరం 2022-23 ఆర్థిక సంవత్సరంలో అక్టోబర్ నెల నాటికి ఐఐపి వృద్ధిరేటు 5.3 శాతానికే కుదించబడింది. కాగా



గత ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోలిస్తే కొద్దిగా మెరుగ్గా (20.5శాతం) వృద్ధిని సాధించింది. ఇదే మాదిరిగా ప్రైవేట్ రంగంలో కూడా చెప్పుకునే స్థాయిలో పెట్టుబడులు ఏమీ పెరగలేదు. మొత్తం మీద ఆర్థిక మంత్రి ఎంత బుకాయించినా భారత దేశ పారిశ్రామిక ఉత్పత్తి వృద్ధిరేటు నానాటికీ పతనమవుతున్నట్లు ఐఐపీ వెల్లడించిన గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అలాగే రూపాయి పతనాన్ని నివారించడానికి ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో రిజర్వుబ్యాంకు విలువైన విదేశీ మారక నిల్వల్ని ధారళంగా వెచ్చించింది. ఈ సంవత్సరం ఏప్రిల్ నుండి సెప్టెంబరు మధ్యకాలంలో రూపాయి ఒడిదుడుకులను నిలువరించడానికి నికరంగా భారత రిజర్వుబ్యాంకు 33.42 కోట్ల డాలర్లను విక్రయించిందని స్వయంగా మన ఆర్థిక మంత్రి లోక్‌సభలో వెల్లడించారు. ఇంత పెద్దమొత్తంలో విదేశీమారక విలువలను భారీగా ఖర్చుచేసినా ఫలితం లేకుండాపోయిందని చెప్పడానికి ప్రస్తుత అంతర్జాతీయ విపణిలో మన రూపాయి విలువే తెలుపుతుంది. ఏప్రిల్ నెల ఆరంభంలో డాలర్ మారకంలో 75.5 ఉన్న రూపాయి విలువ ఈ సోమవారం నాటికి 82.51 వద్ద ముగిసింది. ఈ మధ్యకాలంలో ఇది 9 శాతంపైగా పతనమయింది. గత కొద్ది వారాలుగా అమెరికా కరెన్సీ బలాన్ని సూచించే డాలర్ ఇండెక్స్ 116 నుండి 105 మేరకు అంటే ఐదు శాతం తగ్గినప్పటికీ, రూపాయి ఆల్‌టైమ్ కనిష్టం 83.20 నుంచి 0.8 శాతం మాత్రమే కోలుకోగలిగింది. ఈ పరిస్థితి మన దేశ భవిష్యత్తుకు ఎంతమాత్రం మంచిదికాదు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో నిపుణులతో సంప్రదించి, వారు సూచించే సలహాలను, సూచనలు తప్పక పాటించి పరిస్థితులు మెరుగుపరచాలి. ●

# గాంధీ, నెహ్రూ వారసులు లేని కాంగ్రెస్ మనగలదా?

డాక్టర్ కె.ఆసయ్య ఐఐఎస్

కాంగ్రెస్‌కు 138 సంవత్సరాల చరిత్ర, స్వాతంత్ర్యం కోసం పోరాడిన చరిత్ర ఉంది. కాని విదేశీయుడు ఎ.ఓ. హ్యూమ్ స్థాపించిన పార్టీ విదేశీరాలి చేతుల్లోనే పతనమవుతుందని కాంగ్రెస్ వ్యతిరేకులు అంటుంటే చాలా విచారం కలుగుతుంది. ఇందిరాలాంటి వ్యూహకర్త, రాజీవ్ లాంటి సాంకేతిక అభివృద్ధికి దోహదపడిన ఇండియా గాంధీ, నెహ్రూల వారసుల నుండి బయటపడడం అంటే కాంగ్రెస్ పార్టీని మూసివేసినట్లేనని భావించవచ్చు. ఒకరకంగా చూస్తే గాంధీ ఇండియాకు స్వాతంత్ర్యం సిద్ధించాక కాంగ్రెస్‌ను రద్దు చేయాలని సూచించారు. కానీ దూరదృష్టితో మహాత్మాగాంధీ నెహ్రూను ప్రధాని చేయడం వలన ఇండియా ఐక్యంగా నిలబడిందనేది జగమెరిగిన సత్యం. కాని ఆయనను అధికార పార్టీ విమర్శించడం హాస్యాస్పదం. చనిపోయిన వారిపై నిందలు, ఆరోపణలు చేయడం మన హిందూధర్మానికి విరుద్ధం. అయినా మితవాదుల పార్టీ అయిన బిజెపి విమర్శలలో పసలేదు. అప్పటి బిజెపి నాయకులు స్వాతంత్ర్యం కాలంలో వలస పాలకులకు మద్దతు నిచ్చారు. 70సంవత్సరాల తర్వాత బిజెపి అధికారానికి వచ్చి వారిని విమర్శించడంలో నైతికతలేదు. స్వాతంత్ర్యం అనంతరం ఇండియా కాంగ్రెస్ నాయకత్వం గాంధీ నెహ్రూ వారసుల చేతుల్లోకి వెళ్లింది. అందువలననే కాంగ్రెస్ పార్టీ 58 సంవత్సరాలు అధికారాన్ని చెలాయించి 70సంవత్సరాలు వచ్చేటప్పటికి బలహీనపడింది. తిరిగి పుంజుకునే ప్రయత్నంలో అధికార పార్టీ 'ముక్త్ కాంగ్రెస్' నినాదంతో మరింత ఔన్నత్యాన్ని కోల్పోయి 2014కు 10 రాష్ట్రాలలో అధికారంలోనున్న పార్టీ కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితమైంది. దేశంలో ఉన్న ప్రాంతీయ పార్టీలు కూడా తమ ప్రాబల్యం కోల్పోయాయి. అధికారమే పరమావధిగా తన బ్రూట్ మెజరిటీతో అది కూడా ఇ.వి.ఎంలను మేనేజ్ చేయడం వలన వచ్చిందే. నీతి నియమాలు, సంప్రదాయబద్ధమైన పార్టీ 'నెగిటివిజన్'తో గెంటుకొస్తుంది. ఈ స్థితి నుండి ఇండియాను కాపాడాలనే వారు చాలా దేశాలున్నాయి. గాంధీ కాలంలో స్థాపించబడిన ప్రజాస్వామ్య పాలనగా ముద్రవేసుకోవాలంటే రాజ్యాంగానికి కట్టుబడి స్వాతంత్ర్యోద్యమం స్థిరీకరించిన విలువలను తిరిగి పొందుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారానికి రావాలనే వారు దేశంలో 32శాతం మంది ఉన్నారు. వారిని కన్సలేట్ చేసుకోవాలంటే బలమైన నాయకుడు కాంగ్రెస్‌కు కావాలి. అదికూడా గాంధీ, నెహ్రూలనుండే రాగలగాలి. లేనియెడల కాంగ్రెస్ పార్టీ అదే రూపంలో ఉండదు. కాంగ్రెస్ వలన బాగుపడి, ఆ పార్టీ వలన అధికారాన్ని అనుభవించి వారి జవసత్వాలుడిగి, మద్దతులేని తనంతో కాంగ్రెస్‌ను పట్టుకొని వేలాడుతున్న నాయకులందరు కాంగ్రెస్‌ను నట్టేట్లో ముంచి వారి సౌఖ్యం వారు చూసుకుంటున్నారు. సమర్థవంతుడైన నాయకులు గాంధీ, నెహ్రూల నుండి ఎదగకపోవడంతో బిజెపికి అవకాశం దొరికింది. దానిని నిలబెట్టుకొనుటకు అక్రమ మార్గాన్ని అనుసరిస్తూ సిబిఐ, ఇ.డి. ఇన్‌కమ్ టాక్స్‌లను అడ్డుపెట్టుకొని పబ్బం గడుపుకొంటున్నారు. కాని 1990లలో సోవియెట్ రష్యా విడిపోగా ఇండియా కూడా విడిపోతుందని పశ్చిమ దేశాల పండితులు ఊహించారు. కానీ



కాంగ్రెస్సే అధికారానికి వచ్చి ఇండియాను ఎల్‌పిజి పేరుతో ప్రపంచానికి అనుసంధానం చేయగా ఇండియా పుంజుకుంటే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనని నాయకులు అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ఈ దేశానికి ఏమి తెచ్చిందని ప్రశ్నిస్తున్నారు? అయినా కాంగ్రెస్సే ఇండియా, ఇండియానే కాంగ్రెస్‌గా ప్రపంచానికి తెలుసు. కనుక ఆ ఉదార ప్రజాస్వామ్యాన్ని ప్రజలు కోరుకొంటున్నారు. అబద్దాలతో అందలం ఎక్కడం కాదు. ఆచరణలో పేదరికం, ఆర్థిక స్వావలంబనను, స్వతంత్రతను చాటుకొన్న కాంగ్రెస్సే ఈ దేశానికి తగిన వారు. మితవాద పార్టీల పరిపాలన రాజ్యాంగేతరమైనది. కనుక నేడు రాజ్యాంగాన్ని పరిరక్షించుకునే బాధ్యత ఓటర్ల మీద ఉంది. ఇ.వి.ఎంల మీద కాదు. ఏదైన నిజం, సత్యం, ప్రజారంజకమైన పార్టీయే కొంతకాలం నిలబడగలదు. ప్రపంచ దేశాల ట్రెండ్స్‌ను పరిశీలిస్తే 58 సంవత్సరాలు పాలించిన పార్టీ కాంగ్రెస్ పార్టీయే. ఆ పార్టీని నూతనతరం, యువత గుర్తించడం లేదు. ఎందుకంటే వారు స్వాతంత్ర్యోద్యమాన్ని చూడలేదు. దానితో షిఫ్ట్ తప్పక ఉంటుంది. ఏ దేశంలోనైనా పార్టీలు 60-70 సంవత్సరాల కంటే పాలన సాగించలేదు. మెక్సికో, అర్జెంటీనా, సోవియెట్ రష్యా కమ్యూనిస్టు పార్టీ 70 సంవత్సరాల కాలంలోనే నియంతృత్వం పోయి అధికారాన్ని కోల్పోయింది. ఈ స్థితిని బి.ఆర్ అంబేద్కర్ 1947లోనే గ్రహించి ఇండియాకు పార్లమెంటరీ ప్రజాస్వామ్యమే మంచిదని అన్నారు. సోవియెట్ నియంతృత్వ అర్థశతాబ్దం కంటే ఎక్కువ నిలబడదని అంబేద్కర్ జోస్యం చెప్పారు. 1990లో సోవియెట్ రష్యాతోపాటు ఇండియా కూడా విచ్ఛిన్నమయ్యేది. కాని ఇండియాలో రాజ్యాంగం ఒక ఐక్యతశక్తి. కనుకనే ఇండియా కొనసాగుతుంది. ఓటు హక్కు పరమ పవిత్రమైంది. భారతీయులలో చాలామంది నిరక్షరాస్యులు కనుక దాని విలువ గ్రహించలేకున్నారు. ఓటరు పేదవారు కనుక ధనికులు ఆ ఓటుహక్కును ఖరీదు చేసి అధికారాన్ని చెలాయిస్తున్నారు. ఈ స్థితిలో రెండే రెండు జాతీయ పార్టీలు. ఒకటి బిజెపి, రెండు కాంగ్రెస్. ఈ రెండింటి మధ్య పోటీ కాకుండా రెండు సంకీర్ణ గ్రూపుల మధ్య గత రెండు దశాబ్దాలుగా అధికారం చేతులు మారుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, దాని సంకీర్ణ పార్టీలు దశాబ్ద క్రితం అధికారాన్ని కోల్పోయాయి. అదే సమయంలో కాంగ్రెస్ ఐ.సి.యులోకి నెట్టబడింది. దాన్నుంచి బయటపడాలంటే సమర్థవంతమైన, వ్యూహకర్త నాయకుడు కావాలి. కాంగ్రెస్‌కు ప్రస్తుతం నాలుగోతరం నాయకుడు రాహుల్‌గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ పుంజుకోవాలి. 59 ఎంపి సీట్ల నుండి కనీసం 120 స్థానాలు గెలువగలిగితే తప్పక సంకీర్ణం యుపిఏకు కాంగ్రెస్సే నాయకత్వం వహించగలదు. అందుకే దేశ ప్రజలు కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రచారం చేసుకొనుటలో వెనుకబడిపోయింది. ఏమీ చేయకున్నా 130 కోట్ల ప్రజల్లో ఒక కోటి మందికి గ్యాస్ ఇచ్చాం, కరెంట్ ఇచ్చాం అని ప్రచారం తప్ప కిందిస్థాయిలోకి కాంగ్రెస్ పోకడల గూర్చి తెలియ చెప్పడంలో విఫలమైన కాంగ్రెస్ తిరిగి పునరుద్ధరించుకోవాలనే ఆకాంక్షను కలిగి ఉండాలి. అప్పుడే ప్రజలు నమ్మి మిగతా అధికార పార్టీతో బేరీజువేసుకొని మద్దతు పలుకుతారు. నేడు దేశ రాజకీయాలు నేరమయమయ్యాయి. 543 మంది ఎంపిలలో 239 మందికి నేరచరిత్ర, 4267 ఎమ్మెల్యేలలో 2720 మంది నేర చరితులున్నారు. ఇలాంటి స్థితి నుంచి దేశం బయట పడాలంటే అనుభవం ఉన్న కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకొంటున్నారు. ●

# మలేసియా ఎయిర్‌లైన్స్ విమాన ప్రమాదం



## పైలట్లే కూల్చేసి ఉంటారని నిపుణుల నివేదిక

**వాషింగ్టన్, డిసెంబరు 14:** ఎనిమిదేళ్ల కిందట ప్రమాదానికి గురైన మలేషియన్ ఎయిర్‌లైన్స్ విమానానికి సంబంధించి కొత్త వాదనలు తెరపైకి వచ్చాయి. పైలట్లే దాన్ని ఉద్దేశపూర్వకంగా కూల్చేసి ఉంటారన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ లోహవిహంగానికి సంబంధించిన శకలాన్ని పరిశీలించిన నిపుణులు ఈ మేరకు విశ్లేషిస్తున్నారు. ఎంహెచ్370 అనే ఈ విమానం 2014 మార్చి 8న కౌలాలంపూర్ నుంచి బీజింగ్‌కు వెళ్లే క్రమంలో అదృశ్యమైంది. ఆ సమయంలో అది మలేషియాలోని పెనాంగ్ దీనికి వాయవ్య దిక్కులో హిందూ మహాసముద్రం మీదుగా పయనిస్తోంది. ఆ తర్వాత ఎంత గాలించినా ఆ లోహ విహంగం ఆ చూకీ లభించలేదు. దీంతో విమానంలోని 239 మంది ప్రయాణికులు, సిబ్బంది మరణించినట్లుగా పరిగణించారు. బోయింగ్ 777 తరగతికి చెందిన ఈ విమాన చక్రాల భాగానికి సంబంధించిన తలుపు తుపాను ధాటికి 2017లో మడగాస్కర్ తీరానికి కొట్టుకొచ్చింది. అదే యేడాది టాటాలీ అనే మత్స్యకారుడికి ఇది దొరికింది. దీని ప్రాముఖ్యతను గుర్తించని అతడు అయిదేళ్లపాటు ఆ శకలాన్ని తన ఇంట్లోనే ఉంచుకున్నాడు. ఆయన భార్య దీన్ని బట్టలు ఉతకడానికి ఉపయోగించింది. 25 రోజుల కిందట అది నిపుణుల దృష్టికి వచ్చింది. బ్రిటన్‌కు చెందిన ఇంజనీరు రిచ్ గాడ్‌ఫ్రే, అమెరికాకు చెందిన విమాన శకలాల అన్వేషకుడు బ్లెయిన్ గిబ్సన్‌లు ఆ భాగాన్ని విశ్లేషించారు. దానిపై సమాంతరంగా ఉన్న నాలుగు పగుళ్లను వారు గుర్తించారు. సాగరజలాలను బలంగా తాకినప్పుడు విమానానికి సంబంధించిన ఒక ఇంజిన్ విచ్ఛిన్నమై ఉంటుందని, ఆ క్రమంలో ఈ డోర్‌పై పగుళ్ల ఏర్పడి ఉంటాయని విశ్లేషించారు. వేగంగా సముద్ర జలాలను ఢీకొట్టేలా చేయడం ద్వారా విమానం విచ్ఛిన్నమయ్యేలా చేశారు. అలాగే చక్రాల భాగం విచ్చుకునేలా చేసి ఆ లోహ విహంగాన్ని సాధ్యమైనంత త్వరగా జలసమాధి చేయాలని భావించారు. దీన్ని బట్టి కూల్చివేతకు సంబంధించిన ఆధారాలను దాచేయాలన్న ఉద్దేశం కనబడుతోంది అని వారు పేర్కొన్నారు. చక్రాలను విచ్చుకునేలా చేయరు. అలాచేస్తే లోహవిహంగం విచ్ఛిన్నమై, త్వరగా నీటిలో మునిగిపోతుంది. ప్రయాణికులకు తప్పించుకోవడానికి సమయం కూడా పెద్దగా ఉండని నిపుణులు తెలిపారు. సాధ్యమైనని ఎక్కువ భాగాలుగా ఎంహెచ్370 విమానాన్ని విచ్ఛిన్నం చేయాలన్న తలంపు కుట్రదారుల్లో ఉందని వివరించారు.

# సీనియర్ సిటిజన్ రాయితీ పునరుద్ధరణ ఆలోచనలేదు



## పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** రైల్వేల్లో సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న రాయితీలను పునరుద్ధరించలేమని రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్ వెల్లడించారు. ఇప్పటికే ప్రయాణికులకు ఇస్తున్న సబ్సిడీలరూపేణా 59 వేలకోట్లు ఖర్చుచేస్తున్నట్లు ఆయన తెలిపారు. పింఛను, జీతాల బిల్లులు కూడా భారీగాపెరిగినందున సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలు ఇతర ప్రయాణరాయితీలను కుదిస్తున్నట్లు తెలిపారు. స్వతంత్ర ఎంపి నవనీత్‌రాణా లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు అశ్విని వైష్ణవ్ స్పందించారు. రాయితీలను పునరుద్ధరించే ఆలోచన ఏదీ ప్రభుత్వానికి లేదన్నారు. కొవిడ్ మహమ్మారి కాలంనుంచి సీనియర్ సిటిజన్ల రాయితీలను రైల్వేశాఖ రద్దుచేసింది. ప్రయాణీకులసేవలకోసమే రాయితీలపరంగా రైల్వేలు 59వేల కోట్లు ఖర్చుచేస్తున్నాయని కొన్ని రాష్ట్రాల వార్షిక బడ్జెట్‌కంటే ఎక్కువ మొత్తంగా ఉందని ఆయన అన్నారు. సాలీనా పింఛన్ బిల్లులు రైల్వేశాఖకు 60వేల కోట్లు ఉందని, జీతాల బిల్లులు 97వేలకోట్లు అవుతోందని, మరో 40 వేలకోట్లు ఇందనంపై ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. ప్యాసింజర్‌సబ్సిడీలపై 59వేల కోట్లు గత ఏడాది ఖర్చుచేసామన్నారు. కొత్త సౌకర్యాలు వస్తున్నాయని, కొన్ని కొత్తనిర్ణయాలుకూడా తీసుకున్నామని ఆధునీకరణ రైల్వేలను ప్రయాణీకులు గమనించాలన్నారు. 500నుంచి 550 కిలోమీటర్ల దూరం వరకూ వందేభారత్ రైళ్లు నడుస్తాయని, ప్రస్తుతం సిట్టింగ్ సౌకర్యమే ఉందని త్వరలోనే స్లీపింగ్ సౌకర్యాలు కూడా వస్తాయన్నారు. దేశం నలుమూలలకు అయోధ్యను అనుసంధానంచేస్తామని ఆయన అన్నారు. దేశంలో మొత్తం 41 మేజర్ రైల్వేస్టేషన్లను ఆధునీకరిస్తున్నామని దశలవారీగా ఇతర స్టేషన్లుకూడా మెరుగుపడ తాయన్నారు. 2030 నాటికి కాలుష్యరహితంగా రైల్వేలు రూపాంతరం చెందుతాయన్నారు. హైడ్రోజెన్ రైళ్లకు రూపకల్పన జరుగుతోందన్నారు.

## ప్రపంచదేశాల్లో 65.51కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 66.62 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, డిసెంబరు 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ పోతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచంలో 65.51 కోట్లమందికికరోనాసోకి వారిలో 66.62 లక్షలమంది చనిపోయారు. మరో 37,697 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63 కోట్లవరకూ నమోదుకాగామరో 1.84 కోట్లమందికిపైగా ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.07 కోట్లమందికికరోనాసోకి 19.69 లక్షలమందిచనిపోయారు. మరో 7758 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.45 కోట్లకుపైగా నమోదుకాగామరో 41.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.01 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.70 లక్షలమందిచనిపోయారు. మరో 9109 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.52 కోట్లకుపైగా నమోదుకాగా మరో 33.26 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.24 కోట్లమందికిపైగా కరోనా కేసులుంటే వారిలో 15.03 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 19.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 90.80 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.58 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.38 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,79,586 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. వీరుకాకుండా మరో 10,198 మంది పరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులుంటే 2,58,248 మరణాలు నమోదయ్యాయి. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. 19 ద్వీపకల్ప దేశాల పరంగా చూస్తే 1.33 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 22,684 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా 4,44,271 మంది పరిస్థితి ఇప్పటికీ వైరస్‌తో విషమపరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నట్లు తేలింది.



## రూ.12 కోట్ల కారును సొంతం చేసుకున్న హైదరాబాద్ బిజినెస్ మ్యాన్

**ముంబయి, డిసెంబరు 14:** హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ఒక వ్యాపారి నసీర్‌ఖాన్ ఇపుడు అత్యంత ఖరీదైన లగ్జరీ కారు యజమానిగా మారారు. ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన కారుగా చెప్పే మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్‌ను ఆయన కొనుగోలుచేసారు. భారత్‌లో నసీర్‌ఖాన్ మొట్టమొదటి యజమాని అయ్యారు. ఈ కారు విలువ 12 కోట్ల రూపాయలుగా ఉంది. తాజ్‌ఫలక్‌నుమా పేలస్‌లో ఈ కారును ఆయనకు అంద చేసారు. ఈ కారు కొనుగోలుతర్వాత ఫలక్‌నుమా ప్యాలెస్ ఎదుట కారు ముందు నిలుచుని ఉన్న ఫోటోను ఆయన షేర్‌చేసారు. అంతేకాకుండా వెల్కమ్‌హోమ్ మెక్‌లారెన్ 765 ఎల్‌టీ స్పైడర్ అంటూ ఆయన ఇన్‌స్టాలో పోసు చేసారు. ఎర్రటిరంగులో ఉన్న మెక్ లారెన ముందు నిలుచుని ఆయన ఫోటోలకు ఫోజులిచ్చారు. అంతేకాకుండా ఇన్‌ఫినిటీ మోటార్స్‌కు ప్రతినిధి లలిత్‌చౌదరికి ధన్యవాదాలు తెలిపారు. కూపె వెర్షన్‌లో అత్యంత ఏరోడైనమిక్ డిజైన్‌తో ఈకారును పొందుపరిచారు.

ఈకారు రూఫ్ 11 సెకన్లలోనే మూసుకుంటుంది. 4.0 లీటర్ ట్విన్ టర్బో ఛార్జ్ వి8 పెట్రోల్ ఇంజన్‌తో నడుస్తుంది. కార్లను సేకరించే వ్యక్తిగాను ఔత్సాహిక పారిశ్రామికవేత్తగాను నసీర్‌ఖాన్‌కు పేరుంది. విభిన్న లగ్జరీకార్లతో ఆయన సోషల్‌మీడియా ప్రొఫైల్స్‌లో కనిపి స్తుంటారు. నసీర్‌ఖాన్‌కు రోల్స్‌రాయిస్ కుల్లి నన్ బ్లాక్ బాడ్జ్, ఫెరారి 812, సూపర్‌ఫాస్ట్, మెర్సిడిస్‌బెంచ్ జి350డి, ఫోర్డ్ ముస్తాంగ్, లాంబోర్గిని అవెంటడార్, లాంబోర్గిని ఉరుస్ లాంటి మరిన్ని ఖరీదైన కార్లు ఉన్నాయి.

# తవాంగ్ వద్ద చైనా ఆర్మీని తరిమికొట్టిన భారత సైన్యం

**తవాంగ్(అరుణాచల్‌ప్రదేశ్), డిసెంబరు 14:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌వద్ద వాస్తవాధీన రేఖవెంబడి భారత చైనా బలగాల మధ్య డిసెంబరు 9న ఘర్షణలుచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. భారత భూభాగంలోకి ప్రవేశించిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ సైనికులను భారత బలగాలు సమర్థంగా అడ్డుకున్నాయని కేంద్రం పార్లమెంటులోప్రకటించింది. తాజాగా గత ఏడాది ఇదేప్రాంతంలో భారత్‌చైనా సైనికులమధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన విడియో ఇపుడు వైరల్ అవుతోంది. ఈనెల 9వ తేదీనాటి భారత్‌చైనా బలగాల ఘర్షణకు సంబంధించిన విడియోకాదని ఆర్మీ ఖండించింది. వైరల్ అవుతున్న విడియో వాస్తవాధీనరేఖ సమీపంలోని యాంగత్సే వద్ద గత ఏడాద ఇజరిగిన ఘర్షణకు సంబంధించినదని భావిస్తున్నారు. ఈ ఘటన ఎప్పుడు జరిగిందనేది స్పష్టత లేదు. కానీ 2020 జూన్‌లోజరిగిన గాల్వాన్‌లోయ ఘటన తర్వాతనే జరిగిందని చెపుతున్నారు. ఒక మందలా వచ్చిన చైనా సైనికులను భారత జవాన్లు వీరోచితంగా ఎదుర్కొన్ని లాఠీలతో తరిమికొడుతున్న దృశ్యాలు విడియోలో ఉన్నాయి. చైనా సైనికులు ఇనుప చువ్వలు అమర్చినరాడ్లు, కర్రలు తదితర ఆయుధాలతో భారత్‌భూభాగంలోకి ప్రవేశించడం స్పష్టంగా కనిపించింది. మళ్లీ తిరిగి రాకుండా వారిని గట్టిగా కొట్టండి, తలలు పగులకొట్టడం, చర్చలుజరిపి చొరబాట్లకు పాల్పడకుండా ప్రశాంతత పాటించాలని నిర్ణయించారు. దౌత్య మార్గాల ద్వారా కూడా ఈ అంశాన్ని చైనా దృష్టికి భారత్ తీసుకు వెళ్లింది. ఘర్షణ తర్వాత ఇరుదేశాలు



మారో మారో వారిని తిరిగి వెనక్కి తరిమితరిమి కొట్టండి అంటూ పంజాబీలో జవానన్లు అరుస్తుండటం విడియోలో కనిపిస్తోంది. చైనా సైనికులను భారత జవాన్లు లాఠీలతోకొట్టి వారిని ముందుకు రాకుండా విజయవంతంగా నిరోధించడానికి పిడిగుద్దులు కూడా కురిపించారు. 9న భారత్ చైనా జవాన్లమధ్య ఘర్షణ విషయం బయటకు వచ్చిన తర్వాత ఈ విడియోను పలువురు రాజకీయ నాయకులు షేర్‌చేస్తున్నారు. ఘర్షణ తర్వాత ఇరుదేశాల స్థానిక కమాండర్లు శాంతించి తమ బలగాలను వెనక్కి మళ్లించాయి. అటుచైనాసైతం ఘర్షణలపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా సరిహద్దుల్లో పరిస్థితి సాధారణంగా ఉందని తెలిపింది.

భారత్‌చైనామధ్య గుర్తించని 3488 కిలోమీటర్ల సరిహద్దులో 25 పాయింట్లపై వివాదం కొన సాగుతోంది. వీటిలో యాంగత్సే ఒకటి. ఈ సెక్టార్ ఱు లక్ష్యంగాచేసుకుని చైనా పదేపదే దుస్సాహసానికి తెగబడుతోంది.

## ఫిరోజాబాద్‌లో రోడ్డుప్రమాదం ఆరుగురు మృతి

### 22 మందికి గాయాలు

**ఫిరోజాబాద్(యుపి)డిసెంబరు 14:** ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. ఫిరోజాబాద్ సమీపంలోని ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం తెల్లవారుఝామున వేగంగా వస్తున్న ట్రక్కు బస్సును ఢీకొట్టింది. ఓ బస్సు 60 మంది ప్రయాణీకులతో పంజాబ్‌లోని లూథియానానుంచి ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలికి వెళుతోంది. ఈతరుణంలో తెల్లవారుఝామున నాలుగు గంటలప్రాంతంలో ఆగ్రా లక్నో ఎక్స్‌ప్రెస్‌వేపైకి రాగానే వేగంగా వస్తున్న డిసిఎం వాహనం బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోగా 22 మంది గాయపడ్డారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించారు. కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# అసెంబ్లీలో సిఎం నితీష్ అసహనం

## బీహార్ అసెంబ్లీలో చాప్రా కల్తీ మద్యం వివాదం

**పాట్నా, డిసెంబరు14:** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ అసెంబ్లీలో సహనం కోల్పోయారు. చాప్రాలో కల్తీ మద్యం తాగి 9 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటనకు సంబంధించి జరుగుతున్న చర్చల సిఎం కొంత ఆవేశానికి గురయ్యారు. అసెంబ్లీ శీతాకాల సమావేశాల రెండోరోజు అధికార, ప్రతిపక్ష పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు సంధించుకోవడంతో సభ ఒక్కసారిగా గందరగోళంగా మారింది. సభ్యులు వాడివేడిగా మాటల తూటాలు పేల్చారు. సభ ప్రారంభమైన వెంటనే ఆర్జేడి, జెడియు ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి సభ్యులు నినాదాలు చేశారు. ఇటీవల జరిగిన కుర్హానీ ఉప ఎన్నికలో బిజెపి విజయాన్ని ప్రస్తావిస్తూ కుర్హానీ ట్రైలర్ మాత్రమేనని, తాము బీహార్‌ను గెలుస్తామని నినాదాలు చేశారు. మరోవైపు ఈ గందరగోళం మధ్య కుర్హానీ నుంచి కొత్తగా ఎన్నికైన కేదార్‌గుప్తా ప్రమాణస్వీకారం పూర్తి చేశారు. ఆ తర్వాత బిజెపి ఎమ్మెల్యేలు చాప్రా కల్తీ మద్యం ఘటనను లేవనెత్తారు. మద్య నిషేధం అమలులో ప్రభుత్వం విఫలమైందని నితీశ్ కుమార్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. చాప్రా ఘటనలో మరణించిన 9 మంది బాధిత కుటుంబాలకు పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఇది నితీశ్‌కు మరింత ఆగ్రహాన్ని కలిగించింది. మద్య నిషేధానికి అందరూ అనుకూలంగా ఉన్నారు. ఇప్పుడేమైంది. మీరు కల్తీ మద్యం గురించి మాట్లాడుతున్నారు? అంటూ ఆగ్రహంతో ఊగిపోయారు. సభలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో స్పీకర్ సభను 15 నిమిషాల పాటు వాయిదా వేశారు.

తిరిగి సమావేశమైన తరవాత కూడా సభలో గందరగోళం కొనసాగింది. నిజానికి అసెంబ్లీలో నితీశ్ సహనం కోల్పోవడం ఇదే తొలిసారి కాదు. ఈ యేడాది మార్చిలోనూ నితీష్ ఇలాగే అప్పటి స్పీకర్ విజయ్‌సిన్హాపై విరుచుకుపడ్డారు. సభను రాజ్యాంగం ప్రకారం నడపాలని కోరారు. దీంతో స్పీకర్ తన అభిప్రాయాన్ని వివరించే ప్రయత్నం చేయగా సిఎం మరింత ఆగ్రహంతో ఊగిపోతూ స్పీకర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సభను ఇలానే నడిపిస్తారా? ఇలాంటి జరగనివ్వబోమంటూ మండిపడ్డారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 152

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,247

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్14:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 152 కేసులు నమోదయ్యాయి. ఎవ్వరూ మృతి చెందలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,247కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,40,743 మంది కోలుకోగా 3846 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,658కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,230కి చేరగా,79,87,626 మంది వరకు కోలుకున్నారు.1,48,408మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,273కి చేరింది.అందులో 67,54,340 మంది కోలుకున్నారు.71,524మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,586కి చేరింది.అందులో 40,29,890మంది కోలుకున్నారు. 40,306మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,275కి చేరింది. అందులో 35,56.168 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఢిల్లీ ఎయిమ్స్‌పై సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే

### కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ ఉన్నతాధికారులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశ రాజధాని ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సర్వర్ల హ్యాకింగ్ ఘటనలో సంచలన విషయం బయటకొచ్చింది. ఈ సైబర్ దాడి చైనా హ్యాకర్ల పనే అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖకు చెందిన ఓ సీనియర్ అధికారులు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. హ్యాక్ చేసిన డేటాను ఆసుపత్రి వర్గాలు తిరిగి పొందినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఎయిమ్స్ సర్వర్లపై సైబర్ దాడికి పాల్పడింది చైనీస్ హ్యాకర్లే. హ్యాకింగ్ చైనా నుంచే జరిగినట్లు విచారణలో తెలిసింది అని ఆ అధికారి చెప్పినట్లు సమాచారం. ఢిల్లీ ఎయిమ్స్‌లో మొత్తం 100 సర్వర్లుండగా అందులో 40 భౌతికంగా, 60 వర్చువల్‌గా పనిచేస్తున్నాయి. ఇందులో ఐదు సర్వర్లలోకి హ్యాకర్లు చొరబడినట్లు ఆ అధికారి తెలిపారు. అయితే ప్రస్తుతం ఆ సర్వర్లలోని లక్షలాది మంది రోగులు డేటాను విజయవంతంగా తిరిగి పొందినట్లు పేర్కొన్నారు. మరోవైపు దీనిపై ఎయిమ్స్ కూడా ఓ ప్రకటన విడుదల చేసింది. సర్వర్లలో ఈ హాస్పిటల్ డేటా పునరుద్ధరిస్తున్నాం. ఆన్‌లైన్ సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చే ముందు ఎయిమ్స్ నెట్‌వర్క్‌ను శానిటైజ్ చేస్తున్నాం. డేటా ఎక్కువగా ఉండటం వల్ల ఈ ప్రక్రియ పూర్తయ్యేంత వరకు మరికొంత సమయం పడుతుంది. అందువల్ల అప్పటివరకు ఆసుపత్రిలో అన్ని సేవలు మాన్యువల్‌గా జరుగుతాయి అని పేర్కొంది. ఎయిమ్స్‌లో సర్వర్లు మొరాయించినట్లు నవంబరు 23న తొలిసారి గుర్తించారు. ఆ తర్వాత హ్యాకింగ్ విషయం




వెలుగులోకి వచ్చింది. ఎయిమ్స్ నుంచి హ్యార్లు రూ.200 కోట్లు క్రిప్టోకరెన్సీ రూపంలో చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వార్తలు వచ్చాయి.

హ్యాక్ చేసిన సర్వర్లలో కోట్లాది మంది రోగుల సమాచారం నిక్షిప్తమై ఉంది. ఇందులో వివిఐపిలు, రాజకీయ నాయకులు, సెలబ్రిటీల సమాచారం కూడా ఉంది. హ్యాకింగ్ గురించి తెలియగానే ఎయిమ్స్‌లో అన్ని సర్వర్లు, కంప్యూటర్లను యాంటీ వైరస్ సొల్యూషన్ ప్రక్రియ చేపట్టారు.

## సర్కారు కార్యాచరణతోనే దిగివచ్చిన ద్రవ్యోల్బణం

### పార్లమెంటులో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** టోకుధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్టానికి నవంబరునెలలో 5.85 శాతానికి దిగివచ్చింది. ఆహారం, ఇంధనం,తయారీ వస్తువులు ధరలు కొంతమేర నెమ్మదించడంతో ద్రవ్యోల్బణం తగ్గింది. గడచిన మేనెలనుంచి టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం తగ్గుతూ వస్తోంది. అక్టోబరునెలలో మాత్రం 8.39శాతంగా నిలిచింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ ప్రభుత్వం ద్రవ్యోల్బణం



తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నదని అన్నారు. ద్రవ్యోల్బణం ప్రస్తుతం అదుపులోనే ఉందని ప్రధానిమోడీ ఆయన గ్రూపు మంత్రులు సమయానుకూలంగా జోక్యంచేసుకోవడం వల్లనే ఇపుడు ధరలు తగ్గి ఫలితాలు కనిపిస్తున్నాయని సీతారామన్ అన్నారు. 2022:23 సంవత్సరం బడ్జెట్‌లో గ్రాంట్లపై డిమాండ్‌కు సంబంధించి ప్రశ్నలపై ఆమె మాట్లాడుతూ ద్రవ్యోల్బణంపై వివరణ ఇచ్చారు. ఆహార ఉత్పత్తులు నవంబరునెలలో 1.97శాతం ఉంటే అంతకుముందునెలలో 8.33శాతంగా ఉన్నాయి. కూరగాయలుధరలు మైనస్ 20.08శాతం ఉంటే అక్టోబరులో 17.61శాతంగా ఉందని మంత్రి వివరించారు. ఇక ఇంధనం, విద్యుత్‌రంగాలపరంగాచూస్తే ద్రవోనయల్బణం 17.35శాతంగా ఉంది. తయారీ రంగ ఉత్పత్తులపరంగా 3.59శాతంగా ఉందని మంత్రి పార్లమెంటులో వివరించారు. రిజర్వుబ్యాంకు అంచనాలు ఆరుశాతంగా ఉన్నాయి. అందుకు అనుగుణంగానే టోకుధరలసూచీ ద్రవ్యోల్బణం నిలిచిందని ఆమె చెప్పారు.

## ఉదయనిధికి కేబినెట్‌లో స్థానం

### పదిమంది మంత్రుల పోర్టుఫోలియోలు మార్చిన స్టాలిన్

**చెన్నై, డిసెంబరు 14:** అధికారపార్టీ డిఎంకె యువజనవిభాగం కార్యదర్శి ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్‌ను ముఖ్యమంత్రి ఎంకెస్టాలిన్ కేబినెట్‌లోకి తీసుకున్నారు. ఎట్టకేలకు వారసునికి మంత్రివర్గంలో స్థానం కల్పించారు. తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి బుధవారం ఉదయనిధి స్టాలిన్‌చేత ప్రమాణస్వీకారంచేయించారు. ఆయనకు యువజన సంక్షేమం, క్రీడాభివృద్ధిశాఖను కేటాయించారు. తన కృషి, శ్రమద్వారానే కుటుంబ రాజకీయాలు అన్న పదానికి అర్థంచెపుతానని ఉదయనిధి పేర్కొన్నారు. ఈసందర్భంగానే ముఖ్యమంత్రి స్టాలిన్ పది మంది మంత్రుల శాఖలను ప్రక్షాళన చేసారు. అంతేకాకుండా తాను స్వయంగా నిర్వహిస్తున్న ప్రత్యేకపథకాల అమలు పోర్టుఫోలియోను కూడా ఉదయనిధికి అప్పగించారు. సీనియర్ మంత్రులు దురైమురుగన్, కెఎన్ నెహ్రూ, ఉదయనిధి లాంఛనంగా సచివాలయంలో బాధ్యతలుస్వీకరించారు. ఇతర అందరు మంత్రులు అన్బిల్ మహేష్, ఇవివేలు, వి సెంథిల్ బాలాజీ ఇతర టాప్ అధికారులు రాజ్‌భవన్‌లోప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు. స్టాలిన్‌కు మంత్రిపదవి అప్పగించడంపై ప్రతిపక్ష ఎఐఎడిఎంకె కుటుంబపాలన మొదలయిందని, అందువల్లనే ఈ కార్యక్రమాన్ని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించింది. అసంతృప్తిగా ఉన్న సీనియర్‌మంత్రి ఐ పరియసామికి సహకారశాఖతోపాటు గ్రామీనాభివృద్ధి, పంచాయితీశాఖను కూడా కేటాయించారు. శివ వి మెయ్యనాథన్‌కు పర్యావరణ వాతావరణ మార్పులుశాఖను కేటాయించారు. గ్రామీనాభివృద్ధిమంత్రి కెఆర్ పరియకరుప్పన్ సహకార మంత్రిగాను, అటవీ మంత్రి కె.రామచంద్రన్‌ను పర్యాటక మంత్రిగాను నియ మించారు. దేవాదాయ మంత్రి పికె శేఖర్‌బాబు సిఎండిఎ శాఖను కూడా నిర్వహిస్తారు. మాథివెంతాన్ ఇప్పటివరకూ పర్యాటకశాఖను నిర్వహించగా కొత్త అటవీశాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. మంత్రిగా బాధ్యతలుస్వీకరించిన తర్వాత సినిమాల్లో నటించనని ఉదయనిధి ప్రకటించారు.



# ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను ధిక్కరించిన అనంత అధికారులు

- కోర్టు ధిక్కరణ కేసు నమోదు - యథేచ్ఛగా తరలిపోతున్న ఇసుక
- వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలి
- కోట్ల సొమ్మును (ప్రకృతి సంపదను) రికవరీ చేయాలి: టిడిపి నేత పిజెఆర్

**అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో** అక్రమంగా ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పెరుమాళ్ల జీవానందరెడ్డి ధ్వజమెత్తారు. అనంతపురం ఆయన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో పిజెఆర్ సోషల్ సర్వీస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. మామిడి పెన్నానది సమీపంలో ఇసుకను వేల టన్నులు ఇతర రాష్ట్రాలకు అమ్ముతూ లక్షల కోట్లు సంపాదిస్తూ ప్రకృతి




సంపదను దుర్వినియోగం చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలని వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేయాలని అధికారులకు రైతులు ఎన్నిసార్లు విన్నవించినప్పటికీ స్పందించలేదని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను కూడా లెక్కచేయని అధికారులపై కోర్టు ధిక్కరణ మీద ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. పామిడి పెన్నానదిలో ఇసుక తరలించరాదని ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ ఎటువంటి అనుమతులు లేకున్నా పట్టపగలే టిప్పర్లు, ట్రాక్టర్లతో ఇతర రాష్ట్రాలకు ఇసుకను దోపిడి చేస్తుంటే కలెక్టర్, ఆర్డిఓ మండల తహశీల్దారు సూపరింటెండెంట్ ఇంజినీర్ ఇరిగేషన్ బోర్డు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ బోర్డు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఇరిగేషన్ బో ర్డు, సూపరింటెండెంట్ ఇంజినీర్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ జియాలజీ అనంతపురం అధికారులు స్పందించకుండా అక్రమ ఇసుక దారులపై కేసు నమోదు చేయాలని రైతులు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా అధికారులు స్పందించలేదన్నారు. ఇసుకను దోపిడి చేసిన కోట్ల సొమ్మును రికవరీ చేయాలన్నారు. గత ఐదు రోజుల నుంచి పామిడి మండలంలో నీటి నిల్వలు, నీటి పారుదల, బావులు, ఊట కాలవలు ఉన్నప్పటికీ తప్పుడు నివేదికలు ఇస్తూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూ ఇసుక తోలుతుంటే అధికారులు మాత్రం ప్రత్యక్ష పరోక్షంగా ఉంటున్నారన్నారు. ప్రభుత్వాస్తుల దోపిడికి గురవుతున్నాయని రైతులు అధికారులకు అర్జీలు పెట్టుకున్నా అధికారులు ప్రత్యక్ష పరోక్షంగా ఉన్నారన్నారు. గతంలో సిఐ అక్రమ ఇసుకను అరికడుతున్నాడని ఎస్సీ కి చెందిన సిఐని ట్రాన్స్ ఫర్ చేస్తూరెడ్ల ప్రభుత్వం కాబట్టి రెడ్డి అని వారికి అనుకూలంగాఉన్న రెడ్డిని సిఐగా తెచ్చుకున్నారన్నారు. అందుకనే ఇసుకను వేలటన్నులలో అక్రమంగా తోలుతున్నారన్నారు. నవరత్నాలలోఇసుక దోపిడి కూడా ఒకటని ఎద్దేవా చేశారు. వోల్టా యాక్టుని చేయవలసినదిగా ఇచ్చిన ఉన్నత న్యాయస్థానం ఉత్తర్వులను ధిక్కరించినందుకు అనంత అధికారుల మీద ఉన్నత న్యాయస్తానంలో కోర్టు ధిక్కరన మీద దాఖలు నమోదు చేశామన్నారు.



గుంతకల్లు రైల్వే స్టేషన్ ఆసుపత్రులకు లభించిన ఉత్తమ అవార్డులు

# ద.మ రైల్వేకు 6 ఇంధన పరిరక్షణ అవార్డులు

- అవార్డులు అందచేసిన రాష్ట్రపతి ముర్ము
- న్యూఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో ప్రదానం

**గుంతకల్లు, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** జాతీయ ఇందన పరిరక్షణ అవార్డులు, నేషనల్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ఇన్నోవేషన్ అవార్డ్సు, నేషనల్ పెయింటింగ్‌కాంపిటీషన్ బహుమతులను ఈ రోజు (డిసెంబర్ 14, 2022) న్యూఢిల్లీలో జాతీయ ఇందన పొదుపు దినోత్సవం సందర్భంగా గౌరవనీయులైన భారత రాష్ట్రపతి, శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ అవార్డులను ప్రధానం చేశారు. ఈసందర్భంగా, దక్షిణ మధ్య రైల్వేకు 2022 సంవత్సరానికిగాను ఆరు జాతీయ ఇంధన పరిరక్షణ అవార్డులను అందజేయడం జరిగింది. న్యూ ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో విద్యుత్ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ నిర్వహించిన కార్యక్రమంలో ఈ అవార్డులను అందించారు. కేంద్ర విద్యుత్, నూతన అండ్ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ఆర్‌కె.సింగ్, విద్యుత్ అండ్ భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి క్రిషన్‌పాల్‌కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 2022 సంవత్సరంలో ఇంధన పొదుపుకై అవలంభించిన అత్యుత్తమైన నిర్వహణ పద్దతులకుగాను ఈ అవార్డులు ప్రకటించబడ్డాయి. రైల్వే స్టేషన్ల విభాగంలో ఇందన పరిరక్షణ చర్యలకు దక్షిణ మధ్య రైల్వేమొదటి ,రెండవ బహుమతిని అందుకుంది. కాచిగూడ స్టేషన్‌కు ప్రథమ బహుమతి లభించింది. ఈ అవార్డును హైదరాబాద్ డివిజన్ డివిజనల్‌రైల్వే మేనేజర్ శరత్ చంద్రయాన్‌తోపాటు పిడి మిశ్రా, ప్రిన్సి పాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, దక్షిణమధ్య రైల్వే అందుకోగా, గుంతకల్లు రైల్వే స్టేషన్‌కు రెండవ బహుమతిని గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డితోపాటు పిడి మిశ్రా, ప్రిన్సిపాల్ చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్, దక్షిణ మధ్య రైల్వే అందుకున్నారు. కాగా మిగతా యూనిట్లకు దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ఇతర సీనియర్ అధికారులు ఈ అవార్డులు అందుకున్నారు. ఈ రజు అవార్డులు అందుకున్న వివరాలు.. రవాణా రంగం /రైల్వే స్టేషణ్ల విభాగం.. కాచిగూడ రైల్వే స్టేషన్ మొదటి బహుమతిని గెలుచుకుంది, గుంతకల్లు రైల్వే స్టేషన్ రెండవ బహుమతిని గెలుచుకుంది, రాజమండ్రి రైల్వే స్టేషన్ ప్రతిభ సర్టిఫికెట్ గెలుసుకుంది, తెనాలి రైల్వే స్టేషన్ ప్రతిభ సర్టిఫికెట్ గెలుచుకుంది, భవన రంగం /ప్రభుత్వ భవనాల విభాగం.. గుంతకల్లురైల్వే ఆసుపత్రి ప్రతిభ సర్టిఫికెట్ గెలుచుకుంది, ఎలక్ట్రిక్ ట్రాక్టర్ ట్రైనింగ్ సెంటర్ (ఇటిటిసి), విజయవాడ ప్రతిభ సర్టిఫికేట్ గెలుచుకుంది, దక్షిణ మధ్య రైల్వే కొన్ని సంవత్సరాలుగా జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయిలో ఇంధన పరిరక్షణ అవార్డులను నిరంతరంగా అందుకుంటుంది. అనేక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్లు బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ద్వారా అందజేయబడుతున్న నేషనల్ ఎనర్జీ కన్వర్వేషన్ అవార్డులకు గత క ఒన్ని సంవత్సరాలు పాటు నిరంతరంగా ఎంపిక అవుతున్నాయి. సమర్ధవంతమైన ఎల్ఇడి విద్యుత్ లైటింగ్, ఎనర్జీ ఎఫెక్టివ్ ఇన్వర్టర్ టెప్ స్టార్ రేటెడ్ అండ్ ప్రెసిషన్ ఏసి యూనిట్లు, హెచ్‌విఎసి కంట్రోల్ అండ్‌టెంపరేచర్ మానిటరింగ్, పనిలేకుండా ఉండే సమయాల్లో ఎసి యూనిట్లను స్విచ్ ఆఫ్ చేయడం, ఎనీర్జ సేవర్స్, ఆక్యుపెన్సీ సెన్సార్లు, సోలార్ వాడకం వంటి వివిధ విద్యుత్ పరిరక్షణ చర్యలను దక్షిణ మధ్య రైల్వే నిరంతరంగా అమలు చేస్తోంది. వాటర్‌హీటింగ్ అండ్ విద్యుత్ ఉత్పత్తికి సౌర శక్తి, వాటర్ కూలర్లు /రోలింగ్ ఎగ్జామినేషన్ లైట్ల కోసం ట్రైమర్లు, లిఫ్టు అప్టిమైజేషన్, రైలు లేని సమయంలో 70 శాతం ఫ్యాన్‌లను ఆఫ్ చేయడానికి ప్లాట్‌ఫాంల మధ్య ఫ్యాన్ సరూ ్యట్‌లను విభజించడం, ఎనర్జీ ఎఫిషియెంట్ పంపుల వాడకం, స్టార్ లేబుల్ ఉన్న విద్యుత్ పరికరాల వినియోగం, సంప్రదాయ ఫ్యాన్ రెగ్యులేటర్ల స్థానంలో ఎలక్ట్రానిక్ రెగ్యులేటర్ల ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఘనత సాధించడంలో కీలక పాత్ర పోషించిన దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్‌చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్ (పిసిఇఇ), హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు డివిజన్‌లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్ల (డిఆర్ఎంలు)లను వారి సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. ఈ అవార్డులు జాతీయస్థాయిలో దక్షిణ మధ్య రైల్వేకు రావడం ఎంతో గర్వకారణమని, ఈ ప్రతిష్ఠాత్మకమైన అవార్డులు గత కొన్ని సంవత్సరాల నుంచి వరుసగా కైవసం చేసుకోవడం ఉద్యోగులలో మనోబలాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు.



లక్షల విలువగల చోరీసొత్తును, నిందితులను మీడియాకు తెలుపుతున్న రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

# నేరస్తులపై పంజా విసిరిన గుంతకల్లు రైల్వే ఎస్పీ చౌడేశ్వరి

- రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడి అరెస్టు
- రూ.13.33 లక్షల విలువగల చోరీ సొత్తు స్వాధీనం


**గుంతకల్లు రైల్వే, డిసెంబర్ 14 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే పోలీసులు జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కె.చౌడేశ్వరి, అనతికాలంలోనే తన ప్రతిభా సామర్థ్యాలను ప్రదర్శించి, రైళ్లలో చోరీలకు, నేరాలకు ప్పాలడుతున్న నింధితులపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతలు చేపట్టిన కేవలం 15 రజుల వ్యవధిలో ఇద్దరు పేరు మోసిన నింధితులను అరెస్టు చేసి వారి నుంచి రూ.13.33లక్షల రూపాయల విలువగల చోరీ సొత్తును, సామాగ్రిని స్వాధీనం చేసుకుని నింధితులిద్దరిని న్యాయస్థానం ముందు నిలబెట్టారు స్తానిక రైల్వే ఎస్పీ చౌడేశ్వరి. కన స్థానిక కార్యాలయంలో బుధవారం డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఐఆర్‌పిలు ఎన్.అశోక్‌కుమార్ (కర్నూలు), బివి నాగేష్‌బాబు(గుంతకల్లు) ఆర్‌పిఎస్ఐ జి.సురేష్‌బాబుతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. నంద్యాలకుచెందిన జి.సంతోష్, డోన్, కర్నూలు, హైదరాబాద్ మార్గంలో నిత్యం తిరిగే రైళ్లఓ సాధారణ ప్రయాణికుడిగా ప్రయాణిస్తూ, ప్రయాణికులకు చెందిన అత్యంత ఆధునికమైన, విలువైన 77 మొబైల్ ఫోన్లు, ఐదు లాప్‌ట్యాప్‌లతోపాటు, మరో తొమ్మిది విలువైన ద్విచక్ర వాహనాలను దొంగిలించి నంద్యాలలో దాచి ఉంచిన స్థలం నుంచి పంచనామా ద్వారా స్వాధీనం చేసుకున్నామన్నారు. హైదరాబాద్‌లోని, కూకట్ పల్లి, మైత్రినగర్, గ్రౌండ్ ఫ్లోర్‌లోనిప్లాట్ నెంబర్ 54లో ఉంటూ, ప్రకాశం జిల్లా, పెద్ద ఆరవీడు మండలం, బద్వేడు గ్రామానికి చెందిన బత్తుల రామకృష్ణలు కలిసి ఇరువురు విక్రయించే వారని అన్నారు. ప్రస్తుతం వీరి ద్వారా స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు విలువ రూ.13.33 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు.

సంతోష్‌పై గతంలో 13 కేసులు నమోదు అయి ఉన్నాయని, నింధితులిద్దరిని అరెస్టు చేసి డిమాండ్‌కు తరలించామన్నారు. రికవరీ చేసిన వాటిని న్యాయపరంగా వారికి అందజేస్తామని తెలిపారు. ప్రయాణికులు తమ ప్రయాణసమయంలో నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో రైల్వే ఎస్పీ కార్యాలయ సిబ్బంది, కర్నూలు జిఆర్పీ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చల్లంగా చూడమ్మా గంగమ్మ తల్లి

# శ్రీకాళహస్తిలో ఘనంగా గంగమ్మ జాతర

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 14 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసం శ్రీకాళహస్తిలో వేడుకగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఏడుగంగమ్మల జాతరను ఈ ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. అంతేకాక జాతర నిర్వహణలో దేవస్థానం కీలకంగా వ్యవహారించింది. ఈ ఏడాది శ్రీకాళహస్తీశ్వరాలయానికి ధర్మకర్తల మండలి ఉండటంతో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దార్మిక భావం కల్గిన వ్యక్తి కావటంతో జాతరలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత ముత్యాలమ్మగుడి నుంచి బయలుదేరిన ఏడు గంగమ్మలు స్థావరాలకు ఉదయం 8గంటలకుముందే చేరాయి.గతంలో స్థావరాలు చేరే సమయానికి ఉదయం 9గంటలయ్యేది. ఈ సారి సమయపాలనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. భక్తి శ్రద్దలతో సంప్రదాయ బద్దంగా నిర్వహించారు.జాతరలో ఎలాంటి విఘ్నాలు జరగకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. డివైయస్‌పి విశ్వనాధం, సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్య సారధ్యంలో పోలీసులు చక్కగా బందోబస్తు నిర్వహించారు. అయితే ట్రాపిక్‌కు, జనాలకు ఇబ్బంది లేకుండా కట్టడి విధించారు. ఎలాంటి వాహనాలను పట్టణంలోకి అనుమతి లేకుండా బైపాస్‌రోడ్డు మార్గంలో మళ్ళించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తరువాత స్థానిక ఆచార వ్యవహారాల మేరకు ఏడుగంగమ్మలు నిల్చు ఆలయం వద్ద పసుపు ముద్దలతో అమ్మవారి రూపాలను అలంకరించారు. అభిషేకం జరిపించారు. తరువాత ఏ గంగమ్మ కమిటి నిర్వాహకులో వారు పసుపు ముద్దలను నెత్తిన పెట్టుకొని స్థావరాలకు ఏకాంతంగా భక్తుల సందడి లేకుండా చేర్చుకున్నారు. అక్కడ వేసిన పందిళ్ళలో అమ్మవారి పసుపుముద్దలను ప్రతిష్టించి దీపాలు వెలిగించారు. ఇసుకేస్తే రాలనంత భక్తుల సందడి: రెండేళ్ళ పాటు కోవిడ్ నిబంధనలతో జాతరనుముక్తసరిగా నిర్వహించారు. ఈ ఏడాది జాతరను భక్తుల భాగస్వామ్యం తో నిర్వహించటంతో ఒక్క సారిగా భక్తులు తరలి వచ్చారు. మంగళవారం పట్టణంలో ఇసుకేస్తే రాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఏ గంగమ్మ వద్ద చూసినా రద్దీ కనబడింది.ఉదయం నుంచి రాత్రి వరకు దక్షిణ కైలాసంని వీధుల్లో జనం తండోపతండాలు. ఎటు చూసినా భక్తుల ఆనందోత్సాహాలు. వీధుల్లో మొక్కులు తీర్చుకునే భక్తులు. ఎప్పటికప్పుడు విధి నిర్వహణలో అధికారులు. కారణం ఏడుగంగమ్మల జాతర సంబరాలు. గతంలో కన్నా ఈ ఏడాది జాతర సంబరాలు మిన్నుముట్టాయి. ప్రతి గంగమ్మ కమిటి ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు, అలంకారాలు చేపట్టారు. బాధ్యతగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకండా ముందడుగు వేశారు.ప్రతి గంగమ్మ స్థావరం వద్ద పోలీసు గస్తీ చోటు చేసుకుంది. అంగరంగ వైభవం: శ్రీకాళహస్తి ఏడుగంగమ్మలజాతర అంగరంగవైభవంగా జరిగింది. జాతర సందర్భంగా మొక్కులు తీర్చుకొనుటకు పట్టణంలోని భక్తులేకాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి తండోపతండాలుగా కదలివచ్చారు. నెల్లూరుజిల్లా వెంకటగిరి, నాయుడుపేట, సూళ్లూరుపేట, తడ నుంచి వేలాది మంది కదలివచ్చారు. జాతరసందర్భంగా కమిటీ నిర్వాహకులు సప్పరాలు, అలంకారాల్లో పోటీలు పడి జరిపారు. దీంతో భక్తులు అమ్మవారిశోభను తిలకించేందుకు వేయికళ్లు అయినా చాలదన్నట్లు ఆకట్టుకుంది.. జాతర సందర్భంగా గతంలో కన్నా అధికసంఖ్యలో జరిగే జంతుబలి ఈ సారి కనబడలేదు. భక్తులకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికతో డివైఎస్‌పి విశ్వ నాధం, సిఐ అంజూయాదవ్ సిఐలు ఎస్ఐ లు,ట్రాపిక్ సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. ఈ ఏడాది జాతరకు అదనపు బందోబస్తును రప్పించటంతో ఒక్కొక్క గంగమ్మ స్థావరం వద్ద ఎస్ఐ స్థాయి అధికారికి బాధ్యతలు అప్పగించారు. పసుపుముద్దల సమర్పణ.. పట్టణంలోని ముత్యాలమ్మ గుడివీధిలోని తెట్టురాయికి సమీపంలోని ఏడుగంగమ్మలు నిలిచేస్థలంలో ఏడు ప్రాంతాల్లో గంగమ్మలను ఆచారం ప్రకారం నిల్పారు. ఏగుగంగమ్మల ఆలయంలో మూలవిరాట్టుకు ప్రత్యేక అలంకారాల్ని నిర్వహించారు. కుంభంచుట్టు గుమ్మడికాయల్ని ఏర్పాటుచేశారు. వాటిని ఒకే వేటులో నరికి బలిదానం చేశారు. అనంతరం అఖండహారతులిచ్చారు.



ఈసందర్భంగా కుమ్మరులు చెందిన వారు బంకమట్టిని రజకులు ముద్దలు చేసి పసుపుతో కలిపి అమ్మవారి రూపాలుగా తయారుచేశారు. ఈసందర్భంగా ఇక్కడ జాతర ఎందుకు చేయాలి? ఎలా చేయాలి? అనే అంశాలకు సంబందించి వివరించారు.తర్వాత భక్తిశ్రద్దలతో తయారుచేసిన పసుపుముద్దల చొప్పున ఇచ్చారు. వాటిని ఆయా గంగమ్మల కమిటీ నిర్వాహకులు తీసుకుని భద్రపరచారు. అమ్మవారికి ఎదురుగా అఖండదీపాన్ని వెలిగించారు. కాగా దేవస్థానం సమర్పించిన సారెను ఆలయం నుంచి అందించారు. అనంతరం వేకవజాము నాలుగు గంటల సమయంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాలు పంబజోళ్లమోత, తప్పెట్లతో గంగమ్మలను(పసుపు ముద్దలను). ముత్యా లమ్మ గుడివీధిలోగంగమ్మలుబయలుదేరే సమ యంలో మొదట ప్రతి అమ్మవారి విగ్రహం వద్ద గుమ్మడి కాయలు, టెంకాయలు కొట్టి అఖండ కర్పూరహారతులిచ్చారు.

# పాడె మోసి ఆదర్శంగా నిలిచిన రఘువీర్

**అనంతపురం, డిసెంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో** కులమతాలకు అతీతంగా ఏ మాత్రం వారసత్వం లేకున్నా మానవియతతో పాడె మోసి ఒ అడుగు ముందుకు వేసి మాజీ మంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు డా.రఘువీరారెడ్డి ఆదర్శంగా నిలిచారు. పేగు బంధం లేకపోయినా ఆయనతో ఉన్న సాన్నిహిత్యం పెంచుకున్న బంధం నైతిక విలువలకు విలువనిచ్చి వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు గంగవరం ఆంజినేయులు మృతదేహాన్ని స్వయానా రఘువీరారెడ్డి బుజస్కందాల మీద ఖననం చేయడం కోసం మోసుకెళ్లడం విశేషం. వివరాల్లోకి వెళితే.. నియోజకవర్గ వాల్మీకి సంఘం గౌరవ అధ్యక్షులు వయోభారం వేరసి దీర్ఘకాలిక రోగ రుగ్మతల సమస్యతో జీవన్మరణం పోరాటంచేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు గత కొంత కాలంగా వైద్య చికిత్స కోసం కర్ణాటక రాష్ట్రం జిల్లా కేంద్రం తుమకూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్సలు చేయిస్తూ వచ్చారు. అయితే మంగళవారం మధ్యాహ్నం ఆయన ఆరోగ్య పరిస్థితి వికటించి వైద్య చికిత్సలకు శరీరం సహకరించకపోవడంతో తుది శ్వాస విడిచారు. ఈ నేపథ్యంలో భాగంగా కుటుంబ సభ్యులు ఆయన మృతదేహాన్ని మడకశిరకు తరలించి ప్రజల సందర్శనార్థం స్వగృహంలో అందుబాటులో ఉంచారు. బుధవారం ఖననం చేయడంలో నిమగ్నమై



ఉండగా ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి వారి ఇంటి వద్దకు వచ్చి మృతదేహంకు పూలమాల వేసి కన్నీళ్ల పర్యంతంతో నివాళులు అర్పించారు. గతంలో మడకశిర ప్రాంత అభివృద్ధి విషయంలోఆయన తనతో చూపించిన చొరవను గుర్తు చేసుకుంటూ శోకసంద్రంలో మునిగిపోయారు. తదనంతరం ఆయన స్వహస్తాలతో ఆంజినేయులు మృతదేహాన్ని వారి కుటుంబ సభ్యులతో కలిసి ఖననంలో పాల్గొన్నారు.



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్ పట్టేటి

# కేరళ సామాజిక తత్వవేత్త నారాయణ గురు జీవితం అందరికీ ఆదర్శం

## ఎఎన్‌యు విసి రాజశేఖర్ పట్టేటి

**ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయం, డిసెంబర్ 14, ప్రభాతవార్త :** కేరళ సామాజికి తత్వవేత్త నారాయణ గురు జీవితం అందరికీ ఆదర్శనీయమని ఆచార్య నాగారు ్జన యూని వర్సిటీ వైస్ చాన ్సలర్ ఆచార ్య రాజేశేఖర్ పేర్కొన్నారు.బుధవారం వైస్ చాన్సలర్ చాంబర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్-జాషువా - ఫూలే - పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ ముద్రించిన నారాయణ గురు పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విసి మాట్లా డుతూ నారాయణ గురు కుల అసమానతలపై రాజీలేని పోరాటం చేశారని తెలిపారు.నారాయణ గురు పుస్తకాలు ఆవిష్కరిచండం తనకెంతో సంతోషంగా ఉందన్నారు.

భారతీయ సామాజిక తత్వవేత్తల రచనలు మరిన్ని ముద్రించాలని ఆకాంక్షించారు. విద్యార్థి, యువజన, మేధావులు అంశంపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్- జాషువా,ఫూలే-పెరియార్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్,ఉపాధ్యక్షులు కడియం జేమ్స్,ప్రధాన కార్యదర్శి శ్యాంబాబు,డీన్ సిడిసి ఆచార్య మధుబాబు,ఐఎస్‌సీ డైరెక్టర్ ఆచార్య చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడవులను పర్యాటక సందర్శనా క్షేత్రాలుగా మారుస్తాం

## మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

- తిరుపతి, విశాఖ జూ పార్క్‌ల అభివృద్ధి, అటవీశాఖపై సమీక్ష
- ప్రజలను ఆకర్షించే జంతువులను తీసుకువస్తాం
- దేశం లోని ఇతర జూ పార్క్‌లతో జంతువుల ఎక్ఛేంజ్

**విజయవాడ,డిసెంబరు14,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలోని జూ పార్క్‌లను మరింత అభివృద్ధి చేసేందుకవసరమైన ప్రణాళికలను సిద్దం చేయాలని అటవీశాఖ అధికారులను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశించారు. సచివాలయంలో బుధవారం అటవీశాఖపై జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ సందర్శకులను మరింతగా ఆకర్షించేలా తిరుపతి,విశాఖ జూపార్క్‌లను తీర్చిదిద్దాలని కోరారు. దేశం లోని పలు జంవతు సందర్శనశాలల్లో అదనంగా ఉన్న జంతువులను తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మన వద్ద ఎక్కువ సంఖ్యలో ఉన్న జంతువులను ఇతర జూలకు ఇచ్చి,వారి వద్ద ఉన్న జంతువులను మనం తెచ్చుకొనే విధానం ఉందని, దీనిపై అధికారులు కసరత్తు చేయాలని కోరారు. అలాగే జామ్‌నగర్ లోని ప్రైవేటు జూలో ఉన్న జంతువులను కూడ ఎక్సేంజ్,లేదా కొనుగోలు ద్వారా కూడ సమీకరించుకోవచ్చని సూచించారు. దీనిపై వన్యప్రాణి విభాగం అధికారులు డిపిఆర్‌లు సిద్దం చేయాలని నిర్థిష్ట సమయం లోగా వాటిని అమలు లోకి తీసుకురావాలని ఆదేశించారు. తిరుపతిలో కపిలతీర్థం నుండి జూ పార్క్ వరకు మెమో ట్రైన్‌ను ఏర్పాటు చేయడం ద్వారా జూ పార్క్‌కు సందర్శకుల సంఖ్య పెరిగేలా చేయచ్చన్నారు. వివిధ పరిశ్రమ నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా సహకారాన్ని పొందాలన్నారు.తిరుపతి జూ పార్క్‌లో వైట్ టైగర్ సఫారీపై ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో అటవీ శాఖ నర్సరీల ద్వారా మేలుజాతి మొక్కలను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. తిరుపతి,రాజమండ్రి లోని రీసెర్చ్ సెంటర్ల ద్వారా అధిక ఫలసాయం,కలపను అందించే మేలు జాతి మొక్కలను అభివృద్ధి చేయాలన్నారు. తిరుపతి లోని బయోట్రిమ్ ద్వారా ఎర్రచందనంపై పరిశోధనలు చేసి,మేలు జాతి మొక్కలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రైతుల నుండి ఎర్రచందనంపై డిమాండ్ ఎక్కువగా ఉందని, ప్రైవేటు నర్సరీలు ఎక్కువ రేట్లకు మొక్కలను విక్రయిస్తున్నాయన్నారు. అటవీ శాఖ నర్సరీల ద్వారా అందుబాటు ధరలోనే ఎర్రచందనం మొక్కలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే వెదురు,జీడిమామ ఇడి,నేరేడు,ఉసిరి,చింత,యూకలిప్టస్ వంటి మొక్కలను నర్సరీల ద్వారా అందిస్తున్నామని వీటిలో కూడ మరింత మేలైన జాతులను అభివృద్ధి చేయాలని సూచించారు. రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ కొత్తగా అవటీ అధికారుల శిక్షణకు అకాడమీని ఏర్పాటు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ అకాడమీ ద్వారా అటవీశాఖ ఉద్యోగులు,అధికారుల్లో వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చాల్సి ఉందని, అకాడమీకి అవసరమైన చేయూతనందిస్తామని తెలిపారు. రాష్ట్రంలో అంతరించి పోతున్న అరుదైన జీవ జంతుజాలాన్ని పరిరక్షించుకునేందుకు బయోడైవర్సిటీ బోర్డ్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న నగరవనాల్లో అరుదైన మొక్కల పెంపకం కోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అటవీశాఖతో సమన్వయం చేసుకుంటూ జీవవైవిధ్య పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవాలని బోర్డ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఛీఫ్ సెక్రటరీ నీరబ్‌కుమార్ ప్రసాద్,అటవీ దళాల అధిపతి వై.మధుసూధనరెడ్డి,డాక్టర్ బిఎంకె రెడ్డి(ఎపి బయో డైవర్సీ చైర్మన్),ఇఎస్ఎఫ్ అండ్ టి స్పెషల్ సెక్రటరీ చలపతిరావు, వన్యప్రాణి విభాగం అడిషనల్ పిసిపిఎఫ్ శాంతిప్రియా పాండే తదితరులు పాల్గొన్నారు.



బియ్యాన్ని పరిశీలిస్తున్న యంపిడిఓ లక్ష్మప్ప

## మధ్యాహ్న భోజనం తిని 14 మంది విద్యార్థులకు అస్వస్థత

**పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని తల్లిదండ్రుల ఆందోళన**

**తీరుమారకుంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్న యంపిడిఓ**

**పెద్దేముల్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చుచేస్తున్నా సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా ఆయా పాఠశాలల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. పెద్దేముల్ మండలంలోని మంబాపూర్ జిల్లాపరిషత్ పాఠశాలలో 481 మంది విద్యార్థులు, 18 మంది ఉపాధ్యాయులు, 6గురు మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఉన్నారు. అయితే మంగళవారం మధ్యాహ్న భోజనం తిన్న తరువాత రెగొండి, రుక్మాపూర్, మంబాపూర్ గ్రామాలకు చెందిన 14 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయాన్ని వారి తల్లిదండ్రులకు తెలపగా ఆసుపత్రికి వెళ్ళించి వైద్యం అందించారు. గతంలో కూడా రెండు, మూడు పర్యాయాలు ఇలానే జరిగిందని, పలుమార్లు విన్నవించిన తమను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. విషయాన్ని తెలుసుకున్న యంపిడిఓ లక్ష్మప్ప బుధవారం పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యంలో పురుగులు ఉన్న అలాగే వండుతున్నారని, ఉడికీ ఉడకని అన్నంతోపాటు నీళ్లచారు, కుళ్లిపోయిన తాగు నీటిని అందిస్తున్నారని విద్యార్థులు తెలిపారు. టాయిలెట్స్ లో నీటి సరఫరా లేక కంపు కొడుతున్నాయని ఏకరువు పెట్టారు. ఈ సందర్భంగా యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని, లేనియెడల ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. టాయిలెట్స్ కు నీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాలలో పరిశుభ్రత లేకపోవడంతో అసంతృప్తిని వ్యక్తంచేస్తూ పంచాయతీ కార్మికులతో శుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని కార్యదర్శి సంజయ్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యంపిఓ సుష్మ, ఉపాధి హామీ ఏపిఓ లక్ష్మి, సర్పంచ్ ఆర్.శ్రావణ్, హెచ్ఎం రాములు, ఎస్ఎంసి చైర్మన్ మర్పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఎటిఎంల నుంచి నగదు కాజేస్తూ బ్యాంకులకు టోకరా

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన ముగ్గురు కేడీలు

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** ఇప్పటి వరకు ఎటిఎంలను దోచుకునే దొంగల గురించే విన్నాం, చూశాం. దీనికి భిన్నంగా ఎటిఎంల నుంచి తమ ఎటిఎం కార్డుల ద్వారా నగదు తీసుకుంటూ, ఇదే సమయంలో ఎటిఎం యంత్రాలను తాత్కాలికంగా పనిచేయకుండా చేస్తూ అమాయకులుగా నటిస్తూ బ్యాంకులకు టోకరా వేస్తున్న ఓ ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా జంట నగరాలు, శివార్లలో నాలుగు నెలలుగా పలుచోట్ల ఈ తరహా నేరాలకు పాల్పడగా, దీనిపై యాక్సిస్, ఎస్‌బిఐ బ్యాంకుల నుంచి అందిన ఫిర్యాదులపై రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు పక్కాగా వ్యవహరించి ముగ్గురు నేరగాళ్లను కటకటాల్లోకి నెట్టారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 18 వేల రూపాయల నగదుతో పాటు, కొన్ని బంగారు గాజులను, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) విక్రంసింగ్ మాన్ దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని మారేడ్‌పల్లి, బోయిన్‌పల్లి, శివార్లలోని శామీర్ పేట్, పేట్ బషీరాబాద్, అల్వాల్ పరిధుల్లో ఎటిఎంల నుంచి కొందరు వ్యక్తులు నగదు డ్రా చేసినట్లుగా బ్యాంకు రికార్డుల్లో వున్నా, ఇదే సమయంలో వారు తమకు నగదు అందలేదని చెబుతుండడంతో ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకుల అధికారులకు వరుసగా ఫిర్యాదులు అందాయి. దీనిపై బ్యాంకు అధికారులు అంతర్గతంగా విచారించగా ఎటిఎంలలోని యంత్రాల ద్వారా నగదు వెళ్లినట్లు మొదట రికార్డు అవుతున్నా ఆ తరువాత నగదు వెళ్లకుండా యంత్రంలో లోపం వున్నట్లు మరోసారి రికార్డు అయినట్లుగావుంది. దీనిపై అనుమానం వచ్చిన ఎస్‌బిఐ, యాక్సిస్ బ్యాంకు అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ గోల్‌మాల్‌పై విచారించేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలో దిగగా సంచలన విషయాలు వెలుగు చూశాయి. శివార్లలోని చందానగర్‌కు చెందిన సయ్యద్ ఉర్ రహమాన్ (34) అనే అరబిక్ టీచర్ (ఇతని స్వస్థలం యుపి కాగా కొన్నేళ్ల క్రితం ముంబాయికి వలసవెళ్లి కొంతకాలంగా చందానగర్‌లో వుంటున్నాడు)తో పాటు శివార్లలోని జవహర్ నగర్‌కు చెందిన మహమ్మద్ సాను అలియాస్ సుల్తాన్ (21), అదే ప్రాంతంలోని షేక్ మహబూబ్ అలియాస్ మౌలానా (29)లు ఒక ముఠాగా ఏర్పడి ఈ నేరాలకు పాల్పడుతున్నట్లు తేలింది. ఈ ముగ్గురు మొదట పలు బ్యాంకుల్లో ఖాతాలు తెరిచి ఇందులో 50 వేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు వుండేలా చూస్తున్నారు. అనంతరం ఈ నగదును ఎటిఎం కార్డుల ద్వారా పాతకాలం ఎటిఎం యంత్రాల నుంచి కాజేస్తూ ఇదే సమయంలో నగదు బయటకు వచ్చే సమయంలో ఎటిఎం యంత్రాలను కొన్ని క్షణాల పాటు స్తంభింప చేస్తున్నారు. దీంతో ఎటిఎం యంత్రాల నుంచి నగదు బయటకు వచ్చినా ఎర్రర్ కారణంగా వీరి ఖాతాల నుంచి డబ్బులు వచ్చినట్లుగా రికార్డు అవడం లేదు. ఈ కేటుగాళ్లు ఎటిఎం యంత్రాలలో మోసాలకు పాల్పడిన ప్రతిసారి బ్యాంకు అధికారులకు ఫోన్లు చేస్తూ తమ లావాదేవీలు ఎర్రర్ కారణంగా స్తంభించాయని, అయితే తమ ఖాతాల నుంచి నగదు వచ్చినట్లుగా కనిపిస్తుందని, వీటిని వెంటనే సర్దుబాటు చేయాలని కోరుతుంటారు. కొన్నిసార్లు ఎటిఎం యంత్రాలలో ఈ తరహా సమస్యలు తలెత్తుతుండడంతో ఇది నిజమని నమ్ముతున్న బ్యాంకు అధికారులు ఈ ముగ్గురు మోసగాళ్లు చెప్పినట్లుగా లక్షలాది రూపాయలను వారి ఖాతాల్లో జమచేశారు. దీని తరువాత ఈ నగదును కూడా కేటుగాళ్లు కాజేస్తున్నారు. ఈ తరహా ఘటనలు వరుసగా జరుగుతుండడంతో దీనిపై అనుమానం వచ్చిన యాక్సిస్, ఎస్‌బిఐ అధికారుల ఫిర్యాదుతో రంగంలో దిగిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు మొత్తం వ్యవహారాన్ని రట్టు చేశారు. ఈ ముఠా కదలికలపై నిఘా వుంచిన ఉత్తర మండల టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి నేతృత్వంలోని పోలీసు బృందం పక్కాగా వ్యవహరించి బుధవారం ఉదయం ముగ్గురిని అరెస్టు చేసింది. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి లక్షా 18 వేల రూపాయల నగదుతో పాటు, కొన్ని బంగారు గాజులను, ఐదు సెల్‌ఫోన్లను జప్తు చేశారు. కాగా ఈ ముఠా గడచిన నాలుగు నెలలుగా హైదరాబాద్‌లో 80 వేల రూపాయల వరకు కాజేసిందని తేలింది. అంతకు ముందు మరికొన్నిచోట్ల ఏడు లక్షల రూపాయలకు పైగా కాజేసింది. ఇలా కాజేసిన నగదుతో పాటు, నగలను కొనడంతో పాటు సహచరులకు కొంత డబ్బులు ఇచ్చినట్లు తేలింది. అంతకు ముందు ఈ ముఠా ముంబాయిలో 13 చోట్ల ఈ తరహా నేరాలకు పాల్పడి 15 నుంచి 20 లక్షల రూపాయల వరకు నగదును కాజేసిందని పోలీసులు భావిస్తున్నారు. దీనిపై విచారణ సాగుతోంది. ఈ ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



నేరగాళ్ల నుంచి జప్తు చేసిన వస్తువులను మీడియాకు చూపుతున్న నగర అదనపు కొత్వాల్ (శాంతి భద్రతలు) విక్రం సింగ్ మాన్. చిత్రంలో టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులున్నారు.

## స్పష్టతరాని ఎంవిఐ పోస్టుల భర్తీ

**రవాణా శాఖ అధికారుల ఉదాసీనత**

**మహిళా అభ్యర్థుల డ్రైవింగ్ లైసెన్స్ పై వీడని సందిగ్ధం**

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణరవాణా శాఖలోని అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవిఐ) పోస్టుల భర్తీపై ఇంకా స్పష్టత రాలేదు. రవాణాశాఖ అధికారుల్లో కదలిక లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా రవాణా శాఖలో 113 అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు 5 నెలల క్రితం ఉద్యోగ ప్రకటన విడుదల చేసింది. వీటిలో 41 పోస్టులను మహిళలకు కేటాయించారు. మహిళలకు హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు ఉండాలనే నిబంధనను ముందుగా చెప్పకపోవడం వివాదాస్పదమైంది. హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు విషయంలో మహిళా అభ్యర్థుల నుండి వ్యతిరేక రావడంతో సెప్టెంబర్ నెలలో ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేశారు. 2015 సంవత్సరంలో అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులకు ఈ హెవీ డ్రైవింగ్ లైసెన్స్ నిబంధన లేదు. అప్పట్లో మహిళా అభ్యర్తులు లైట్ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని స్పష్టంగా పేర్కొంది. దీంతో పాటు, సర్వీసులో చేరి రెండేళ్లలోగా హెవీ మోటారు వాహన లైసెన్సు సాధించాలనే నిబంధన పెట్టింది. అయితే ఈ సారి మాత్రం నేరుగా హెవీ మోటారు వెహికల్ డ్రైవింగ్ లైసెన్సు అడగటం ఏమిటని మహిళా అభ్యర్థులు రవాణా శాఖ కమిషనర్‌ను నిలదీశారు. దీంతో మహిళా అభ్యర్థుల సందేహాలపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోరినప్పటికి ఇంత వరకూ రవాణా శాఖ అధికారుల్లో కదలిక లేకపోవడంతో మహిళాఅభ్యర్థులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క నాలుగేళ్ల నుండి ఈ అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టుల కోసం మెకానికల్ ఇంజినీరు తదితర ఉద్యోగార్థులు ఎదురు చూస్తున్నారు. రవాణా శాఖ అధికారులు చేస్తున్న కాలయాపనతో కొందరికి గరిష్ట వయోపరిమితి దాటిపోతోందని ఆందోళన చెందుతున్నారు. గతనాలుగు నెలలుగా రవాణా శాఖ అధికారులను కలిసి విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



బుధవారం ఢిల్లీలో జరిగిన ధర్నాలో అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య సిపిఐ నేత రాజా, గుజ్జకృష్ణ, ఆళ్ల రామకృష్ణ తదితరులు

## కేంద్ర ప్రభుత్వం బిసి వ్యతిరేక వైఖరి మార్చుకోవాలి

**పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టుకపోతే దేశవ్యాప్తంగా తిరుగుబాటు**

**జంతర్ మంతర్ వద్ద ధర్నాలో ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్, డిసెంబరు 14,ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసివ్యతిరేఖ వైఖరి మార్చుకుని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ బిసిసంక్షేమసంఘం జాతీయ నాయకులు గుజ్జకృష్ణ, ఆళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ చేపట్టి అనంతరం జంతర్‌మంతర్‌వద్ద ధర్నా నిర్వహించారు. ఈధర్నాలకు ఎంపి.ఆఆర్‌కృష్ణయ్య, సిపిఐనేత రాజాలు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టి చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకోకపోతే దేశంలో తిరుగుబాటు జరుగుతుందని హెచ్చరించారు. దేశంలోని 75కోట్లమంది బిసిలకు ఇంతవరకు ప్రజాస్వామ్య వాటా లభించలేదని బిసిలను బిచ్చగాళ్లను చేశారని విమర్శించారు. పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టేవరకు బిసి ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా విస్తరింపజేస్తామన్నారు.సిపిఐ నేత రాజా మాట్లాడుతూ బిసిలకు చట్టసభల్లో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం లభిస్తుందన్నారు. అలాగే కేంద్రప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు.బిసిలందరూ రాజకీయాలకు అతీతంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈధర్నాలో జాతీయ కన్వీనర్ గుజజకృష్ణ, ఆళ్ల రామకృష్ణ, లాల్‌కృష్ణ,నీల వెంకటేష్, భూపేష్‌సాగర్, వరప్రసాద్, సి.రాజేందర్, అనంతయ్య, వేముల రామకృష్ణ, లక్ష్మీ నారాయణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## యాదగిరి క్షేత్రంలో చాపర్‌కు పూజలు

**యాదగిరిగుట్ట డిసెంబరు 14 ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం చాపర్‌కు పూజలు నిర్వహించడంతో ప్రత్యేకత సంతరించుకుంది. ప్రయివేట్ సంస్థలకు చెందిన ప్రయివేట్ చాపర్‌కు యాదగిరిగుట్ట క్షేత్రంలోని పెద్దగుట్టపైగల హెలిపాడ్ వద్ద ప్రత్యేక వాహన పూజ నిర్వహించారు. ఈ పూజలో బోయినపల్లి శ్రీనివాసరావు, మహారాష్ట్ర మాజీ గవర్నర్, కేంద్రమాజీమంత్రి సిహెచ్.విద్యాసాగర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. అంతకుముందు యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మైలార్‌దేవుపల్లిలో కలుషిత నీరుతాగి ఇరువురు మృతి

**పరిశుభ్రమైన నీటినే సరఫరా చేశాం: జలమండలి అధికారులు**

**హైదరాబాద్ (చార్మినార్) డిసెంబరు 14ప్రభాతవార్త :** కలుషిత జలాలు తాగి ఇద్దరు మృతి చెందిన సంఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.మొగల్స్ కాలనీకి చెందిన ఇద్దరు వ్యక్తులతో పాటు మరో నలుగురు చిన్నారులు ఒక్కసారిగా అస్వస్థతకు గురియ్యారు.బిహార్‌కు చెందిన మహ్మద్ కైసర్ (28) లేబర్‌గా పని చేస్తూ తేనేను అమ్ముతూ భార్య,పిల్లలతో కలిసి మొగల్స్ కాలనీలో నివాసం ఉంటున్నాడు.కాగా ఆఫ్రిన్ సుల్తానా భర్త ముగ్గురు పిల్లలతో కలిసి మొగల్స్ కాలనీలో ఉంటున్నది.కాగా ఆస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఎండి ఖైసర్,ఆఫ్రిన్ సుల్తానాలు మృతి చెందగా,మరో నలుగురు చిన్నారులు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.త్రాగు నీటి నల్లాల్లో సరఫరా అవుతున్న నీటిని తాగి ఎండి ఖైసర్,ఆఫ్రిన్ సుల్తానాలు చని పోయారని మృతుల కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.కాగా మైలార్‌దేవుపల్లిలో సరఫరా అయిన మంచి నీరు సురక్షితమైనదేనని,మంచి నీటి సరఫరాలో ఎలాంటి కలుషితం జరగలేదని,పరి శుభ్రమైన మంచినీటిని సరఫరా చేస్తున్నామని జలమండలి అధికారులు వెల్లడించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్ట పరిహారాన్ని చెల్లించాలని మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. పుకార్లు వ్యాప్తి చేసిన వ్యక్తులపై పోలీసు కేసు నమోదు చేయాలని జల మండలి అధికారులు యోచిస్తు న్నారు. ఈ విషయాన్ని మైలార్‌దేవుపల్లి పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మధును సంప్రదించగా పోలీస్ స్టేషన్‌లో ఎటువంటి కేసు నమోదు కాలేదని తెలిపారు.



చని పోయిన మహ్మద్ కైసర్, ఆఫ్రిన్ సుల్తానా (ఫైల్)

## కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల ఫైల్ వెనక్కి సమగ్ర వివరాలు పంపాలన్న కేంద్రం

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం పంపించిన కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాకు సంబంధించిన ఫైలును కేంద్రం వెనక్కి పంపించింది. సమగ్రంగా సమాచారంతో జాబితాను సమర్పించాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఆ ఫైలును రాష్ట్ర ప్రభుత్వానికి తిప్పి పంపించింది. కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల జాబితాలో వివరాలు సక్రమంగా లేవని స్పష్టం చేసింది. కన్ఫర్డ్ ఐపీఎస్‌లు, ఐఏఎస్‌ల జాబితాకు సంబంధించి ఎంపిక విషయంలో సరైన పద్ధతి పాటించ లేదని అభ్యంతరం వ్యక్తం చేసింది. జాబితాలోని అధికారుల సర్వీసు, సీనియార్టీ, వారిపై ఉన్నటువంటి రిమార్కులు తదితర వివరాలతో కూడిన పూర్తి సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించింది. నప్రధానంగా కన్ఫర్డ్ ఐపీఎస్‌ల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పంపిన జాబితాలో కొన్ని కేసుల్లో ఉన్న వారి పేర్లను పంపించడంపై తప్పుపట్టినట్లు తెలియవచ్చింది. యూపీఎస్సీకి పంపిన జాబితాలో కన్ఫర్డ్ ఐఏఎస్, ఐపీఎస్‌ల అధికారులు ఏ సంవత్సరం నియామకం జరిగింది, ఏ ఏ హోదాల్లో ఎక్కడెక్కడ పనిచేశారు, వారి పదవీ బాధ్యతల్లో ఏ మేరకు సీనియార్టీ ఉంది, వారి సర్వీసు రికార్డుల్లో ఏమైనా ఆరోపణలు, కేసులు ఎదుర్కొన్నారా, విజిలెన్స్, ఏసీబీ, ఐటీ తదితర కేసులు ఎమైనా ఉన్నాయా వంటి వివరాల్లో కొన్ని అంశాలకు సంబంధించిన సమాచారాన్ని పంపకపోవడాన్ని యూపీఎస్సీ సీరియస్‌గా తీసుకున్నటున సమాచారం.

## బిజెపి భరోసా యాత్రలో ఇరువర్గాల దాడులు

**పార్టీ జిల్లా అధ్యక్షుడికి గాయాలు**

**జహీరాబాద్/ఝరాసంగం, డిసెంబరు 14, ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న బిజెపి భరోసా యాత్ర సందర్భంగా పార్టీలోని ఇరు వర్గాలు దాడులు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలోని బర్దీపూర్ గ్రామంలో బుధవారం బిజెపి బరోసా యాత్రను నిర్వహించారు. ప్రజా గోస సభలో పార్టీకి చెందిన ఇరువర్గాల నాయకుల మధ్య పార్టీకి సంబంధించిన విషయమై మాటా మాటా పెరిగి దాడుల కాడికి చేరుకుంది. ఇరువర్గాల దాడిలో పార్టీ జిల్లా అధ్యక్షులు నరేందర్‌రెడ్డిత సహా రాష్ట్ర నాయకులు జంగంగోపి, ఇటీవల పార్టీలో చేరిన చంతల్‌ఘట్ సుదీర్‌కుమార్‌లకు తీవ్రంగా గాయాలయ్యాయి. గాయాలకు గురైన నాయకులను సంగారెడ్డి, జహీరాబాద్ ఆస్పత్రులకు తరలించారు. ఇరువర్గాలు ఝరాసంగం పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసినట్లు ఝరాసంగం ఎస్ఐ రాజేందర్‌రెడ్డి తెలిపారు.



బర్దీపూర్‌లో బిజెపి నాయకులు దాడులు చేసుకుంటున్న దృశ్యం

## ఇంధన పరిరక్షణలో రెడ్కోకు జాతీయ అవార్డు

**హైదరాబాద్, డిసెంబరు 14, ప్రభాతవార్త:** ఇంధన పరిరక్షణ రంగంలో చేస్తున్న కృషికి గాను తెలంగాణ పునరుత్పాదక ఇంధన సంస్థ (రెడ్కో) జాతీయ అవార్డుకు ఎంపికైంది. 32వ జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల్లో భాగంగా ఢిల్లీలో బుధవారం ఈ అవార్డును కేంద్ర మంత్రి రాజ్‌కుమార్‌సింగ్ చేతుల మీదుగా రెడ్కో ఛైర్మన్ సతీష్‌రెడ్డి అందుకున్నారు. దీన్ని పురస్కరించుకుని ఛైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాల వినియోగాన్ని తగ్గించేందుకు పలు చర్యలు చేపట్టామన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్‌ను మున్సిపల్ చట్టంలో చేర్చామని తెలిపారు. విద్యుత్ వినియోగాన్ని తగ్గించేలా భవన నిర్మాణ దశ నుండే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వ్యవసాయంలో నాసిరకం మోటార్ల స్థానంలో స్టార్ రేటెడ్ మోటార్ల ఏర్పాటుకు ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు.

# టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన బందిపోటు దొంగల ముఠా

**● నగల వ్యాపారులే టార్గెట్‌గా స్కెచ్ ● రూ. 88లక్షల చోరీ సొత్తు, ఎనిమిది లక్షల రూపాయల నగదు జప్తు**

**హైదరాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:** జంట నగరాలలోని వేరు వేరు ప్రాంతాలలో కొన్ని రోజుల వ్యవధిలో జరిగిన దారిదోపిడి ఘటనలపై మిస్టరీ వీడింది. ఈ నేరాలకు పాల్పడిన బందిపోటు దొంగలను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీరి వద్ద నుంచి 88 లక్షల రూపాయల చోరీ సొత్తును జప్తు చే శారు. నగర అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్ర తలు) విక్రం సింగ్ మాన్ దీనికి సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని జహనూమా ప్రాంతానికి చెందిన సయ్యద్ సయ్యద్ హుస్సేన్ అలియాస్ లాంబా హుస్సేన్ (37) వృత్తిరీత్యా డ్రైవర్. అయితే ప్రవృత్తిరీత్యా ఓ బందిపోటు దొంగ. 15 ఏళ్లుగా నేరాలు చేయడమే అలవాటుగా మార్చుకున్న ఇతను అనేక మార్లు జైలుకు వెళ్లడంతో పాటు కొన్ని కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించాడు. ఒకసారి ఇతనిపై పిడి అమలం య్యింది. అయితే ఇతను రెండేళ్ల క్రితం జైలు నుంచి విడుదలై సొంతంగా ఒక బందిపోటు ముఠాను ఏర్పాటు చేసి జంట నగరాలలో దారిదోపిడీలకు పక్కాగా స్కె చ్‌వేసి అమలు చేయసాగాడు. నగరంలో నగల వ్యాపారాలు చేసే వారిని టార్గెట్ చేసి, వారి రాకపోకల సమయాలను తెలుసుకుని పక్కాగా స్కెచ్ వేసి దానిని అమలు చేయడంలో ఇతగాడు దిట్టగా పేరొందాడు. ఇతని ముఠాలో జహనూమాకు చెందిన షేక్ సలీం అలియాస్ జబా (32) (ఇతను మోటార్ సైకిల్ రైడర్‌గా వుంటాడు), మ రో అనుచరుడు అహదుద్దీన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు), అత్తాపూర్‌లోని పాండు రంగా నగర్‌కు చెందిన అవారు బాలకృష్ణ అలియాస్ కిషన్, ఊరఫ్ హాజం (45) (ఇ తను కూడా ముఠాలో కీలక వ్యక్తి. వ్యూహం అమలు చేయడం, చోరీ సొత్తును విక్రయించడం ఇతను చేస్తుంటాడు), పాతబస్తీలోని లాల్‌దర్వాజకు చెందిన సయ్యద్ ముబషిర్ హుస్సేన్ అలియాస్ ముజ్జు (30) (ఇతను నేరాలు అమలు చేయడంలో సహకరించే వాడు. నేరాల తరువాత సలీంకు ఆశ్రయం ఇచ్చేవాడు), నవాబ్ సాబ్‌కుంటకు చెందిన మహమ్మద్ గౌస్ పాషా అలియాస్ గౌస్ (34) ( ఇతను లాంబా హుస్సేన్‌కు సహాయం అందించడంతో పాటు అతని డ్రైవర్‌గా వుంటాడు.). ఈ ముఠాలోని లాంబా హుస్సేన్, షేక్ సలీం, మహమ్మద్ అహదుద్దీన్ గత అక్టోబర్ మూడవ తేదీన మహేంద్రహిల్స్‌లో ఒక సంస్థ నుంచి ఓ నగల వ్యాపారి పెద్ద మొత్తంలో వెండి నగలను కొనుగోలు చేసి బషీర్‌బాగ్ ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై బైక్‌పై వెళుతుండగా దాడిచేసి అతని వద్ద నుంచి వెండి నగలను దోచుకుంది. దీని తరువాత గత నెల 22వ తేదీన జూబ్లీహిల్స్‌లో బైక్‌పై వెళుతున్న మరో వ్యక్తిపై ఇదే ముఠా దాడిచేసి అతని వద్ద వున్న బ్యాగ్‌ను దోచుకుంది. అయితే అందులో కేవ లం తాళాలు మాత్రమే వుండడంతో దొంగలు నిరాశచెందారు. దీని తరువాత గత నెల 24వ తేదీన హిమాయత్‌నగర్‌లో మోటార్ సైకిలిస్టు జితేందర్ శర్మపై దాడిచేసిన ఈ ముఠా సభ్యులు అతని కళ్లలో కారం చల్లి బ్యాగును లాక్కొని పారిపోయారు. ఈ ఘటనలో వజ్రాల నగలతో పాటు ఇంకొన్ని నగలువున్నాయి. దీని తరువాత ఈ నెలఐదవ తేదీన రాంగోపాల్‌పేట్ పరిధిలో పవన్ కుమార్ అనే నగలవ్యాపారి మోటార్ సైకిల్‌పై వెళుతుండగా అతని కళ్లలో కారం చల్లి చేతిలో వున్న నగల సంచిని లాక్కొని పారిపోయింది.

కాగా వరుసగా కొన్ని రోజుల వ్యవధిలో నగరంలో జరిగిన దారిదోపిడీలు సంచలనం రేప డంతో దీనిపై నిఘా వుంచిన సెంట్రల్, నార్త్ జోన్ల టాస్క్ ఫోర్స్ పోలీసు బృందాలు ఈ నేరాలకు పాల్పడుతున్నది లాంబా హుస్సేన్ ముఠాగా గుర్తించాయి. ఈ ముఠాలోని అహదుద్దీన్ మినహా మిగతా ఐదుగురిరి బుధవారం అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి నేరాలకు పాల్పడే సమయంలో వాడిన ఐదు ద్విచక్ర వాహనాలు, ఒక కత్తి, మరో కట్టర్, కారం పొడి ప్యాకెట్ ఐదు ఘటనల్లో దోపిడికి గురైన 88 లక్షల రూపాయల చోరీసొత్తును, ఎనిమిది లక్షల రూపా యల నగదును జప్తు చేశారు. ఇదే సమయంలో వీ రిపై గతంలో వున్న రెండు కేసులకు సంబంధించిన వారంట్లను అ మలు చేశారు. బందిపోటు దొంగల ముఠాను పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులను అదనపు కొత్వాల్ విక్రం సింగ్ మాన్ అభినందించారు. ఈ సమావేశంలో సిసిఎస్ జాయింట్ సిపి డాక్టర్ గజారావు భూపాల్, టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం బందిపోటు దొంగల అరెస్టు వివరాలను వెల్లడిస్తున్న శాంతి భద్రతల అదనపు పోలీసు కమిషనర్ విక్రం సింగ్ మాన్. చిత్రంలో టా స్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు తదితరులున్నారు.

## వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందకుండా కెసిఆర్ ప్రభుత్వం కుట్ర

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**

**హైదరాబాద్, డిసెంబరు 14 ప్రభాతవార్త:** తెలంగాణ చారిత్రక, వారసత్వ సంపదను భవిష్యత్తు తరాలకు అందకుండా కెసిఆర్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ధ్వజమెత్తారు. ఈమేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మొత్తానికి సేవలం దించిన చారిత్రాత్మక పాత కలెక్టరేట్ భవనాన్ని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పేరుతో కూల్చాలి అనుకోవడం తీవ్ర విచారణకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పాత కలెక్టర్ భవనం స్వల్ప మరమత్తులతో విభజిత చిన్న జిల్లాకు ఉపయోపడే రీతీలోనే ఉన్న కేవలం కల్వకుంట్ల కుటుంబ పరిపాలన మాత్రమే భవిష్యత్తు తరాలకు గుర్తుండేలా కెసిఆర్ నిర్ణయాలు తీసుకోవడాన్ని డికె అరుణ ఖండించారు. నూతన కలెక్టర్ భవనాన్ని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిగా మార్చుకుని పాత కలెక్టర్ భవనం లోకి యధావిధిగా కార్యకలాపాలు కొనసాగించాలని డికె అరుణ డిమాండ్ చేశారు. చారిత్రక, వారసత్వ, పురావస్తు చరిత్ర గల తెలంగా నేతల గొప్పతనాన్ని సూచించే నిర్మాణాలను తెలంగాణ ప్రభుత్వం గౌరవించి వాటిని భవిష్యత్తు తరాలకు అందించేలా చర్యలు తీసుకోవాలని కానీ, రాజకీయ కుట్రు, కుతంత్రాలతో తుగ్లక్ పరిపాలన చేస్తే చైతన్యంగల తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని కెసిఆర్ గుర్తుంచుకోవాలని డికె అరుణ హెచ్చరించారు.





# వీరసింహారెడ్డి ..సుగుణ సుందరి

నటసింహ నందమూరి బాలకృష్ణ బ్లాక్‌బస్టర్ మేకర్ గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ వీరసింహారెడ్డి..గతంలో ఎన్నడూ లేని విధంగా మాస్ ట్రీట్ అందించబోతూనన్ను. సినిమాను జోరుగా ప్రమోట్ చేస్తున్నారు. ప్రమోషనల్ మెటీరియల్ రోజురోజుకీ అంచనాలను పెంచుతోంది. వీరసింహారెడ్డి సెకండ్ సింగిల్ సుగుణ సుందరి..ని ఈనెల 15న విడుదల చేయనున్నారు.. ఈ మేరకు ఓలవ్లీ పోస్టర్ ద్వారా మేకర్స్ ఈ ప్రకటన చేశారు. పోస్టర్‌లో బాలకృష్ణ యంగ్ అండ్ ఎనర్జిటిక్‌గా కన్పించారు.. శ్రుతిహాసన్ మల్టీ కలర్ డ్రెస్‌లో ఆకట్టుకుంటోంది.. ఈ డ్యూయల్‌లో లీడ్ పెయిర్ అద్భుతమైన డాన్స్ మూమెంట్‌తో అలరించబోతున్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మీ శరత్‌కుమార్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీగా నిర్మిస్తున్నారు.సాయిమాధవ్ బుర్రా డైలాగులుఅందిస్తున్నారు. ఈ చిత్రం లో చివరి పాటను షూట్ చేయటంతో మేకర్స్ త్వరలోనే చిత్రీకరణను పూర్తిచేయనున్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. భారీ అంచనాలున్న ఈచిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో విడుదల కాబోతోంది.

# ఆది పినిశెట్టి హారర్ 'శబ్దం'






ప్రముఖ నటుడు ఆది పినిశెట్టి బుధవారం తన పుట్టినరోజు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆయన కొత్తసినిమాను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.. కాగా ఆది పినిశెట్టి తనకు బ్లాక్‌బస్టర్ హిట్ మూవీ 'వైశాలి'ని అందించిన దర్శకుడు అరివళగన్ వెంకటాచలంతో చేతులు కలిపారు. ఈచిత్రానికి 'శబ్దం' అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు ఈమేరకు ఆసక్తికరమైన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను కూడ రిలీజ్ చేశారు. హారర్ థ్రిల్లర్ మూవీగా తెరకెక్కనున్న ఈచిత్రాన్ని 7జి ఫిల్మ్స్ , అల్ఫా ఫ్రేమ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. థమన్ సంగీతం అందించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి

# క్రైమ్ డ్రామాగా 'జగమే మాయ'

ధన్య బాలకృష్ణన్, తేజ ఐనంపూడి, చైతన్యరావ్, పృథ్వీరాజ్ ప్రధానపాత్రల్లో నటించిన సినిమా జగమే మాయ..ఈ చిత్రాన్ని జ్యాపీ స్టూడియోస్ పతాకంపై ఉదయ్‌కిరణ్ కోటా, విజయ్ శేఖర్ అన్నే నిర్మించారు.. క్రైమ్‌డ్రామా కథతో దర్శకుడు సునీశ్ పుప్పాల ఈచిత్రాన్ని తెంపైక్కించారు. ఈచిత్రాన్ని ఈనెల 15 నుంచ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది..




తాజాగా హైదరాబాద్‌లో చిత్ర ప్రీమియర్‌షో ఏర్పాటు చేశారు. ధన్య బాలకృష్ణన్ మాట్లాడుతూ, ఒక చిన్న ఇంట్రెస్టింగ్ ఐడియా మీద వెళ్లే సినిమా అన్నారు.. మనలో ఎవరూ బ్లాక్ అండ్ వైట్ లాంటి వ్యక్తిత్వం కలిగి ఉండటం అందరిలోనూ గ్రే షేడ్స్ ఉంటాయని చెప్పే కథ అన్నారు. దర్శకుడు సునీల్ నాకు కథ చెప్పినపుడు మీ కళ్లతోనే నటించాల్సి ఉంటుందని అన్నారని, ఆ పాత్రలోని ఇంటెన్సిటీ అపుడే అర్థమైందన్నారు.. నేను బాగా నటించానని అనుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో తేజ ఐనంపూడి, సంగీత దర్శకుడు అజయ్ అరసాడ, దర్శకుడు సునీల్ ఉప్పాల, చిత్ర నిర్మాతలు తదితరులు మాట్లాడారు.

# అమ్మ,నాన్న పేర్లు కలిసున్న దేవాలయం తారకరామ: బాలకృష్ణ

కాచిగూడలోని తారకరామ థియేటర్ వైభవంగా పున: ప్రారంభమైంది.. నటసింహ నందమూరి బాలకృష్ణ, నారాయణ్ కె.దాస్ నారంగ్, ఆయన కుమారుడు సునీల్ నారంగ్, భరత్ నారంగ్ దివంగత నందమూరి తారక రామారావుపై ఉన్న అభిమానంతో ఏషియన్ తారకరామ థియేటర్‌లను పునరుద్ధరించారు. బుధవారం ఏషియన్ తారకరామ థియేటర్ పున : ప్రారంభ కార్యక్రమం బాలకృష్ణ, నిర్మాత శిరీష్ చేతులమీదుగా గ్రాండ్‌గా జరిగింది.. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడారు.. విశ్వవిఖ్యాత నటసార్వభౌమ ఎన్టీఆర్ నా తండ్రి, గురువు, దైవం అన్నారు. ఆ కారణజన్ముడికి ఈ శతజయంతి సందర్భంగా ఆయనకు నా అభినందనలు తెలియజేసుకుం టున్నానని అన్నారు. తారకరామ థియేటర్‌కు ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. నాన్నగారు ఏదిచేసిన చరిత్రలో నిలిచేలా చేస్తారన్నారు. చిత్ర పరిశ్రమ మద్రాసులో ఉన్నపుడు ఇక్కడ ఎన్టీఆర్ ఎస్టేట్ ప్రారంభించి ఉమ్మడి తెలు రాష్ట్రాల్లో ప్రస్థానం మొదలు పెట్టారన్నారు. ఇక్కడ ఎస్టేట్ కూడ ఒక పర్యాటక కేంద్రంగా ఉండేదన్నారు. అలాగే తారకరామ థియేటర్ కూడ ఉందన్నారు.



అమ్మపేరు నాన్నపేరు కలిసివచ్చేటట్టు కట్టిన దేవాలయం అన్నారు. 1978లో అక్బర్ సలీమ్ అనార్కలీ మూవీతో ఈ థియేటర్ ప్రారంభం జరిగిందన్నారు. 95లో కొన్ని అనివార్య కారణాలతో మళ్లీ ప్రారం భించటం జరిగిందన్నారు. ఇది మూడోసారి అన్నారు. డాన్ సిని మా ఇక్కడ 525 రోజులు ఆడిందన్నారు. నా సినిమాలు కూడ అద్భుతంగా ఆడా



యన్నారు. అందరం కలిసి మంచి సినిమాలను అందించాలని, ప్రేక్షకులు తప్పకుండా థియేటర్లకు వస్తారన్నారు. థియేటర్లలో పొందే ఆనందం వేరుగా ఉంటుందన్నారు. కార్య క్రమంలో సునీల్ నారంగ్, నందమూరి మోహనకృష్ణ, నిర్మాతల మండలి సెక్రటరీ ప్రసన్నకుమార్, శిరీష్, సదానంద్ గౌడ్, భరత్ నారంగ్, డైరెక్టర్ వైవీఎస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

vaartha.com

# నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సులో జాన్వీ సందడి




జాన్వీకపూర్.. కుర్రకారు కలలరాణిగా పేరొందింది.. చేసింది 6 సినిమాలే అయితేనేం ఎవ్వరికీ లేనంత క్రేజీను సొంతంచేసుకుందీ భామ.. ఇక ఈవెంట్లలో జాన్వీషో స్టాపర్‌గా ఎపుడూ నిలుస్తూనే ఉంటుంది.. విమర్శలొస్తున్నా. చాలా సార్లు జాన్వీ బోల్డ్‌లుక్‌లో కన్పించేందుకు వెనుకాడదామె.. తాజాగా జాన్వీ నైకా ఫెమినా బ్యూటీ అవార్డ్సు 2022లో పాల్గొని అదరగొట్టింది. నియాన్ గ్రీన్ కలర్ డ్రెస్‌లో అబ్బురపరిచింది.. ఈ ఈవెంట్‌లో జాన్వీకపూర్ కేంద్ర ఆకర్షణగా నిలిచింది.. ఈ వేడుకల్లో జాన్వీ హద్దులు చెరిపేసి సందడి చేసింది. ఈవెంట్ టైటిల్‌కు తగ్గట్టు ప్రదర్శనలో అదరగొట్టింది.. నైకా వ్యవస్థాపకులు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఫల్గుణి నాయర్ సహా పలువురు టాప్ సెలబ్రిటీలు హాజరయ్యారు. ముంబై జరిగిన్న అత్యున్నత అవార్డుల కార్యక్రమం ఇది. ఇదిలా ఉండగా జాన్వీ సోషల్‌మీడియా క్వీన్‌గా వెలిగిపోతోంది.. లక్షల్లో ఫాలోవర్స్‌ను సంపాదించుకుంది.. కేవలం ఇన్‌స్టాలో దాదాపు 2.3కోట్ల (20.3 మిలియన్ల) ఫాలోవర్స్‌తో దుమ్మురేపుతోంది.

# మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ 'క్రిస్టి'




మాథ్యూ థామస్, మాళవికా మోహనన్ హీరో హీరో యిన్లుగా నటించిన చిత్రం క్రిస్టి.. అల్విన్ హెన్రీ దర్శ కత్వం వహించారు. ఈ సినిమా ఫస్ట్‌లుక్, టైటిల్ పోస్టర్‌ను పృథ్వీరాజ్, మంజు వారియర్ జయ సూర్య, టోవినో థామస్ జో మాథ్యూ , నవీన్ పాలీ, సన్నీ, ఉన్నిము కుందన్ తదితరులు తమ సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు స్టార్ రైటర్స్ బెన్‌యమిన్, జి.ఆర్. ఇందుగోస్ ఈ సినిమాకు స్క్రీన్‌ప్లే అందించారు. రాకీ మౌం టెయిన్ సినిమాస్ బ్యా నర్‌పై సజయ్ సెబాస్టి యన్, కన్నన్ సతీశన్ ఈసినిమాను నిర్మించారు. రొమాంటిక్ ఫీల్‌గుడ్ ఎంటర్ టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని తిరువనం తపురంలోని పూవర్, మాల్దీవులు లొకే షన్స్‌లో చిత్రీకరించారు. నిజ ఘటనల ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందించారు.

# 'వాల్తేరు వీరయ్య' ఈవెంట్ అక్కడేనా..



రానున్న సంక్రాంతికి విడుదల కాబోతున్న భారీ చిత్రాల్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య ఒకటి. ఈసినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.. ఇటీవల విడుదలైన టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది. ఈక్రమంలో యూనిట్ ప్రమోషన్స్ వేగం పెంచేస్తోంది.. ఈ సినిమాకు సంబంధించి ఈవెంట్ ఎక్కడ నిర్వహిస్తారనే విషయం అభిమానుల్లో ఆసక్తి రేపుతోంది. కాగా ఈచిత్రం ప్రీరిలీజ్ ఈవెంట్‌ను వైజాగ్‌లో నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్టుగా భావిస్తున్నారు. సినిమా బ్యాక్‌డ్రాప్ కూడ అదే కావటంతో అక్కడే బెటర్ అని ఆలోచిస్తున్నారని తెలిసింది.. కాగా హైదరాబాద్‌నుంచి విశాఖకు ఫ్యాన్స్ రావటానికి ప్రత్యేకంగా ఒక ట్రైన్‌ను ఏర్పాటుచేస్తున్నారనే టాక్ విన్పిస్తోంది..

# ఆది సాయికుమార్ 'టాప్‌గేర్'



వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నారు ఆది సాయి కుమార్.. ఇపుడు టాప్‌గేర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రం రూపొందుతోంది.. కె.శశికాంత్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను శ్రీధన లక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆదిత్య మూవీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సమర్పణలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాతగా తెరకెక్కిస్తున్నారు.. భారీ బడ్జెట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకుల మెప్పు పొందేలా రూపొందిస్తున్న ఈసినిమా ప్రస్తుతం చివరి దశ పనుల్లో ఉంది. అందమైన లొకేషన్స్‌లో షూట్ కంప్లీట్ చేశారు. గత కొన్ని రోజులుగా శరవేగంగా పోస్ట్‌ప్రొడక్షన్ పనులుజరుగుతున్నాయి..ఇవి చివరి దశకు చేరుకున్నాయి.. ఈ సినిమా ట్రైలర్‌ను డిసెంబర్ 18న విడుదల చేస్తున్నారు. మూవీని డిసెంబర్ 30 విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ప్రమోషన్స్ చేపట్టిన టాప్‌గేర్ మూవీకి సంబంధించిన కొన్ని అప్‌డేట్స్‌కు మంచి స్పందన వస్తోంది.. ఈచిత్రంలో ఆది సాయికుమార్ సరసన రియా సుమన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. బ్రహ్మాజీ, సత్యం రాజేష్, మైమ్ గోపీ, బెనర్జీ తదితరులు నటిస్తున్నారు.

# 'ఎస్ 5 నో ఎగ్జిట్' రిలీజ్‌కు రెడీ

తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం ఎస్5 నో ఎగ్జిట్.. భరత్ కోమలపాటి ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఆదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్ , షైక్ రెహీమ్, మెల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా ఈసినిమా ఈనెల 30న థియేటర్లలో విడుదల




కానుంది. తాజాగా టీజర్‌ను విడుదల చేశ్శారు. అవినాస్ కాలేజీ విద్యార్థుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలోన నాయిక నందితా శ్వేత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడారు. తనను హారర్ క్వీన్ అని పిలుస్తుంటారనే విషయం మీకు తెలుసు అని, నేను చేసిన సినిమాలు నాకు అలాంటి పేరు తీసుకొచ్చాయన్నారు.. కాలేజీ విద్యార్థుల సమక్షంలో ఈ కార్యక్రమం జరగటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రాన్ని థియేటర్లలో చూడండి అని పేర్కొన్నారు. దర్శకుడు భరత్ కోమలపాటి, సినిమాటోగ్రాఫర్ గరుడవేగ అంజి మాట్లాడారు.

# మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ: సాయేషా



యువహీరో ఆర్య, యువ హీరోయిన్ సాయేషాను వివాహం చేసుకున్న సంగతి విదితమే, వీరిది ప్రేమ వివాహం. ఏడాది క్రితం ఒక పాపకు జన్మనిచ్చారు..అయితే పాపకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాం టి ఫొటోలను విడుదల చేయలేదు. కాగా ఇటీవల పాప మొదటి పుట్టినరోజు సందర్భంగా సాయేషా వారి పాప ఫొటోను సోషల్‌మీడియా ఫ్యాన్‌ఫాలోవర్స్‌కు పరిచయం చేశారు. పాప పేరు ఆరియానా అంటూ మాదొక చక్కని చిన్న ఫ్యామిలీ అని క్యాప్షన్ పెట్టారామె. ఇలా తొలిసారిగా తన కూతురుఫొటోను అభిమానులతో పంచుకుని సర్‌ప్రైజ్ చేసింది.. ఆరియానా కూడ చాలా క్యూట్‌గా ఉందని కామెంట్లు వస్తున్నాయి.. ఆర్య ప్రస్తుతం తమిళంలోరెండు ప్రాజెక్టులు చేస్తున్నారు. సాయేషా మాత్రం పాపకు జన్మనిచ్చిన తర్వాత మూవీస్‌కు దూరంగా ఉంటున్న సంగతి తెలిసిందే.

# వినూత్న రంగాలలో మహిళలకు శిక్షణ



**అమ్మాయిలకు ఉపాధి అనగానే బ్యూటీ, టైలరింగ్ వంటి కోర్సులేనా? కొత్త టెక్నాలజీల రూపకల్పన, బృందాన్ని నడిపే నాయకురాలు, ఒక సిఇఒ ఎందుకు కాకూడదు? ఇదే ఆలోచన తట్టంది పూర్వీ షాకి. కాటలిస్ట్ సిఇఓగా వేలమంది అమ్మాయిలను అభివృద్ధిలో నడిపిస్తున్నారు. ఇంతకీ ఆవిడెవరు? చదివేయండి.**

'ఒకప్పుడు సేవ అంటే నాకు తెలిసినంత వరకూ చెక్ మీద సంతకం పెట్టడమే! నా దృష్టి ఎప్పుడూ విద్యాలయాలపైనే ఉండేది. వ్యాపారంలా కాకుండా దాన్నో బాధ్యతగా తీసుకునే ఏ పాఠశాలకైనా సాయపడేదాన్ని. సమయం దొరికితే పిల్లలకు ఏదైనా బోధించే దాన్ని. విద్యపైనే ఆసక్తి ఎందుకంటే కారణం నాన్న అంటారు పూర్వీ. చదువుకు లింగభేదం ఉండకూడదన్నది వాళ్ల నాన్న అభిప్రాయం. నలుగురు అమ్మాయిల్లో ఈమె ఒకరు. అందరినీ కోరుకున్నది చదివించారు. ఏం చేయాలనుకున్నా ప్రోత్సహించారు. వీళ్లది ముంబయి. మేనేజ్‌మెంట్, ఫైనాన్స్‌ల్లో పిజి చేశాక పలు కార్పొరేట్ సంస్థలకు ఆడిటింగ్, ఫండ్ అడ్మినిస్ట్రేటర్‌గా సేవలందించారు. పెళ్లయ్యి పిల్లలు పుట్టాక కానీ చదువు చాలామందికి ఎంత ప్రియమో అర్థం కాలేదు పూర్వీకి. కొంతమంది చదువు కుంటున్నా నచ్చింది ఎంచుకునే వీల్లేకపోవడం గమనించారు. తనకి, తన పిల్లలకు దక్కిన అవకాశం అందరికీ దొరకడం లేదని తెలిశాక ఆలోచనలో పడ్డారు.

**ఉద్యోగానికి విరామమిచ్చి..** 'నేను మొదట చేసిన పని ఉద్యోగం నుంచి విరామం తీసుకోవడం. స్వచ్ఛంద సంస్థలతో కలిసి పనిచేయడం మొదలుపెట్టా. 2004లో ఆకాంక్ష ఫౌండేషన్‌లో చేరి, పేద పిల్లలకు స్పాన్సర్లను వెతకడం, చదువు చెప్పడం, పాఠశాలల్లో లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌లు, లైఫ్‌స్కిల్స్ నేర్పడం వంటివెన్నో చేశా. చిన్నపిల్లలతో కదా.. చాలా సరదాగా ఉండేది. విద్యార్థుల్ని ఎంపికచేసి దేశ విదేశీ పోటీలకు పంపేవాళ్లం. ఒక అంతర్జాతీయ సంస్థతోనూ ఒప్పందం చేసుకున్నాం. ఈ ఎన్‌జిఒలో పని చేసే వారిలో ఆడవాళ్లే ఎక్కువ. వీళ్లు చేయగలరా అన్న సందేహించిన వాళ్లందరికీ సమాధానం మేం సాధించిన విజయాలే' అని చెబుతారీమె.

**అమ్మాయిల కోసం..** ఓ కార్యక్రమలో భాగంగా ఉన్నత విద్య చదువుతున్న అమ్మాయిలతో పనిచేశారు. కొందరికేమో ఇంటర్ కాగానే పెళ్లి. పోనీ కొనసాగినా నైపుణ్య లోపం ఉపాధి కోర్సులున్నా బ్యూటీ, టైలరింగ్ వంటివే! దీన్ని మార్చాలనుకొని 2015లో కాటలిస్ట్‌లో చేరారావిడ. ఇదో స్వచ్ఛంద సంస్థ. అమ్మాయిలను స్టెమ్ కోర్సుల దిశగా ప్రోత్సహించడం నుంచి ధైర్యంగా మాట్లాడటం, పెద్ద సంస్థలో ఉద్యోగాలు పొందేవరకూ తర్ఫీదు, స్కాలర్ షిప్‌లు, మెంటారింగ్ వంటి సేవలన్నీ అందిస్తుంది. కెరియర్‌లో ముందుకెళ్లేలా చూస్తుంది. దీనికి పూర్వీ సిఇఒ. 'సంస్థ ఉద్దేశం గొప్పదే. కానీ సరైన దిశలో నడిపే వారు లేరు. నేను పగ్గాలు అందుకున్నాక ముందు ఎలా సాగాలన్న దానిపై పనిచేశా. మా ఉద్దేశమొకటే. అమ్మాయిలనగానే కొన్ని కెరియర్లే గుర్తు రావొద్దు. వాళ్లను ఆపేది శారీరకంగా, మానసికంగా బలహీనులమన్న భావనే. వాళ్లలో ఆ భావన పోగొట్టి, నాయకత్వ దిశగా నడిపిస్తున్నాం. ఇప్పటి వరకూ 2 వేలకుపైగా మంది అమ్మాయిలు కెరియర్‌లో స్థిరపడేలా చేశాం. దాదాపు వెయ్యి మంది శిక్షణ పొందుతున్నారు. ఢిల్లీ, ముంబయి, పుణె, బెంగళూరులకు మాత్రమే కాక మా సేవలు దేశవ్యాప్తం చేయానున్నా'మనే పూర్వీ దేశ భవితలో అమ్మాయిలదీ ప్రధాన పాత్రేనంటారు. కెరియర్‌తోపాటు ఎప్పుడు ఎవరిని పెళ్లి చేసుకోవాలి. ఉద్యోగం కొనసాగించాలా వద్దా అన్న నిర్ణయాలన్నీ అమ్మాయిల చేతుల్లో ఉండాలంటారు. ❑



**ముఖానికెన్ని క్రీంలు రాసినా, మేకప్ వేసినా కంటి కింద నల్లగా కనిపించే వలయాలు అందాన్ని తగ్గిస్తాయి. వీటిని మటుమాయం చేయాలంటే కాఫీక్రీం మంచి మార్గం అంటున్నారు నిపుణులు.**

# ముఖ సోయగానికి కాఫీ క్రీం..

యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్న కాఫీ ఐ క్రీం కంటి కింది నల్లని వలయాలను తగ్గించడంలో బాగా పనిచేస్తుంది. కళ్లకింద వాపు, పొడిబారడం వంటి సమస్యలకూ ఇది చెక్ పెడుతుంది. నిద్రలేమితో ఏర్పడే మచ్చలనూ తగ్గిస్తుంది. ఈ క్రీంని ఇంట్లోనే తేలిగ్గా తయారు చేసుకోవచ్చు.

**ఎలా అంటే..** మూడు చెంచాల కాఫీ పొడిని గిన్నెలోకి తీసుకొని దాంట్లో 120 ఎంఎల్ ఆలివ్‌నూనె కలపాలి. దాన్ని ఓ పావుగంట చిన్నమంట మీద వేడిచేసి, చల్లార్చి మృదువైన వస్త్రంతో వడకట్టాలి. మరో గిన్నెలో కోకోవా, షియా బటర్ చెంచా చొప్పున కలిపి డబుల్ బాయిలింగ్ పద్ధతిలో ఓ అరనిమిషం వేడిచేయాలి. వడకట్టి ఉంచిన కాఫీ ఆయిల్ చెంచా తీసుకొని అందులో అరచెంచా జోజోబా ఆయిల్, అయిదు చుక్కల లావెండర్ ఎసెన్షియల్ నూనె వేసి బాగా కలపాలి. ఇందులో వేడి చేసి ఉంచిన బటర్ మిశ్రమం, 2,3 చుక్కలు 'ఈ విటమిన్' ఆయిల్ వేసి కలిపితే కాఫీ క్రీం సిద్ధం. దీన్ని పొడి సీసాలో నింపి ఫ్రిజ్‌లో పెడితే రెండు వారాలకు పైగా నిల్వ ఉంటుంది. రాసుకునే ముందు కాసేపు బయట ఉంచితే సరిపోతుంది. ముందుగా ముఖాన్ని మేకప్, మురికి లేకుండా క్లెన్సింగ్ చేసి, ఆ తర్వాత ఈ కాఫీ క్రీంను కళ్ల కింద మృదువుగా రాసి ఆరనివ్వాలి. 20 నిమిషాలాగి కడిగేస్తే చాలు. రోజులో రెండుసార్లు చేసే తక్రమేపీ మచ్చలు, వలయాలు దూరమవుతాయి. ❑

# చిట్టిచిట్టి కప్ కేకులు..



చిట్టి కేకులు అదేనండీ కప్‌కేకులు చూడ్డానికి భలేగా ఉంటాయి కదా! ఈ కేకులు ఒక్కొక్కటిగానే కాకుండా అన్నీ ఒక్కచోటికి చేరినా ఇలా ముచ్చటగా ఉంటాయి. పుట్టినరోజులు, పెళ్లిరోజులప్పుడు ఒక పెద్దకేకుని కోయడం తెలిసిన విషయమే కదా! ఇప్పుడా కోసే బాధ లేకుండా కప్‌కేకులతో కేకుని తయారు చేస్తున్నారు. చూడ్డానికీ బాగుంటుంది. కోయాల్సిన పనిలేకుండా తేలిగ్గా తినేయొచ్చు.


















# బఠాణీ పోషకాల రాణి

పచ్చి బఠాణీలు ఎప్పుడూ దొరుకుతూనే ఉంటాయి కదూ! నిజానికి అలా ప్యాకెట్లలో అమ్మే బఠాణీలు తాజావి కాదు. అలవుండేందుకు రసాయనాలు, ఆకర్షణ కోసం ఆకుపచ్చ రంగు వేస్తారు. అవి తినడం వల్ల మేలు కంటే కీడే ఎక్కువని చెబుతున్నారు ఆహార నిపుణులు. 'వాటిని మనం పండించలేం కదా' అనుకుంటున్నారా?! అంత కష్టం అవసరం లేదు. ఈకాలంలో బఠాణీ కాయలు ఎక్కువగా కొనండి. గింజలు ఒలిచి జిప్‌లాక్ కవర్లలో వేసి ఫ్రీజర్‌లో పెట్టేయండి. కావాల్సినప్పుడల్లా వాడుకోవచ్చు. రసాయనాల బాధ తప్పడమే కాదు, తాజాగా, రుచిగా ఉంటాయి.

- బఠాణీల్లో కాపర్, జింక్, మాంగనీస్, సెలేనియం, ఫోలిక్ యాసిడ్, మెగ్నీషియం, పొటాషియం, క్యాల్షియం, ఐరన్, విటమిన్లు పుష్కలంగా ఉన్నందున మంచి పోషకాహారం. వీటిని ఏదో రూపంలో తరచుగా తినడం అలవాటు చేసుకోవాలి.
- వీటిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలున్నందున మంట, తాపం, గాయాలను మాన్పుతాయి. యాంటీ క్యాన్సర్ కారకాలు కూడా.
- బఠాణీలు గుండెకు మేలు చేస్తాయి. అధిక రక్తపోటును నివారిస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి కనుక మధుమేహులకు మంచిది. ఎర్రరక్త కణాల పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరమంతటికీ ప్రాణ వాయువును అందించడంలో తోడ్పడతాయి.
- వీటిలోని



పీచు జీర్ణప్రక్రియ సాఫీగా ఉండేలా చేస్తుంది. ఊబకాయాన్ని రానివ్వదు. సి-విటమిన్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది.

- బఠాణీలు కడుపుబ్బరం కలిగించే మాట నిజం. దాన్ని నివారించేందుకు నీళ్లు ఎక్కువగా తాగితే సరి.
- కూరల్లో బఠాణీలు వేస్తే ఆ రుచే వేరు. బిర్యానీ, ఫ్రైడ్‌రైస్, కిచిడీల్లో వీటిదే పెద్ద పాత్ర. సూప్ సలాడ్స్‌లో ప్రత్యేక రుచినిస్తాయి. ఉడికించి లేదా వేయించి ఉప్పు, మిరియాల పొడి జల్లి స్నాక్స్‌గా అందిస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తినేస్తారు. ❑

## చెలి చిట్కా




దుస్తుల రంగు వెలిసి పోకుండా ఉండాలంటే. వాటిని నానబెట్టే నీటిలో కాస్త వెనిగర్‌ని జత చేస్తే సరి.

# జీవనశైలిని మార్చుకోండి..



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



ప్రశ్న : మేం ఒక వృద్ధాశ్రమంలో ఉన్నాం. మహిళలు, పురుషులు కలసి 50 మంది నివసిస్తున్నాం. ఐదెకరాల స్థలంలో ఆధునిక సౌకర్యాలతో జీవిస్తున్నాం. 50 యేళ్ళ నుంచి 70 యేళ్ళ వయసు ఉన్న వారు కలిసిమెలసి ఉన్నాం. ఇందులో 90 శాతంమంది విద్యావంతులు, ఉద్యోగాలు చేసి పదవీ విరమణ చేసిన వారు, పిల్లలు విదేశాలలో ఉన్నవారు ఉన్నారు. పది శాతం మంది వ్యక్తిగత సమస్యల వల్ల విడిపోయినవారు. అయితే మాలో దాదాపు అందరూ ఏదో ఒక సమస్యతో బాధ పడుతున్నారు. ఇందులో ఎక్కువ మందిని వేధిస్తున్న సమస్య నిద్రపట్టకపోవడం. కొంతమంది డాక్టర్ల సలహా మేరకు నిద్రమాత్రలు వాడుతున్నారు. చాలమంది నిద్రమాత్రలు వాడితే వ్యసనంగా మారే ప్రమాదం ఉందని దూరంగా ఉన్నారు. మంచి వాతావరణం చక్కటి పరుపులు, ఎసి సౌకర్యం, ప్రతిగదికి ఒక టివి ఉన్నప్పటికి నిద్ర ఎందుకు పట్టడం లేదో అర్థం కావడం లేదు. కాగా ఎక్కువ మంది మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. సమస్యలు ఏవీ లేకపోయినా ఈ ఒత్తిడి ఎందుకు కలుగుతున్నదో అర్థం కావడం లేదు. అన్నీ ఉన్నా నలుగురు వ్యక్తులు డిప్రెషన్‌తో బాధపడు తున్నారు. ఎప్పుడు దిగులుగా దీనంగా వేదాంతాలు మాట్లాడుతుంటారు. దేవుడు ఎప్పుడు తీసుకెళతారో అంటూ మరణంకోసం ఎదురు చూస్తున్నారు. ఇక దాదాపు అందరిలో కనిపించే సమస్యల్లో అలసట, నీరసం, నిస్సత్తువ, మతిమరుపు లాంటివి ఉన్నాయి. మంచి పోషక విలువలు గల ఆహారం తింటున్నప్పటికి నీరసం, నిస్సత్తువ ఏమిటో అర్థం కావడం లేదు. కాగా చాలమంది కీళ్ళు, కాళ్ళ నొప్పులు ఆయాసంతో బాధపడుతున్నారు. వారం, వారం డాక్టరు వచ్చి ఆరోగ్యపరీక్షలు చేసి వెళ్ళుతుంటారు. మాలో దాదాపు సగం మంది రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్నాం. క్రమం తప్పకుండా మందులు వాడుతున్నాం. మా ఆశ్రమం సమీపంలో ఒక గ్రామం ఉంది. అక్కడ నివసిస్తున్న 70 కుటుంబాలలో 60 కుటుంబాలవారు రోజు కూలీలుగా పని చేస్తున్నారు. 10 కుటుంబాలవారు తమ పొలాలలో వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ఆ గ్రామంలో కూడ చాల మంది మాలాంటి వృద్ధులు ఉన్నారు. వారంతా రోజు చక్కగా పనిచేసుకుంటున్నారు. వారిలో నిద్రపట్టడం లేదని చెప్పేవారు అతి తక్కువగా ఉన్నారు. సంగటి, చట్నీలాంటి ఆహారం తింటున్నప్పటికీ బాగా పనిచేయ గలుగుతున్నారు. మాలాగా నీరసం నిస్సత్తువ అనే వారు చాల తక్కువగా ఉన్నారు. ఆ గ్రామంలో 65 ఏళ్ళ ఒంటరి మహిళ ఒకామె నాలుగు ఆవులను పెంచుకుంటూ, వాటికి ఆహారం పెడుతూ, పాలు పిండి డైరీ వారికి పోస్తుంటుంది. ఆమె భర్త 20 యేళ్ల క్రితం చనిపోయారు. తన కొడుకు కోడలు, పిల్లలు పట్టణంలో ఉన్నారు. అయినా ఆమె చాలా చలాకీగా ఉంటూ నెలనెలా డబ్బు సమకూర్చి కొడుకుకు పంపుతుంది. అప్పుడప్పుడు కొడుకు, కోడలు పిల్లలు వచ్చి చూసి పోతుంటారు. వారితో పోల్చుకున్నప్పుడు మెరుగైన సంపద సౌకర్యాలు ఉన్న మేము వారిలా ఆరోగ్యంగా ఎందుకు ఉండలేకపోతున్నామో అర్థం కావడం లేదు. మేమంతా ఆనందంగా ఆరోగ్యంగా జీవించడానికి తగిన సలహాలు ఇవ్వండి. - వృద్ధ సోదరీమణులు

జవాబు: అమ్మా, మీరు విద్యావంతులు, సంపన్నులు అంటూనే సమస్యలు గుర్తించడం లేదనిపిస్తున్నది. లేదా మార్గాలు తెలిసినా నిర్లక్ష్యం బద్ధకం, సోమరితనం వల్ల ఆచరించడం లేదని భావించవలసి వస్తుంది. మీరు ఒక గ్రామం సమీపంలో ఉన్నామని చెపుతున్నారు. ఆ గ్రామస్తులు మీకంటే ఆరోగ్యంగా ఉన్నారని అంటున్నారు. అయితే వారికి మీకు జీవన శైలిలో ఉన్న వ్యత్యాసం గుర్తించినట్టు లేదు. రోజు తోడే బావిలో నీరు తేటగా ఉంటుంది. రోజు నడిచే దారిలో గడ్డి మొలవదు అలాగే నిత్యం శారీరక శ్రమ చేసే వారిలో జీవన శైలి రుగ్మతలు చాలా తక్కువగా ఉంటాయి. రోజు వారు శారీరకంగా అలసి పోవడమే ఔషధంగా పని చేస్తోంది అంటే మీరు చెప్పినట్టు నీరసంతో కూడిన అలసట కాదని గుర్తించండి. శరీరంలో జరిగే జీవ రసాయన చర్యలను బట్టి మనసు శరీరం స్పందిస్తుంది. అలాగే మనసు, శరీరంపై పలు హార్మోన్లు ప్రభావం చూపుతుంటాయి. మనిషి సంతోషంగా సరదాగా ఉండేందుకు, నొప్పులు బాధలు తగ్గి నిద్ర పట్టేందుకు కొన్ని హార్మోన్లు తోడ్పడుతాయి. అలాంటి వాటిలో ప్రధానంగా సెరటోనిన్, దోపమైన్ ఆక్సిటోసిన్, ఎందార్ఫిన్స్‌ను చెప్పవచ్చు. సమతుల్య ఆహారం, చక్కని వ్యాయామం సత్సంబంధాలు, సేవాతత్పరతవల్ల ఈ నాలుగు హార్మోన్లు తగినంత విడుదల అవుతుంటాయి. మీరంతా వృద్ధాశ్రమాన్ని దురదృష్టంగా భావిస్తున్నట్టు ఉన్నారు. కడుపు నిండా తిని పడుకోవడమే జీవితమని భావిస్తున్నారని భావించవలసి వస్తున్నది. వారితో ఎవరూ కలవకుండా జీవనం సాగిస్తున్నారని అనుకోవలసి వస్తున్నది. నిత్యం దురదృష్టాన్ని తలుచుకుని, ప్రతికూల ఆలోచనలు పెంచుకుని ఒత్తిడికి గురవుతున్నారు. ఇక నుంచి మీ జీవనశైలిని మార్చుకోండి. రోజు మీ వయస్సుకు తగిన వ్యాయామాలు చేయండి. వాకింగ్ జాగింగ్, యోగ వంటివి చేయండి. కొంతమేరకు అలసిపోయి చెమటపట్టేలా చూడండి. దీనివల్ల మీ ఆరోగ్యం మెరుగు పడుతుంది. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కండరాలు ఎముకలు గట్టిపడతాయి. నొప్పులు తగ్గిబాగా నిద్రపడుతుంది అంటే అలసటే ఔషధంలా పనిచేస్తుందని గుర్తించండి. అలాగే మంచి అభిరుచులు వ్యాపకాలు ఏర్పరచుకుని అందరూ ఒక కుటుంబంగా కలసిమెలసి జీవించండి. ❑

వృద్ధ

# దర్శనం కోసం

ఆధ్యాత్మికం

సాధుభయ్యా ఇంటిలో సాయిబాబాను ఫొటో రూపంలో ప్రతిష్టించారు. చాలా మంది వచ్చారు. సాయిబాబా 'ఫొటో రూపంలో నీ ఇంటికి వచ్చాను. ఇక నా అనుమతి లేనిదే షిరిడీకి రావద్దు' అనే సందేశాన్ని పంపాడు. 15 ఫిబ్రవరి సాయంత్రం సాధుభయ్యా (సదాశివ దూండీ రాజ్) హార్దాలో తన మిత్రులతో నడుస్తున్నాడు. ఆయనకు ఎదురుగా సాయి బాబా వచ్చి ఆయన చేతిలో పన్ను కుట్టు పుల్లనుంచి అదృశ్యమ య్యాడు. ఈ దృశ్యాన్ని అక్కడున్న వారందరూ చూచారు. వారిలో సాయిని విశ్వసించని వారొకరున్నారు. ఆ అవిశ్వాసి 'ఇప్పు డేమి జరిగినది?' అని ప్రశ్నించాడు. సాధుభయ్యా ఇది సత్యము. మనము వచ్చునప్పుడు నా చేతిలో పన్ను కుట్టు పుల్ల లేదు. ఇప్పుడు ఒకటి నా చేతిలో కలదు. సాయిబాబయే నాకిచ్చాడు. అవిశ్వాసికి సంశయము సహజమే. నమ్మినవారు సాయిలీలలకు సంతసించారు. 'ప్రేమతో భక్తుడు నన్ను పిలిచిన మాత్రమున ప్రత్యక్షమగుదును. ప్రయాణానికి ఎటువంటి వాహనము అక్కరలేదు.' అనునది సాయిబాబా వాక్కు



దానిని రుజువు చేయుటకు ఇదియే సాక్ష్యము. శ్యామా నుండి సాధుభయ్యాకు షిరిడీకి రమ్మని ఉత్తరం వచ్చింది. సాధుభయ్యా ఏ మాత్రం ఆలస్యం చేయకుండా షిరిడీ వెళ్లి సాయిబాబాను దర్శించుకున్నాడు. హార్దాలో జరిగిన దంతా అక్కడ ఉన్న వారికి చెప్పాడు సాధుభయ్యా. 'దీనినంతయు బడే బాబాకు చెప్పు' అని సాయిబాబా ఆదేశించగా సాధుభయ్యా వెళ్ళి బడే బాకు అక్కడనే ఉన్న డాక్టరు పిళ్లే మొదలైన వారికి హార్దాలో సాయి ప్రత్యక్షమై పన్ను కుట్టు పుల్లను ఇచ్చిన వైనాన్ని సవిస్తరముగా వివరించాడు. దానిని వినిన బడే బాబా చకితుడైనాడు. సాయిబాబా వద్దకు పోయి విలసించసాగాడు. 'ఏమి? బాబా! నీ వెంతసేపు నాకు ధనము మాత్రమే ఇచ్చు చుంటివి. కానీ, సాధుభయ్యాకు సాక్షాత్కారమును ప్రసాదించితివి' అని బడే బాబా దుఖిఃచ గా సాయి బాబా 'మి చేయ గలను'? ఎవరు కోరునది వారు పొందు చున్నారు' అన్నారు. సాయి ఇచ్చిన ధనాన్ని పొం దాడు. దానిపై పన్ను కూడా చెల్లించాడు బడే బాబా, చివరకు ధనమంతయూ హరించిపోగా ఏమీ లేని అనాథగా తనవు చాలించాడు. ధనము మొదలైన విషయములను పదే పదే కోరుకొను వారికి బడే బాబా ఉదంతము ఒక చక్కటి ఉదాహరణ.

- యం.పి.సాయినాథ్

# ముగ్గులకు ఆహ్వానం



- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.
- కొత్త ముగ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.

**మా చిరునామా:**
ఎడిటర్, వార్త (చెలిడెస్క్),
396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500080.
మెయిల్ : cheli@vaartha.com




# ఫస్ట్ టెస్ట్ ఫస్ట్‌డే!

## టీమిండియా 278/ 6

**ఛతోగ్రామ్:** బంగ్లాదేశ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా పోరాడుతోంది. ఫస్ట్‌డే ఆట ముగిసేసమయానికి టీమిండియా ఆరువికెట్లు నష్టపోయి 278 పరుగులుచేసింది. పుజారా 203 బంతుల్లో 90 పరుగులుచేసాడు. 11 ఫోర్లు చేసినా సెంచరీ మిస్ అయ్యాడు.శ్రేయస్ అయ్యర్ 169 బంతుల్లో 82 పరుగులుచేసి పదిఫోర్లుతో నాటౌట్‌గా నిలిచాడు. సెంచరీ దిశగా ఉన్నాడు. చివరిలో పుజారా, అక్షర్‌పటేల్ వికెట్లు స్వల్ప విరామంలోనే భారత్ కోల్పోయింది. దీనితో మ్యాచ్ ప్రస్తుతం మంచి ఆసక్తికరంగా మారింది. రెండోరోజు టీమిండియా ఆశలన్నీ శ్రేయస్ అయ్యర్‌పూనే ఉన్నాయి. బంగ్లా బౌలర్లలో తైజూల్ ఇస్లామ్ మూడు వికెట్లు తీస్తేమహ్మద్ హసన్ మిరాజ్ రెండు వికెట్లతో సత్తా చాటాడు.ఖలీద్ అహ్మద్ ఒకవికెట్‌తీసాడు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ తొలిసెషన్‌లో ఏకంగా మూడు వికెట్లను కోల్పోయి కష్టాల్లోపడింది. అయితే లంచ్ విరామం తర్వాత భారత్‌కోలుకుంది. రిషబ్‌పంత్ 45 బంతుల్లో 46 పరుగులుచేసాడు. ఆరుఫోర్లు రెండు సిక్సర్లు చేసాడు. వన్డే తరహా బ్యాటింగ్‌చూపించాడు. కీలకసమయంలో పెవిలియన్‌కు చేరాడు. దీనితో 112 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయింది. శ్రేయస్ అయ్యర్,పుజారాలు ఇద్దరూ ఐదో వికెట్‌కు 149 పరుగుల కీలకభాగస్వామ్యంతో టీమిండియా ఇన్నింగ్స్ నిలిచింది. అంతకుముందు కెప్టెన్ కెఎల్‌రాహుల్ 54 బంతుల్లో 22 పరుగులుచేసాడు. శుభమన్‌గిల్ 40 బంతుల్లో 20 పరుగులుచేసి తొలివికెట్‌కు 41పరుగులుజోడించారు. అక్కడినుంచి భారత్ వెనువెంటనే మూడు వికెట్లు నష్టపోయింది.స్పిన్నర్ తైజుల్ ఇస్లామ్ గిల్‌ను ఔట్‌చేసాడు. కాసేపటికే రాహుల్ వికెట్లమీదకు బంతిని ఆడుకుని బౌల్డ్ అయ్యాడు. మూడో వన్డేలో సెంచరీచేసిన కోహ్లీ ఒకటి, తైజుల్ ఇస్లామ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. ఒకదశలో 41/0గా ఉన్న భారత్‌కేవలం ఏడుపరుగుల వ్యవధిలో మూడు కీలక వికెట్లను నష్టపోయింది. లంచ్ విరామానికి భారత్‌మూడు వికెట్లకు 85 పరుగులతోనిలిచింది. తర్వాత బ్యాటింగ్‌కొనసాగించిన భారత్ దూకుడు చూపించింది. రిషబ్‌పంత్ వేగంగా పరుగులుచేసాడు. బంగ్లాదేశ్ బౌలింగ్‌ను చెల్లాచెదురుచేసాడు. మెదీ హసన్‌మిరాజ్ బౌలింగ్‌లో భారీ సిక్సర్‌బాదిన ఆతడు అదే ఓవర్‌లో మరో భారీషాట్‌కు యత్నించి బంతిని వికెట్లమీదుకు ఆడుకున్నాడు. దాంతో పంత్ పుజారాల 64 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. దీంతో శ్రేయస్ అయ్యర్, పుజారాలు జట్టుబాధ్యత తీసుకున్నారు. ఆచితూచి ఆడుతూనే వీలు చిక్కినపుడల్లా బౌండరీలు బాదారు. టీ విరామానికి మరో వికెట్‌పడకుండా చూసుకున్నాఉ. ఆ తర్వాత తమ భాగస్వామ్యంతో టీమిండియాను మంచి స్థితిలో నిలిపారు. అయితే చివరిలో పుజారా, అక్షర్ ఔట్ అవడంతో టీమిండియా ఆరువికెట్లు కోల్పోయి వెనుకబడింది.

# ప్రాణమిత్రులు ఇప్పుడు ప్రత్యర్థులు

## ఫిఫా టోర్నీలో ఎంబాపే, హకీమీలే అట్రాక్షన్



**దోహా:** ఖతార్ వేదికగా జరుగుతున్న ఫిఫా వరల్డ్‌కప్‌లో బుధవారం మొరాకో, ఫ్రాన్స్ మధ్య రెండో సెమీఫైనల్ జరుగుతోం ది. గెలిచిన జట్టు అర్జంటీనాతో జరిగే ఫైనల్‌లో పాల్గొంటుంది. మ్యాచ్‌సంగతి అలాఉంచితే ఫ్రాన్స్ సూపర్‌స్టార్ కైలియన్ ఎం బాపే, మొరాకో డిఫెండర్‌అష్రాఫ్ హకీమీలు ప్రాణస్నేహితులు. ప్రస్తుతం ప్యారిస్ సెయింట్ జర్మెన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న ఇద్దరు నెలన్నవ్యవధిలో పుట్టారు. దేశాలు వేరయినా ఇద్దరిమనసులు ఒకటే. ఎంబాపే గోల్‌కొడితే అష్రాఫ్ హకీమి సెలబ్రేట్‌చేస్తాడు. అలాగే హచీమీ గోల్‌కొడితే ఎంబాపే సంబరాలుచేస్తాడు. హాలిడే టూర్‌వెళితే ఇద్దరు కలిసే వెళతారు. ఈ ప్రాణస్నేహితులు ఇపుడు దేశంకోసం ప్రత్యర్థులుగా మారారు. ఫ్రాన్స్ తరపున ఎంబాపే, మొరాకో తరపున హకీమిలు ఎదురుపడుతున్నారు. ఈటోర్నీలో ఇప్పటికే ఐదు గోల్స్ చేసిన ఎంబాపే మరిన్న గోల్స్ చేస్తానంటున్నాడు.



# క్రోయేషియాపై గెలుపు

## ఫైనల్స్‌కు దూసుకువచ్చిన మెస్సీ అర్జంటీనా జట్టు

**దోహా:** ఖతార్‌లోజరుగుతున్న ఫిఫా వరల్డ్ టోర్నీలో సూపర్‌స్టార్ లియోనల్ మెస్సీ తన జట్టును ఫైనల్స్ కు చేర్చాడు. క్రోయేషియాతో జరిగిన ఈమ్యాచ్‌లో ప్రత్యర్థి డిఫెన్స్ ను చాకచక్యంగా విఛ్ఛిన్నంచేసిన మెస్సీ సూపర్ ఆటతీరుచూపించాడు. అంతకు ముందు క్వార్టర్‌ఫైనల్స్‌లో ఫేవరేట్ బ్రెజిల్‌నూ డించి వచ్చిన క్రోయేషియా పెనాల్టీ షూటౌట్‌ద్వారా ఆమ్యాచ్‌నెగ్గింది. అదే ఊపులో అర్జంటీనాను కూడ ఆ ఓడించి మరో సంచలనం నమోదుచేయాలనిభావించింది. చాలా కాలిక్యులేటెడ్‌గా ఆడిన మెస్సీ క్రోయేషియా ఆశలపై నీళ్లుచల్లాడు. అర్జంటీనాకు కూడా క్వార్టర్‌ఫైనల్స్‌లో కొంత ఇబ్బంది ఎదురైంది. అయితే పెనాల్టీ షూటౌట్‌లో నెదర్లాండ్స్ ను 4:3 తేడాతో ఓడించి అర్జంటీనా సెమీస్‌కు చేరింది. ఈ మ్యాచ్ ప్రారంభంనుంచి మిడ్‌పీల్డ్‌ను క్రోయేషియా కంట్రోల్‌చేసింది. అద్భుతమైన డిఫెన్స్ తో అర్జంటీనాకు గోల్‌చేసే అవకాశమే ఇవ్వలేదు. అయితే బాక్స్‌లో అర్జంటీనా ప్లేయర్ లూకా అల్వారెజ్ కిందపడటంతో జట్టుకు పెనాల్టీ కిక్‌దొరికింది. వెంటనే అందిపుచ్చుకున్న లియోనల్ మెస్సీ స్ఫూర్తితో గోల్‌చేసాడు. తర్వాత మరో ఐదునిమిషాల్లోనే అల్వారెజ్‌మరోసారి క్రోయేషియా డిఫెన్స్ ను చిత్తుచేస్తూ తొలిగోల్‌చేసాడు. తొలి అర్థభాగంలో అర్జంటీనా 2:0తో పైచేయిగా ఉంది. సెకండాఫ్‌లో అయినా అర్జంటీనాను అడ్డుకుని గోల్‌చేయాలని క్రోయేషియా చేసినప్రయత్నాలు ఫలించలేదు. అద్భుత టెక్నిక్‌తో క్రోయేషియా ఫుట్‌బాలర్ల మతులు పోగొట్టిన మెస్సీ బంతిని మరోసారి అల్వారెజ్‌కు పంపించాడు. సులువుగా గోల్‌చేయడంతో 3:0తో ఆధిక్యంలోకి వెళ్లింది. తర్వాత క్రోయేషియాకు ఛాన్స్ రాకపోవడంతో అర్జంటీనా 3:0తో గెలిచింది. ఫైనల్‌కు దూసుకువచ్చింది.

# తండ్రికి తగ్గ తనయుడు అర్జున్

## రంజీమ్యాచ్‌లో అరంగేట్రంలోనే సెంచరీ



**పనాజి:** క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయుడు అర్జున్ టెండూల్కర్ తండ్రికి తగ్గ తనయుడుగా నిరూపించాడు. రంజీట్రోఫీలోభాగంగా బుధవారం రాజస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అర్జున్ సెంచరీ బాదేసాడు. గోవాతరపున బరిలోకి దిగిన అర్జున్ నైట్ వాచ్‌మెన్‌గా బ్యాటింగ్‌కు దిగి సెంచరీ బాదాడు. దీనితో గోవా భారీ స్కోరు దిశగా దూసుకువెళ్లింది. గతంలో సచిన్‌కూడా తన తొలిరంజీ మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టాడు. 1988 రంజీట్రోఫీలోకి కేవలం 15 ఏళ్ల వయసులో అరంగేట్రంచేసిన సచిన్ మొదటిసెంచరీని చేసాడు. ఏడోస్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ 15 బంతుల్లో నాలుగు పరుగులతో నాటౌట్‌గా మిగిలాడు. రెండోరోజుమాత్రం తన సత్తా చూపించాడు. 207 బంతుల్లో 16 ఫోర్లు, రెండు సిక్సులసాయంతో 120 పరుగులుచేసి పెవిలియన్‌కు చేరాడు. మరో బాటర్ సుయాంశ్‌ప్రభుదేశాయ్ 212తో కలిసి అర్జున్ గోవా ఇన్నింగ్స్ ను నిలిపాడు. ఇద్దరూ కలిసి ఆరోవికెట్‌కు 221 పరుగుల భాగస్వామ్యం ఇచ్చారు. దీనితో గోవాజట్టు ఆటముగిసేసమయానికి 493/8గా భారీస్కోరుచేసింది. 2018 శ్రీలంక పర్యటనలోభాగంగా అండర్19 క్రికెట్‌లో అరంగేట్రంచేసిన అర్జున్‌ప్రపంచకప్ జట్టులోమాత్రం ఆడలేకపోయాడు. భారత టి20 లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ కొనుగోలుచేసిన తర్వాత ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడలేదు. ఈ విషయమై హెడ్‌కోచ్ మహేల జయవర్ధనే స్పందిస్తూ ఆటపరంగా ఆతడింకా కొన్ని అంశాల్లో మెరుగుపడాలని అన్నాడు. ఇటీవల ఆజట్టునుంచి ఎన్‌ఒసి పొంది ప్రస్తుతం గోవాజట్టులోకి మారిపోయాడు.



# ఫిఫా టోర్నీలో ఫ్రాన్స్‌కుభారీ షాక్

**దోహా:** ఫిఫా వరల్డ్‌కప్ 2022లో భాగంగా ఫ్రాన్స్ మొరాకోజట్లమద్య రెండోసెమీఫైనల్ మ్యాచ్‌జరగనున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌కుముందు డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్ కు భారీ షాక్ తగిలింది. ఆ జట్టుకు చెందిన ఇద్దరు స్టార్ ఆటగాళ్లు అనారోగ్యం బారినపడినట్లు పుకార్లు వెలువడ్డాయి. స్టార్టర్లు డయోట్ ఉపమెకనో, ఆడ్రెయిన్‌రేబియట్‌లు అనారోగ్యం కారణంగా ఈరోజు ప్రాక్టీస్‌కు హాజరుకాలేదని తెలుస్తోంది.దీనితో ఇద్దరూ మొరాకోతో జరిగే సెమీస్ మ్యాచ్‌కు అందుబాటులో ఉండేది అనుమానమేనని సమాచారం. పై పేర్కొన్న ఇద్దరిలో డయోట్ ఉపమెకనో సోమవారంకూడా ప్రాక్టీస్‌కు రాలేదు. తీవ్రమైన అనారోగ్యం బారినపడ్డారని తెలుస్తోంది. ఉపమెకనో, రేబియట్ సెమీస్‌కు అందుబాటులో ఉండకపోవడం ఫ్రాన్స్ విజయావకాశాలను దెబ్బతీస్తుందని అంచనా. ప్రస్తుత వరల్డ్‌కప్‌లో రేబియట్ ఒకగోల్‌సాధించి మరోగోల్‌చేసేందుకు సహకరించగా ఉపమెకనో ఖాతా ఇంకా తెరవలేదు. డిఫెండింగ్ ఛాంపియన్ ఫ్రాన్స్ క్వార్టర్స్‌లో ఇంగ్లండ్‌పై 2:1 గోల్స్ తేడాతో గెలుపొందిసెమీస్‌కు చేరింద.ఇ మొరాకో పటిష్టమైన పోర్చుగల్‌పై సంచలన విజయం సాధించి ఫైనల్‌ఫోర్‌కు అర్హత సాధించింది. ఏమాత్రం అంచనాలులేకుండాప్రపంచకప్‌బరిలోకి దిగిన మొరాకో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్‌లాంటి హేమాహేమీలకు షాక్ ఇచ్చింది. హాట్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగిన ఫ్రాన్స్ ఆటతీరు మెరుగుపరుచుకుంది. బుధవారం జరిగిన తొలి సెమీఫైనల్‌లో హాట్‌ఫేవరేటల్లలో ఒకటైన అర్జంటీనా, క్రోయేషియాపై 3:0 గోల్స్ తేడాతో గెలుపొంది ఫైనల్ బెర్త్ ఖరారుచేసింది. ఫ్రాన్స్ మొరాకో మ్యాచ్‌లో విజేత ఈనెల 18న జరిగే ఫైనల్‌లో అర్జంటీనాతో అమీతుమీ తేల్చుకుంటుంది.

# వాణిజ్యం

# 21 నెలల కనిష్టానికి టోకు ధరల ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** దేశంలో టోకు ధరల ద్రవ్యోల్బణం దిగి వచ్చింది. 21 నెలల కనిష్టానికి చేరి నవంబర్ నెలలో ఇది 5.85 శాతంగా నమోదైంది. ఆహార పదార్థాలు, చమురు, తయారీ వస్తువుల ధరలు తగ్గుముఖం పట్టడం ఇందుకు కారణమైంది. ఈ మేరకు కేంద్ర గణాంక కార్యాలయం బుధవారం టోకు ధరల ద్రవ్యోల్బణం గణాంకాలను వెల్లడించింది. టోకు ధరల ఆధారిత సూచి ద్రవ్యోల్బణం 19 నెలలుగా రెండంకెల సంఖ్యపైనే నమోదవుతూ వస్తోంది. అక్టోబర్‌లో ఇది తొలిసారి 8.39 శాతానికి తగ్గింది. గతేడాది నవంబర్‌లో 14.87 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం తాజాగా 5.85 శాతానికి చేరింది. గతేడాది ఫిబ్రవరిలో కనిష్టంగా 4.83 శాతం నమోదైన టోకు ధరల ద్రవ్యోల్బణం, మళ్లీ ఇప్పుడు దాదాపు అదేస్థాయికి చేరడం ఊరట నిచ్చే అంశంగా మారింది. ఆహార పదార్థాలు,



టెక్స్‌టైల్స్, కెమికల్స్, కెమికల్ ఉత్పత్తులు, కాగితతం, కాగిత ఉత్పత్తుల ధరలు తగ్గడంతో టోకు ధరల ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఇక గత నెల 8.33 శాతంగా ఉన్న ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం నవంబర్‌లో 1.07 శాతంగా నమోదైంది. కూరగాయల ద్రవ్యోల్బణం అక్టోబర్‌లో 17.61 శాతంగా ఉండగా, ఈ సారి 20.08 శాతం క్షీణత నమోదు చేశాయి. చమురు, విద్యుత్ ద్రవ్యోల్బణం 17.35 శాతంగానూ, తయారీ ఉత్పత్తుల ధరలు 3.59 శాతంగానూ నమోదయ్యాయి. సాధారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలను పరిగణనలోకి తీసుకుని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ద్రవ్యపరపతి విధాన సమీక్ష నిర్ణయాలు తీసుకుంటుంది. ఇటీవలే రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాలు వెల్లడయ్యాయి. అది కూడా 11 నెలల కనిష్టంగా ఆర్‌బిఐ లక్షిత స్థాయి దిగువకు చేరి 5.88 శాతంగా నమోదైంది. మరోవైపు రెపో రేట్ల విషయంలో ఇప్పటి వరకు దూకుడుగా వ్యవహరించిన ఆర్‌బిఐ ఫిబ్రవరి నెలలో మరో 25 బేసిస్ పాయింట్లు పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఐడిబిఐ బిడ్ల కోసం గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన ఐడిబిఐ ప్రైవేటీకరణకు సంబంధించిన ప్రాథమిక బిడ్ల ఆహ్వాన గడువును కేంద్రం పొడిగించింది. గడువు పెంచాలన్న విజ్ఞప్తుల నేపథ్యంలో 2023 జనవరి 7 వరకు బిడ్లను నమోదుకు వెసులుబాటు కల్పించినట్లు దీపమ్ పేర్కొంది. ప్రభుత్వం, ఎల్ఐసి కలిసి ఐడిబిఐలో తమకున్న 94.71శాతం వాటాలో 60.72 శాతం వాటాను విక్రయించేందుకు అక్టోబరులో బిడ్‌లను ఆహ్వానించిన విషయం విదితమే. ఐడిబిఐ కొనుగోలు చేయాలంటే రూ.22,500 కోట్ల నికర విలువ కలిగి ఉండాలి. గడచిన ఐదేళ్లలో మూడు యేళ్ల పాటు లాభాలు నమోదు చేసి ఉండాలి. ఒక కన్సార్షియంలో నలుగురు మాత్రమే ఉండాలి.



విజయవంతమైన బిడ్డర్లు ఐదేళ్ల వరకు తమ 40 శాతం వాటాను లాకిన్ గడువు పూర్తయ్యే వరకు విక్రయించ లేరు. ప్రస్తుత ఐడిబిఐ షేర్ ధర రూ.57.15గా ఉంది.

# 30 కంపెనీలతో అనిల్ అగర్వాల్ డీల్..

**ముంబై, డిసెంబరు 14:** చిప్ తయారీలో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ముందడుగు వేసిన మొదటి వ్యాపారవేత్త అనిల్ అగర్వాల్. ఈయన తర్వాత టాటా గ్రూప్ కూడా సెమీ కండక్టర్ల వ్యాపారంలోకి ప్రవేశించాలని నిర్ణయించినట్లు ఇటీవల వెల్లడించింది. అయితే దేశంలో సెమీకండక్టర్లు, డిస్ప్లే గ్లాస్ తయారీ కోసం సుమారు 30 జపాన్ కంపెనీలో వేదాంత గ్రూప్ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇది వ్యాపారం రంగంలో పెద్ద చర్చకు దారితీసింది. జపాన్ రాజధాని టోక్యో నగరంలో జరిగిన వేదాంత అవాన్‌స్ట్రేట్ బిజినెస్ పార్టనర్స్ సమ్మిట్ 2022లో వేదాంత దాదాపు 30 జపాన్ టెక్నాలజీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకుంది. ఎలక్ట్రానిక్స్ తయారీకి కేంద్రంగా మార్చేందుకు వేదాంత కట్టుబడి ఉంది. ఈ రంగంలో అనేక ఉత్పత్తులను దేశంలోనే తయారీ చేసి, దేశంతో పాటు అంతర్జాతీయ మార్కెట్లకు కూడా ఎగుమతి చేయాలని వేదాంతా గ్రూప్ లక్ష్యంగా పనిచేస్తోంది. ఒప్పందాల ద్వారా సాంకేతికత బదలీ కంటే ఎలక్ట్రానిక్స్ పరిశ్రమ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధిని వేదాంత ముఖ్యమైనదిగా చూస్తున్నట్లు వేదాంత గ్లోబల్‌కు చెందిన డిస్‌ప్లే అండ్ సెమీ కండక్టర్ బిజినెస్ యూనిట్ మేనేజింగ్ డైరెక్టర్ అగర్వ్ కె హెప్పర్ వెల్లడించారు. వేదాంత గ్రూప్ ప్రస్తుతం మైనింగ్ రంగంలో అతిపెద్ద కంపెనీగా గుర్తింపు పొందింది. గ్రూప్ ఇండియాతో పాటు సౌత్ ఆఫ్రికా, నమీబియా అంతటా వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తూ ప్రపంచంలోని ప్రముఖ చమురు, గ్యాస్ అండ్ మెటల్ కంపెనీల్లో ఒకటిగా కొనసాగుతోంది. అనిల్ అగర్వాల్ కొన్ని నెలల క్రితం తైవాన్‌కు చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్స్ తయారీదారు ఫాక్స్ కాన్‌తో భారతదేశంలో సెమీకండక్టర్ చిప్‌లను తయారు చేయడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ఈ 20 బిలియన్ డాలర్ల చిప్ ఫ్యాక్టరీని ఏర్పాటుకు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఫాక్స్ కాన్ ఇప్పటికే చెన్నైలో అతిపెద్ద ఫ్యాక్టరీ నిర్మాణాన్ని కలిగి ఉంది. మహారాష్ట్రకు వెళ్లాల్సిన ప్రాజెక్ట్ గుజరాత్‌కు వెళ్లడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. వేదాంత- ఫాక్స్ కాన్ సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్న సెమీకండక్టర్ చిప్ ఫ్యాక్టరీని సుమారు 1000 ఎకరాల్లో నిర్మిస్తున్నారు. ఇందుకోసం దాదాపు రూ.1.54 లక్షల కోట్లను రెండు కంపెనీలు ఇన్వెస్ట్ చేయనున్నారు.

# బిలియనీర్స్‌లో రెండో స్థానానికి మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 14:** 340 బిలియన్ డాలర్లతో స్పేస్ ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుల జాబితాలో ప్రథమస్థానంలో ఉన్నారు. అయితే ట్విట్టర్ కొనుగోలుతో ఆయన ఆస్తి కరిగిపోతున్నట్లు తెలుస్తోంది. ఈ యేడాదిలో ఏకంగా 107 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.8.84 లక్షల కోట్లను కోల్పోయారు. ప్రపంచ కుబేరుల జాబితాలో రెండోస్థానానికి పడిపోయారు. ఆయన స్థానాన్ని బెర్నార్డ్ అర్నాల్డ్ కైవసం చేసుకున్నారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఎలాన్ మస్క్ తన సంపద జనవరిలో 168. బిలియన్ డాలర్ల నుంచి 100 డాలర్ల పైకి పడిపోయింది. దీంతో బుధవారం నాటికి ఆర్నాల్ట్ 172.9 బిలియన్‌ల నికర విలువ కంటే తక్కువగా ఉండడం, బెర్నార్ట్ మస్క్ కంటే 48 శాతం సంపద ఎక్కువ ఉండడంతో మస్క్ నంబర్ వన్ స్థానాన్ని కోల్పోయారు. వరల్డ్ నంబర్ వన్ రిచెస్ట్ జాబితాలో ఉన్న మస్క్ రెండోస్థానానికి పడిపోవడానికి కారణం ఆయనేనని తెలుస్తోంది. సెప్టెంబరు 2021 నుంచి నంబర్ వన్ మల్టీ బిలియనీర్ స్థానంలో ఉన్న మస్క్ ఈ యేడాది 44 బిలియన్ డాలర్లతో ట్విట్టర్‌ను కొనుగోలు చేశారు. ఈ కొనుగోలుతో మస్క్ సంపద మంచులా కలిగిపోతూ వస్తుంది. ముఖ్యంగా ఈ డీల్‌ను క్లోజ్ చేసేందుకు తన వద్ద తగినంత నిధులు లేకపోవడంతో ఏప్రిల్‌లో సుమారు 8.5బిలియన్లు, ఆపై ఆగస్టులో మరో 6.9బిలియన్ల విలువైన షేర్లను విక్రయించాడు. దీనికి తోడు ఆర్థిక మాంద్యాన్ని కట్టడి చేసేందుకు ఫెడరల్ రిజర్వ్ బ్యాంకులు, ఇతర సెంట్రల్ బ్యాంకులు కూడా వడ్డీరేట్లను విపరీతంగా




పెంచాయి. వడ్డీరేట్ల పెంపుతో కొనుగోలు దారులు ఖర్చు చేయడం తగ్గించారు. ఖర్చు చేయడం ఎప్పుడైతే తగ్గించారో, ఆటోమొబైల్ తయారీ సంస్థల షేర్లు 50శాతానికి పడిపోయినట్లు తెలుస్తోంది.

# ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ రుణాల సెటిల్‌మెంట్

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ ఐఎల్‌అండ్‌ఎఫ్‌ఎస్ 2022 సెప్టెంబర్ 30కల్లా రూ.56,943 కోట్ల రుణాలను పరిష్కరించినట్లు తెలియచేసింది. వివిధ ఆస్తుల మానిటైజేషన్ ద్వారా సంస్థల సంఖ్యను కూడా 302 నుంచి 101కు కుదించినట్లు వెల్లడించింది. వీటిలో 88 దేశీయ సంస్థలు కాగా, 13 ఆఫ్‌షోర్ కంపెనీలున్నట్లు పేర్కొంది. జాతీయ కంపెనీ చట్ట అపిలేట్ ట్రిబ్యునల్‌కి దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఈ వివరాలు పొందుపరిచింది. రుణ సంక్షోభంలో చిక్కుకున్న కంపెనీలు రిజల్యూషన్ పురోగతిపై తాజాగా సమాచారమిచ్చింది. సెప్టెంబర్ కల్లా అంచనా రుణ పరిష్కారం రూ.55,612 కోట్లు కాగా, మరో రూ.1,331 కోట్ల రుణాలను లాభాల్లో ఉన్న గ్రీన్ సంస్థల ద్వారా చెల్లించినట్లు కంపెనీ ఎండీ నంద్ కిషోర్ తెలియచేశారు. కంపెనీ సంక్షోభంలో కూరుకుపోయే సమయానికి 169 దేశీయ, 133 ఆఫ్‌షోర్ సంస్థలను కలిగి ఉంది. 2018లో తొలిసారిగా రుణ చెల్లింపుల్లో విఫలమైంది. ఇదే సమయంలో రూ.90వేల కోట్ల రుణాలను తిరిగి చెల్లించవలసి ఉండడం విశేషం.

# స్టాక్ సూచీలకు రెండో రోజూ లాభాలే..

**ముంబై, డిసెంబరు 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా లాభాల్లోనే ముగిసాయి. ఉదయం సానుకూలంగా ప్రారంభమైన సూచీలు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల పవనాలు వీచాయి. ఆ అండతో మన సూచీలు ఉత్సాహంగా కదలాడాయి. మరోవైపు దేశీయంగా టోకు ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మన మార్కెట్లకు కలిసొచ్చింది. అయితే సూచీలు గరిష్టాలకు చేరడంతో ఇన్వెస్టర్లు కీలక స్టాక్స్‌లో లాభాలను స్వీకరించారు. దీంతో సెన్సెక్స్ చివరికి 144.61 పాయింట్లు లాభపడి 62,677.91 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 52.30 పాయింట్లు పెరిగి 18,660.30 పాయింట్ల వద్ద ముగిసింది. మార్కెట్లు ముగిసే సమయానికి రూపాయి విలువ రూ.82.43 వద్ద నిలిచింది.



టెక్ మహీంద్రా, టాటా స్టీల్, ఎన్‌టిపిసి,ఎస్‌బిఐ, ఇండస్ ఇండ్ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టిసిఎస్ వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, ఏసియన్ పెయింట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

# ఆరేళ్ల కనిష్టానికి గోధుమ నిల్వలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 14:** ప్రభుత్వ గోదాముల్లో డిసెంబరు ఆరంభం నాటికి గోధుమ నిల్వలు ఆరేళ్ల కనిష్టానికి పడిపోయాయి. మరోవైపు అధిక గిరాకీ నేపథ్యంలో ధరను మాత్రం రికార్డుస్థాయికి చేరాయి. క్రితం యేడాది డిసెంబరు 1న 37.85 మిలియన్ టన్నుల నిల్వలు ఉండగా, ఈ సారి అవి 19 మిలియన్ టన్నులకు పడిపోయాయి. వరుసగా 2014, 2015లో కరువు నేపథ్యంలో 2016లో గోధుమ నిల్వలు 16.5 మిలియన్ టన్నులకు పడిపోయాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే నిల్వలు భారీగా తరిగిపోయాయి. నిల్వలు కరిగిపోతుండడంతో ధరల్ని నియంత్రించడం ప్రభుత్వానికి పెద్ద సమస్యగా పరిగణమిస్తోంది. ఇప్పటికే ఎగుమతులపై నిషేధం వంటి చర్యలు తీసుకున్నా పెద్దగా ప్రయోజనం



ఉండడం లేదని నిపుణులు తెలిపారు. ధరల నియంత్రణ కోసం ప్రభుత్వం ఒకనెలలో అదనంగా రెండు మిలియన్ టన్నుల కంటే ఎక్కువ నిల్వల్ని విడుదల చేయడానికి కుదరదు. కానీ మార్కెట్‌లో డిమాండ్ మ్రాత్రం విపరీతంగా ఉండడం విశేషం. ఎఫ్‌సిఐ గణాంకాల ప్రకారం, నవంబరులో ప్రభుత్వం రెండు మిలియన్ టన్నుల గోధుమల్ని మార్కెట్లోకి వదిలింది. గోధుమల పంట దిగుబడులు ఒక్కసారిగా పడిపోవడంతో కేంద్ర ప్రభుత్వం గత మే నెలలో ఎగుమతులపై నిషేధం విధించింది. అయినప్పటికీ, అప్పటి నుంచి దేశీయంగా ధరలు 28శాతం పెరిగి టన్ను ధర రూ.26,785కు చేరింది. తాజా పంట సీజన్‌లో దిగుబడులు పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అక్టోబరుతో మొదలైన తాజా సీజన్‌లో 25.6మిలియన్ హెక్టార్లలో రైతులు గోధుమను సాగుచేస్తున్నట్లు ప్రభుత్వ గణాంకాలు తెలియ చేస్తున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.